ఆంధ్ర సచిత్ర వారపత్రిక

22-6-79
75 పైసలు



ప్రవేశ పెడుతున్నారు

క్రొత్త గ్లూకోవిటా లెమన్


ఒకే ఒక్క ఫ్లేవర్డ్ గ్లూకోజ్

ఇప్పుడు, మీకు ఇష్టమైన గ్లూకోజ్, నిమ్మకాయ రుచితో లభిస్తోంది. ఇది విటమిన్ డి 3 మరియు కాల్షియమ్ ఫాస్ఫేట్‌లతో మరింత బలపరచ బడుతోంది. క్రొత్త గ్లూకోవిటా లెమన్, మీ అలసటను అతి త్వరగా పోగొట్టి, మీ సేదను తీరుస్తుంది. ఇంకా ఈ క్రొత్త రుచికరమైన సువాసనను అందరూ ఇష్టపడుతున్నారు నేడే కొని వాడండి. దీనిని ప్రతి ఒక్కరికి ఇవ్వండి!

ప్రపంచంలో అత్యధికంగా గ్లూకోజ్ తయారుచేసే వారినుండి.



ఆహ్లాదకరమైన రుచితో, అతి శీఘ్రంగా శక్తినిస్తుంది.



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు.
[1938 1972]
శుక్రవారం 22 6 '79
సిద్ధార్థి నామ సం. జ్యేష్ఠ బ. త్రయోదశి
సంపుటము 72 : సంచిక 41

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

పోస్టేజీ విడిగా సంవత్సరానికి రూ. 41-60
ఆరు మాసాలకు సంవత్సరానికి రూ. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
కృష్ణంరాజు
(ఫోటో : వీరాజ్ పాల్)

కథలు :

శ్రుతి	... 12
ప్రదీప నిర్ణయం	... 16
అవధాని పెళ్ళి	... 36
బతుకు తెరువు	... 47

సీరియల్ కథలు :

నాగరేఖలు	... 6
ఇది ఒక పాంథశాల	... 20

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ - 4, … - 5, దర్శకతం - 10, దేశదేశాల తెనుగుబండి అనుభవాలు-11, వారఫలం-14, సామెతల కథలు-18 బొమ్మల మహాభారతం-19, సినిమా విశేషాలు - 28 చెట్టునుంచి పండు … - 34, పాఠకుని డైరీ - 40 హైదరాబాద్ నోట్‌బుక్-42, ప్రశ్నావళి-44, పంటలు-46, అసి-ఇసి-అస్సి-50.

ముఖచిత్రం

1—6—79 పత్రికపై రాసిన ముఖ చిత్రం ఆకర్షణీయంగా ఉంది. గుండె ఆగి పోతే రోగి మరణించినట్లేనా? విజ్ఞానదాయకంగా ఉంది.

డబ్బీరు ఉదయకుమార్, అశోక్, కె. ప్రమీల, డి. భవాని, (కర్నూల్.)

కథలు

నటి రూప ముఖచిత్రంతో వెలువడిన పత్రిక సంచిక మనోరంజకంగా హృద్యంగా ఉంది. ఈ వారం ప్రచురణ భాగ్యానికి నోచుకొన్న ముచ్చటైన మూడు కథలు అనుకోని మలుపులతో పాఠకుల మనస్సులలో ఎంతో కల్పించి— ఉత్కంఠతతో చదివేలా చేసి, మమ్మల్ని మురిపించి, మైమరపించి మధురానుభూతిని కలిగించాయి. సీరియల్స్ వర్తేటిగా ఉండి రేసు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయి. కార్టూన్స్ మైసూర్ పాకుల్లా ఉంటున్నాయి.

మారిసెట్టి రామమూర్తి, (సిర్పూర్)

* * *

నా జీవితమే ఒక కథ అనే కథ బాగున్నది. కవిత చాల కష్టాలు పడింది. అయినా తన ప్రవర్తనను గాడి తప్పించలేదు. నీతినిజాయితీకి కట్టుబడిన ఆమె మొదట కొన్ని బాధలు పడినా చివరకు సుఖజీవితము ప్రాప్తించినది. ఆమెకు సహాయపడదని తెలిసినా, ఆమె జీవితమును తెలిసి కొనిన కుమార్ ఆమెను వివాహమాడుట అతని ఆదర్శమును తెలుపుచున్నది.

సూర్యదేవర గిరిజాప్రసాద్, (తిరుపతి)

* * *

1. 6. 78 నటి రూప ముఖచిత్రముతో వచ్చిన మా అభిమాన ఆంధ్రసచిత్ర వార పత్రికలో మీరు ప్రచురించిన 'స్నేహ' చిన్న బోయింది కథ మాకు చాలా నచ్చింది. ఇలాగే మంచి కథలు ప్రచురించమని మనవి.

సురేష్‌కుమార్, జంషెడ్‌పూర్. (బీహార్)

* * *

ముఖచిత్రం చూసినప్పుడే శక్తి మన పత్రికదే పైచేయి అని చెప్పవచ్చు. ముఖచిత్రంలో ఏ ఇతర పత్రికలు మన పత్రికకు సాటిరావు. 25.5.79 సంగీత ముఖచిత్రంతో వెలువడిన పత్రిక, పత్రికలు అమ్మే దుకాణాల్లో ఎంతో మనోహరంగా ఉన్నాయి. ఈ వారం పత్రికలో ఈ వారం కూడా మీరు ఒకే కథను ప్రచురించారు. మాకు ఎంతో బాధగా ఉంది. కనీసం రెండు ఉన్నా బాగుంటుంది. ప్రచురించిన ఆ ఒక్క అంతర్యం కథ అయినా చాలా బాగుంది. ఇక పోతే రాగ రేఖలు సీరియల్ మంచి ఆసక్తికరంగా ఉంది. మొదటి భాగమే ఇంత ఆసక్తికరంగా ఉంటే, ఇక ముందు మరెంత ఆసక్తికరంగా ఉంటుందోనని వూహించుకొంటున్నాము. మా వూహ నిజమేనంటారా ఎడిటర్ గారూ?

కాలువాస్పురం ఉపేందర్‌రెడ్డి, పొట్ల శ్రీనివాస రావు, అమ్మసెట్టి మల్లికార్జున్, కుమారి టి. శ్రీబాలాంబ, ఉప్పల రాజేశ్వరి, శ్రీమతి సావిత్రి, (జనగాం).

సినిమా

మే నెలాఖరులో వచ్చిన పత్రికలో సంగీత ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. ఈ పత్రికలో సినిమా విశేషాలు ఈ సారి బాగా వివరించారు. మాకు తెలియని విషయాలు మొత్తాన్ని అందించారు. ఈ మధ్య రెండు మూడు పత్రికల నుంచి ఉమెన్ గారి కార్టూన్స్ చాలా హాస్యంగా ఉన్నాయి.

రవీంద్రభారతి (అనంతపురం)

(50 వ పేజీ చూడండి)



రాగరేఖ

సీరియల్

మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

"అక్కా ఇవాళ 'లాల్ బాగ్' కెళ్దాం తొందరగా వస్తావా ?" అంది అర్చన శిల్పతో.

'సరే' అంటూ వెళ్ళింది శిల్ప.

సాయంత్రం శిల్ప వచ్చేటప్పటికి అర్చన తయారుగా వుంది.

ఇద్దరూ బయల్దేరారు.

ఇంక అర్చన వుండేది కొద్దిరోజులేనని ప్రతిరోజూ అర్చన, శిల్ప కలిసి ఎక్కడికో అక్కడికి వెళ్ళివస్తూనే వున్నారు

వైదేహి ఇద్దరినీ పంపించేది ! ఆరోజు పట్టుచీరలు కొనడానికి ప్రోగ్రాం వేసింది వైదేహి. కానీ అర్చన 'ఇంకోరోజు' అంది ! అరుణ్‌కి ఎవరూ లేకపోవడం వలన మగ పెళ్ళివారు చెయ్యాల్సినవి గూడా తామే చెయ్యాలి. వస్తువులు కూడా తామే కొనాలి. ఇదీ వైదేహి ఆత్రుత ! అర్చన పట్టుచీరలు ఇప్పుడు కాదనడంతో ఇంకేవో పాతర సామగ్రి అవీ కొనడానికి వెళ్ళారు వాళ్ళ కొడుకుతో !

శిల్ప, అర్చన లాల్‌బాగ్‌కి వెళ్ళారు. పచ్చికలో కూచున్నారు మౌనంగా ఉన్నారు. శిల్పకి అర్చనని చూస్తున్నకొద్దీ ఏదో అనుమానం రాసాగింది.

పెళ్ళి నిశ్చయమైన ఆడపిల్లకి వుండాల్సిన ఆనందం — చలాకీతనం లేనేలేవు — అర్చనలో. ముభావంగా వున్నట్లు తోచింది.

యాంత్రికంగా అన్నిటికీ తలవూపుతున్నట్లుగావుంది ! అయితే- తన అనుమానం నిజమయితే... ఈ పిల్లకీ పెళ్ళి మనస్ఫూర్తిగా ఇష్టం లేదా ? మరెందుకు ఒప్పుకుంది ? అసలెందుకు ఇష్టంలేదో ? మరెవరినైనా ప్రేమిస్తోందా ? ఏమిటి కారణం ? లేకపోతే అంతా తన భ్రమేనేమో ! ఛీ ఛీ- అన్నీ తన ఊహలు !

ఇష్టం లేకపోవడానికి ఏముంది ? చిన్న

(గత సంచిక తరువాయి)

ప్పటినించీ అనుకున్న సంబంధమేగా ? పరాయిది కాదుగా ? ఇష్టం లేకపోతే నిరభ్యంతరంగా చెప్పొచ్చునే మామయ్యే కానీ- అన్యుడు కాదుగా ?

ఇట్లాంటి ఆలోచనలలో వుంది శిల్ప.

అర్చనకూడా తన ఆలోచనలలో తానుంది. ఆ తరువాత కాస్త తేరుకుని నెమ్మదిగా అంది—

"అక్కా—" అని !

"ఏమిటి అర్చూ — ఏందుకట్లా వున్నావు ?"

"ఏంలేదక్కా, నీకో మాట చెప్పాలి—"

"ఏమిటి చెప్పు—" దగ్గరగా జరిగింది శిల్ప

"నాకెందుకో ఆవేదనగా ఉంది — ఈ పెళ్ళి అనుకున్నప్పటినించీ నాకు అశాంతిగా వుంది. అసలు ఎంత ప్రయత్నించినా సంతోషంగా వుండలేక పోతున్నాను" అంది.

"ఎందుకు అర్చూ, మీ మామయ్యంటే ఇష్టం లేదా ?"

జరిగినకథ 4 : శిల్పకి బెంగుళూరులోని కెనరా బాంక్‌లో ఉద్యోగం రాగా, కృష్ణ అక్కడ చేర్పించటానికి వెళ్తుంటే రైలుకోసం పరుగెడుతున్న చిత్రను చూచి అతని మనస్సు గతంలోకి పరుగెడుతుంది. తల్లి ప్రసవ వేదనతో మరణించగా, తన తండ్రి అయిన వెంకట్రావ్‌ను చిత్ర ద్వేషించటం కృష్ణకు చిత్రంగా తోస్తుంది. అవివాహితుడైన తనతో శిల్ప ఉంటున్న కారణంగా ఆమెకు వివాహం జరగదేమోనని బాధపడ్తాడు కృష్ణ. అరుణ్‌తో అర్చనకి పెళ్ళి నిశ్చయమయిందని శిల్పకి చెప్తుంది వైదేహి

"ఇష్టమే-"

"అతడికేమయినా చెడు అలవాట్లు వున్నాయా ?"

"లేవు"

"మరేమిటి సందేహం ? ఇంకెవరన్నా నీ మనసులో..."

"ఛీ ఛీ-!" ఖండించేసింది.

"మరెందుకు అశాంతి ?"

"ఏమిటో అక్కా - నా మనసు నాకే అర్థం కావడంలేదు. పెళ్ళంటే ఏదో భయంగావుంది. మామయ్యంటే నాకయిష్టం ఏమీలేదు కానీ ఎందుకో అతడిని నా భర్తగా వూహించలేక పోతున్నాను. కాదనీ అనలేను అమ్మ కొండంత ఆశతో— ఆనందంతో వుంది. నేనేం చెయ్యను ? పెళ్ళయ్యాక సర్దుకుంటుందంటావా ? లేకపోతే... నేను అశాంతితో బాధపడి— అతడ్ని అశాంతి పాలు చేస్తానేమో ? భర్తయ్యాక అతడ్ని భర్తగా అంగీకరించకపోతే— అది అన్యాయం కదూ ? అందుకని పెళ్ళికి ముందే 'నాభావాలు ఇవీ' అని మామయ్యతో చెప్పేస్తే —? చెప్పొచ్చేడానికీ నా భావాలేమిటో స్పష్టంగా నాకే తెలీదు. నేను అయోమయంలో వున్నాను. ప్లీజ్ నాకు సహాయం చెయ్యి నువ్వే ఏదన్నా ఉపాయం చెప్పు. నన్ను దరిజేర్చి, పుణ్యం కట్టుకో." శిల్ప చేతులు పట్టుకుని కన్నీరు కార్చింది అర్చన.

"ఊరుకో అర్చూ- ఆలోచిద్దాం నీ బాధ నాకర్థమయింది." అంది సాలోచనగా శిల్ప.

"మనం తొందరగా నిర్ణయించుకోవాలి, లేకపోతే ముహూర్తం దగ్గిరికి వచ్చేస్తోంది" అంది అర్చన.

"మీ మామయ్యతో గూడా ఈ విషయాలు మాట్లాడితే మంచిదని పిస్తోంది అర్చూ అసలు నువ్విప్పటికే మాట్లాడి

వుండాల్సింది. మీ మామయ్య అభిప్రాయం గూడా తీసుకుని మనం తరువాత చెయ్యాల్సింది ఆలోచిద్దాం" అంది కాసేపయ్యాక శిల్ప

"ఇవాళ రాత్రే నువ్వు మీ మామయ్యకి ఉత్తరం రాయి, అర్జంటుగా రమ్మని లేకపోతే టెలిగ్రాం ఇస్తే...?"

"అవును. అదే మంచిది"

"పద ఇంక ఇంటికి వెళదాం. అమ్మ కంగారు పడుతూ వుంటుంది. నువ్వేం బాధపడకు అన్నీ సవ్యంగా జరిగిపోతాయి."

చెయ్యిపట్టి లేవదీసింది అర్చనని శిల్ప! ఇద్దరూ ఇల్లు చేరారు. భోజనాలయ్యాయి. మామూలుగానే అర్చన శిల్ప గదికి వచ్చింది. ఇద్దరూ పక్కలమీద కూర్చుని ఆ విషయాన్ని గురించే ఆలోచిస్తున్నారు.

అంతలో వైదేహి పైకి వచ్చింది. అదుర్దాగా "అరుణ్ వస్తున్నానని టెలిగ్రామ్ ఇచ్చాడు" అంటూ! దొంగల కార్యం గంధర్వులే తీర్చారన్నట్టు, తాము ఉత్తరం రాయకుండానే, టెలిగ్రామ్ ఇవ్వకుండానే అరుణ్ వస్తున్నాడు శిల్ప, అర్చన ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు! కాసేపు కూర్చుని వాళ్ళతో మాట్లాడిన వైదేహికి ఏదో గుర్తుకి వచ్చి కిందికి వెళ్ళిపోయింది!

10

బాంక్ బయట అడుగుపెట్టిన శిల్ప ఆశ్చర్యపోయింది!

అక్కడ అరుణ్ నిలబడి వున్నాడు. "మీతో ఒక విషయం మాట్లాడాలి. అందుకే వచ్చాను—" అన్నాడు అరుణ్ శిల్పకి దగ్గరగా వచ్చి! "ఏమిటా విషయం?" అడిగింది శిల్ప. ఆమెకి అలసటగా వుంది. తొందరగా ఇంటికి వెళిపోవాలని వుంటుంది!

మొహం వాడిపోయింది.

"క్షమించండి. మీరు ఏమనుకోకపోతే పార్క్‌కి వెళ్దామా? లేకపోతే హోటల్‌కయినా సరే, కాఫీ తాగుతూ మాట్లాడుకోవచ్చు. రోడ్డుమీద మాట్లాడడానికి..."

అర్చన అంతా చెప్పివుంటుంది. అందుకే తనతో గూడా మాట్లాడాలంటున్నాడేమో? ఈ అర్చన ఒకర్తి. తను గూడా రాకూడదూ? అర్చన వుంటే తను కొంచెం ఫ్రీగా మాట్లాడగలదు. ఇప్పుడేమిటో సంకోచంగా వుంది.

శిల్ప మౌనాన్ని అతడు మరోలా అర్థం చేసుకున్నాడు.

"నాకు తెలుసు మీరు చాలా టయర్ అయి వున్నారు. ఎక్కువ టైము తీసుకోను లెండి" మౌనంగా అతడి వెంట నడిచింది.

బస్సులో ఎక్కి కబ్బన్ పార్క్ చేరారు. హోటల్‌కి వస్తుంది, శిల్ప పార్కంతా మనుషులతో నిండివుంది. ఊరు చూడడానికి వచ్చినవాళ్ళు చాలామందే వున్నారా వేళ కబ్బన్ పార్క్‌లో మెయిన్ ఎట్రాక్షన్ చిన్నపిల్లలకు కావలసినవన్నీ వున్నాయి!

రంగుల రాట్నం, జయింట్ వీల్, జారుడుబండ, ఉయ్యాల్లు, సీసా, పిల్లల రైలు అన్నీ వున్నాయి! కలకలలాడుతూ పిల్లలు నిండిపోయి వున్నారు ఆ వైపు అంతా! చూడడానికి కన్నుల పండువగా వుంది! ఒక పక్కగా జనం ఎక్కువగా లేనిచోట, గడ్డిమీద, కూర్చున్నారు ఇదరూ!


శిల్ప టైము చూసుకుంది.


అరుణ్ నవ్వాడు.

"క్షమించండి శిల్పా" అన్నాడు అరుణ్!

ఉలిక్కిపడింది శిల్ప! "మీకు తెలుగెట్లా వచ్చు?" అడిగింది ఆశ్చర్యంగా!

అంతవరకూ వాళ్ళ సంభాషణ అంతా ఇంగ్లీషులోనే జరిగింది. హఠాత్తుగా అరుణ్





తెలుగు మాట్లాడడం ఆమెకు ఆశ్చర్యమే కాదు, సంతోషం కూడా కలిగించింది!

బెంగుళూరు వచ్చాక ఆమెతో తెలుగు మాట్లాడేవారే లేకపోయారు.

అర్చన, శిల్ప కూడా ఇంగ్లీషులోనే మాట్లాడకోవడం, వైదేహికోసం మాత్రం కాస్త కన్నడం నేర్చుకుంది శిల్ప.

"నేను ఇంజనీరింగ్ చదువుకునేరోజుల్లో నా రూమ్ మేట్ తెలుగువాడు. అతడు కావాలని నాతో తెలుగులోనే మాట్లాడేవాడు. నాక్కూడా తెలుగంటే అభిమానం. అందుకని తెలుగు కాస్త వచ్చు నాకు. ఆఫ్‌కోర్స్ మీలాగా మాట్లాడ లేననుకోండి! నా తెలుగుని అభివృద్ధి చేసుకోడానికి అవకాశం వచ్చినప్పుడల్లా ప్రయత్నిస్తూ వుంటాను" నవ్వుతూ అన్నాడు

"ఇంక అసలు విషయంలోకి వద్దాం!" అంది శిల్ప.

"అర్చన మీకు అంతా చెప్పేవుంటుంది" అన్నాడు మొదలు పెడుతూ అరుణ్.

"అవును చెప్పింది." అంది అతణ్ణి సానుభూతిగా చూస్తూ శిల్ప.

అరుణ్ కాసేపేమీ మాట్లాడలేదు.

"పాపం, అర్చన తన మనసేమిటో తనే తెలుసుకోలేక పోయింది మొదట! చాలా బాధ పడుతోంది. ఆమెను మీరు కాస్త అర్థంచేసుకుని సహకరిస్తే, ఇందులో తల్లి బాధ పడుతుందనే ఆమె బాధ ... ఇది మీకూ అనుకోనిదే అనుకోండి" శిల్ప మాటలకు ఆశ్చర్యంగా చూస్తున్నాడు

రాగరేఖలు

అరుణ్! "ఏమిటి మీరనేది?" "అదే, అర్చన సంగతి" "అర్చన సంగతా?" "అర్చన మీకేమీ చెప్పలేదా?" "నాకా! అర్చనా? ఏమీ చెప్పలేదే? ఏ సంగతి?" నిర్ఘాంత పోయింది శిల్ప! "అయితే, ఇంక నాతో ఏం మాట్లాడాలని వచ్చారు?" తేరుకోకుండానే అడిగింది.

"ఒక ముఖ్య విషయం మాట్లాడాలని వచ్చాను."

"ఏమిటది?"

"నా విషయం"

"మీ విషయంనాతో ఏంమాట్లాడాలి?" భ్రుకుటి ముడిచింది.

"శిల్పా! అర్చనతో నా పెళ్ళి జరగదు... మీకు, మీకు, అభ్యంతరం లేకపోతే, నేను మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటాను"

మనసులో వున్నమాట గబగబాఅనేశాడు. ఆ తరువాత ఊపిరి పీల్చుకున్నాడు అరుణ్.

శిల్ప కళ్ళు పెద్దవయ్యాయి. చెయ్యి గుండెల మీదికి వెళ్ళింది. నోట మాట రాలేదు భయకంపితురాలైంది. అసలే అలసటతో వున్న ఆమెకి నాలుక పిడచ గట్టుకు పోయింది, నీరసం ఆవహించింది. జరిగేదంతా కలలాగా వుంది! అది పీడకలా? మధుర స్వప్నమా? చెవిలో సముద్రపు హోరు ...!

"ఏ...మి...టి...మీరనేది?" నూతిలో నుంచివచ్చినట్టుంది మాట.

"అవును శిల్పా! నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. తొలి చూపులోనే మీరు నన్ను ఆకర్షించారు. మీ మధుర నామం మర్చిపోలేకుండా వున్నాను ఇప్పుడు నేను బొంబాయి నించి పని గట్టుకుని వచ్చింది— మీతో ఈ సంగతి చెప్పి మీ అభిప్రాయం కనుక్కుందామని!

నాకు ఇంతవరకు అర్చన, అక్కయ్య తప్ప ఏ ఇతర ఆడవాళ్ళూ తెలీదు ఎవ్వరూ నన్ను ఆకర్షించ లేదు అర్చన చిన్నప్పటి నించే మా ఇద్దరినీ 'భార్యా భర్తలు' అంటూ వచ్చారు అందరూ నేనూ కాదనలేదు ఇన్నేళ్ళూ నాకు కాదనే అవసరమూ లేకపోయింది అర్చనంటే నాకు ప్రేమ వుంది. అభిమానం వుంది. కానీ అది ఏ కోవకు చెందిందో నాకు ఇప్పుడే మిమ్మల్ని చూశాకనే తెలిసి వచ్చింది.

అక్కయ్య అర్చన కంటే ముందర నన్ను పెంచింది. అర్చన పుట్టాక అర్చనకీ, నాకు కలిపి అన్నం ముద్దలు పెట్టేది ఇద్దర్నీ నిద్రపుచ్చేది మా ఇద్దరికీ అందారేళ్ళు తేడా వుంది. అయినా ఇద్దర్నీ ఒకలాగే చూసింది. ఇద్దరం కలిపి ఆడుకునేవాళ్ళమే ఎప్పుడూ!

'భార్య' అంటుంటే సిగ్గుపడే వాణ్ణి కానీ, భార్య అంటే ఏమిటో అప్పుడు తెలీదు. నాకుఅక్కయ్యంటె వున్న కృతజ్ఞత, గౌరవంవల్ల అక్కయ్య ఏమన్నా కాదనే వాడిని కాదు. అందుకే అర్చనని నాకిస్తానన్నా, పెళ్ళి ముహూర్తం పెట్టినాగూడా కాదనలేదు

కానీ, మిమ్మల్ని చూశాక, నాలో సంచలనం మొదలయింది! మీరు నాకు కనబడకుండా వుంటే ఏమయ్యేదో కానీ, మీరు కనిబడిన మరుక్షణం నించే నాలో మీపట్ల ఒక విధమైన అనురాగం, ఆకర్షణ కలిగాయి. మీ పేరు, మీ రూపం నన్ను వెంటాడడం ప్రారంభించాయి. మళ్ళీ ఇంకోసారి చూడాలంటే మీరు కనబడనే లేదు, కనబడినా నన్ను చూడనివ్వలేదు.

ఆ తరువాత నేనూ వెళ్ళిపోయాను. అక్కయ్యావాళ్ళు ముహూర్తం పెడుతుంటే నేను అయోమయావస్థలో వుండిపోయాను. నేను వెళ్ళాక తెలిసింది. నా మనసు ఇక్కడే వుండి పోయిందని! తొలిసారిగా ప్రేమంటే ఏమిటో తెలిసింది నాకు. అప్పుడనుకున్నాను,

అర్చనని పెళ్ళి చేసుకోలేనని! ఆ తరువాత అనుకున్నాను, మీ అభిప్రాయం కనుక్కుందామని!

ప్లీజ్, మరేమనుకోకండి, ఇంత సూటిగా అడుగుతున్నానని! మీకు అభ్యంతరం లేకపోతేనే, దీంట్లో బలవంతమేమీ లేదు. నా వివరాలు మీకు అక్కయ్య, అర్చన చెప్పేవుంటారు"

"వద్దు - వద్దండీ...ఇది, ఇది ద్రోహం— దగా, వంచన," కళ్ళు రెండు చేతులతో గట్టిగ మూసుకుంది శిల్ప.

"ఇందులో వంచన, ద్రోహం ఏముున్నాయి? మీకు నచ్చిన వాడిని మీరు పెళ్ళి చేసుకోవడం ద్రోహం ఎట్లా అవుతుంది? అదీగాక, మీ మాటల వలన అర్చనకి కూడా ఈ పెళ్ళి ఇష్టం లేనట్లు తోస్తోంది. అర్చనకీ, నాకూ కూడా ఇష్టం లేని ఈ పెళ్ళి చేసుకుంటే సూత్రం మమ్మల్నేం సుఖపెడతుంది? మీరే ఆలోచించండి."

"కాదు. అది కాదు— మీకు తెలీదు — మీకు తెలీదండీ - ఆంటీ— అంకుల్ నన్నెంత ప్రేమగా చూస్తారో! ఆ ప్రేమంతా ఈ విషయం వినగానే నా మీద కోపంగా, ద్వేషంగా మారిపోతుంది. అది...అదినేను భరించలేను" అంది శిల్ప బాధగా.

"మీరు చెప్పింది నిజమే. అక్కయ్యకి బాధ కలిగించవచ్చు ఈ విషయం. నేనూ— అర్చనా అక్కయ్యకి నచ్చచెబుతాం. మొదట బాధపడినా, కొన్నాళ్ళయ్యాక అర్థం చేసుకుంటుంది. బావగారు నన్నెప్పుడూ అపార్థం చేసుకోరు."

మధ్యలో ఆపింది శిల్ప "మీ అక్కగారు బాధపడడం కాదు, షాక్ — పెద్ద షాక్ అవుతుంది ఆవిడకి— ఈ విషయం వింటే! ఆ షాక్‌కి ఆవిడ తట్టుకోగలరో, లేరో మీకు తెలీదు. ఆవిడ కూతురు పెళ్ళని ఎంత సంబర పడుతున్నారో, ఎంత ఆనందంగా వున్నారో, ఎన్నిఏర్పాట్లు చేసుకున్నారో, ఎన్ని వస్తువులు కొన్నారో మీకు తెలీదు."

"ఆవిడ కూతురి పెళ్ళి జరిపించే బాధ్యత నాది నా స్నేహితుడొకడున్నాడు. నాకన్నా అందగాడు— అస్తిపరుడు - చదువు కున్నవాడు— బుద్ధిమంతుడు—తల్లి, తండ్రీ, వున్నవాడు— అతడికి మాట మాత్రంగా చెప్పేవుంచాను. అక్కయ్యకీ— అర్చనకి తప్ప కుండా నచ్చుతుందా సంబంధం- మీరేం విచారించకండి - ఆ విషయంలో"

మౌనంగా వుండిపోయింది శిల్ప.

"ఇంతకీ, మీకు అభ్యంతరం లేకపోతేనే సుమా? చెప్పండి. మీకు ఇష్టంలేకపోతే నేను అవివాహితుడుగానే వుండిపోతాను. చెప్పండి శిల్పా, మీకు నన్ను పెళ్ళి చేసుకోవడం— అంగీకారమేనా?"

సూటిగా శిల్ప కళ్ళల్లోకి చూడబోయాడు. శిల్ప చటుక్కున కళ్ళు వాల్చేసుకుంది.

తనకి అభ్యంతరం— వుందా— లేదా? వుంటే, వుంటే— మొదటిసారి అతడు చూసిన చూపు తనని ఇంకా వెంటాడుతూనే ఎందుకుంటుంది?

తన పేరుని మెచ్చుకుంటూ అతడన్న మాటలు ఎందుకు మర్చిపోలేకుండా వుంది?

కావాలని అన్నీ సుమసు అట్టడుగు అరల్లో ఎందుకు దాచేసుకుంది?

అతడుండగానే తనెందుకప్పుడు హైద్రాబాద్ వెళ్ళిపోయింది.

ముఖ్యంగా అతని సన్నిధిలో తనలో తెలని ప్రకంపన ఎందుకు? మైమరపు ఎందుకు?

"ఏమిటి మౌనంగా వుండిపోయారు? మౌనం 'అర్ధాంగీకారం' అనుకోనా?"

మాట్లాడలేదు శిల్ప.

"చెప్పండి, శిల్పా! మీ నోటితో నా మాన్ని రోజూ జపించే అవకాశాన్ని ఇవ్వండి, ప్లీజ్, కాదనకండి..."

జల్లుమంది హృదయం!

"మాటలతో మత్తుమందు చల్లుతాడితడు" అనుకుంది.

"నేనెవరో, ఏమిటో, నా స్థితిగతులేమిటో మీకేమీ తెలియదు. నా గురించి మీకు తెలిసింది నా పేరు మాత్రమే కదా. అంత తొందరగా, మీరు నిర్ణయించేస్తే ఎలా? రాగలిగారు?"

"మీ గురించి కొన్ని తెలుసు నాకు. తెలిసినవి చాలు. ఇంకేం తెలిసినా నా నిర్ణయంలో మార్పురాదు."


చొరవచేసి శిల్ప చెయ్యందుకున్నాడు అరుణ్! మెల్లగా చెయ్యి విడిపించుకుంటూ, "మా ... కూడా మాట్లాడాలి" అంది.


అప్పటికే చీకట్లు బాగా కమ్ముకున్నాయి. తారకలు తళుక్కుమంటున్నాయి.

పూల సువాసనలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి! పౌర్ణమి రాత్రి, అగ్నంటి!

"ఇంక వెళ్ళాలి, చాలా చీకటి పడింది. ఇంట్లో వాళ్ళేమనుకుంటారో" అంది శిల్ప లేస్తూ!

"ప్రతిదానికీ ఒకళ్ళేమనుకుంటారో అంటే





విద్యాసౌకర్యాలు

మానవుని జీవితం సుఖాన్నే కోరుతుంది. ఆ సుఖం ఆముష్మికం, ఐహికం అని రెండు విధాలు. వ్యక్తి జీవించి ఉన్నంత కాలం అనుభవించే సుఖం ఐహికం. దేహత్యాగం చేసిన పిదప పరలోకంలో అనుభవించేది ఆముష్మిక సుఖం. ఐహిక సుఖం అత్యల్పమైనదనీ, పారలౌకికం అధికమైనదని విజ్ఞులు చెప్తూవుంటారు.

ఈ ద్వివిధ సుఖాలూ ఎలా కలుగుతాయి? దాన ధర్మాలు, అతిథ్యభ్యాగతుల పూజలు మున్నగు వాటివల్ల కలుగుతాయి. ఆ దాన ధర్మాలు చెయ్యడానికి ధనం ఎంతో అవసరం. డబ్బు లేనిదే ఏవీ జరగవు. ఆ డబ్బు సంపాదించడానికి విద్య అవసరం. విద్య అంటే పుస్తక విద్య మాత్రమే కాదు. వృత్తులూ, కళలు, అన్నీ విద్యల కిందనే లెక్కకు వస్తాయి. పూర్వకాలంలో పరిశ్రమలు నహా అరవైనాలుగు విద్యలు ప్రసిద్ధంగా ఉండేవి. ఈ కాలంలో అంతకు మించి ఎన్నోరెట్లు విద్యలున్నవి. ప్రతి భావంతుడను బట్టి, నేర్పరులను బట్టి అవి యింకా పెరుగుతునే ఉండవచ్చును. విజ్ఞానానికి అంత మన్నది లేదు.

పూర్వం ఏ విద్య కోరితే ఆ విద్య వారికి నేర్చుకునే అవకాశం ఉండేది. శిష్యుని కోరికనుబట్టి గురువులు ఉచితంగానే ఆయా విద్యలు బోధించేవారు.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రయోజనవిద్య ప్రచారం మూలంగా నిరక్షరాస్యత తగ్గింది. జనాభాతోపాటు జీవనవ్యయం పెరుగుతూనే ఉన్నది. నిరక్షరాస్యత తగ్గినా, నిరుద్యోగత హెచ్చింది. దీనిని తగ్గించడానికి పరిశ్రమలు అభివృద్ధి కావాలి. దానికి సాంకేతిక విద్య మిక్కిలి అవసరం. అందువల్ల ప్రజాక్షేమానికి విద్యావ్యాప్తి అవసరం. తగిన సౌకర్యాలు ఉంటేనే గాని విద్యావ్యాప్తి జరగదు.

విద్యావ్యాప్తికి ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కలిగించడానికి కోట్లకొద్దీ ధనం వ్యయం చేస్తున్నది. ప్రైమరీ స్కూళ్ళలో విద్య ఉచితంగా లభిస్తున్నది గాని ప్రభుత్వ ధన సహాయం పొందే స్కూళ్ళలో విద్యార్థులకు గాని, ఉపాధ్యాయులకు గాని తగిన శ్రద్ధ లేదు. కారణం సులభంగానే ఊహించవచ్చు. అందువల్ల గవర్నమెంటు అనుమతి పొందిన ప్రయివేటు స్కూళ్ళు అసంఖ్యాకంగా వచ్చాయి. వీనిలో బడి పిల్లల జీతాలు విపరీతంగా ఉంటాయి. అవి చెల్లించకపోతే ప్రవేశం దొరకదు. ఆ స్కూళ్ళ విద్యా బోధన కొంత మెరుగ్గా ఉన్నందున కోరిన డబ్బు చెల్లించి ప్రవేశం సంపాదించవలసి వస్తున్నది. అందులోనూ — దేశ సేవకులు— మత ప్రవక్తల పేర్లతో ఉన్న పాఠశాలల్లో ఇది విపరీతంగా ఉంటున్నది. చిన్న తరగతులకే వందలకొద్దీ విరాళాలివ్వాలి. పది నెలల విద్యా బోధనకు పన్నెండు నెలల జీతం కట్టాలి. ఇట్టి పద్ధతులవల్ల విద్యావ్యాప్తి కుంటుపడడానికే ఎక్కువ అవకాశం ఉన్నది.

విద్యావ్యాప్తికి కంకణం కట్టుకున్న ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల విషయంలోనూ, ప్రయివేటు విద్యాసంస్థలలోనూ జరిగే అవాంఛనీయ పరిస్థితులను గమనించి విద్యావ్యాప్తికి దోహదం కలిగించవలసి ఉంటుంది. ప్రజల సహకారమూ దీనికి అవసరమే!

రాగరేఖలు

సంకోచాన్ని వదిలెయ్యాలి శిల్పా" అంటూ లేచాడు అరుణ్.

11

అర్ధరాత్రి ఎంత ప్రయత్నించినా నిద్ర రాలేదు శిల్పకి. మనసంతా అలజడిగా అల్లకల్లోలంగా వుంది. ఇంక తనిక్కడ వుండలేదు. ఈ విషయం ఇంట్లో వాళ్ళకి తెలియక ముందే, అరుణ్ చెప్పకముందే తను ఇక్కడ్నించి వెళ్ళిపోవాలి.

అరుణ్ చెప్పబోయే మాటలు ఇంట్లో పెద్ద తుఫానునే సృష్టిస్తాయి. దానికి మొదట తనే కారణభూతురాలుగా కనబడుతుంది అందరికీ!

తను వాళింట్లో అద్దెకు చేరి, వాళ్ళమ్మాయికి కాబోయే వరుణ్ణి వలలో వేసుకుందని అనక మానరు. అది తను భరించలేదు. అది నిజమైనా సరే తను భరించలేదు. వాళ్ళంతా ఒకటే. అవిడకి తమ్ముడూ, కూతురూ వాళ్ళు. భరించినా, ఎదురుతిరిగినా ఏమైనా వాళ్ళే చెయ్యగలరు. తను పరాయిదే! ఏం మాట్లాడలేదు. మాట్లాడినా చిన్నబుచ్చుగానే వుంటుంది.

రేపు తను వెళ్ళిపోవాలి.

తను వెళ్ళేదాకా అరుణ్‌ని ఆ విషయం ఇంట్లో చెప్పవద్దనాలి.

ఏట్లా ఈ విషయం అరుణ్‌కి చెప్పడం? ఆలోచిస్తూ అర్చన వైపు చూసింది. అర్చన గాఢ నిద్రలో వుంది.

నెమ్మదిగా లేచింది శిల్ప.

తలుపు తీసుకుని వరండాలోకి వచ్చింది. గుడ్డి వెన్నెల వరండా మీదికి వస్తోంది. చల్లగాలి!

అక్కడే వున్న కుర్చీలో కూచుంది, వెన్నెట్లోకి చూస్తూ!

అరుణ్‌కి కూడా నిద్రపట్టలేదు.

అర్చనతో పెళ్ళి నిశ్చయమైనప్పటి నించీ— అరుణ్‌కి ప్రత్యేకమయిన మర్యాదలు జరుగుతున్నాయి!

అతడికి పడక కూడా మేడమీదే ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఒక గది అతడి కోసం కేటాయించారు.

(ఇంకా వుంది)

దేశ దేశాల తెనుగువారి అనుభవాలు

"ఇరాన్‌లో మిరపకాయలు దొరకవు కాని అంతా మాంసాహారులే" —డా॥ నరేంద్ర దత్తు దంపతుల అనుభవాలు

తెనుగు దేశం నర్సారావుపేట నుంచి ఇరాన్‌లోని 'బాఫ్' నగరానికి, డాక్టర్‌గా, సకుటుంబంగా వెళ్ళిన డా. పి. నరేంద్ర దత్తు "నాకు ప్రాణానికి హాయిగా వుండే సమయాలు కొన్ని వున్నాయి"— అంటూ "ఒకటి మన వారపత్రిక చదువుకుంటూ మన తెనుగు వాళ్ళ మధ్య ఉన్నాం అనుకోడం" రెండు రోజూ స్థానిక కాలమాన ప్రకారం సాయంకాలం ఐదు గంటల ఐదునిమిషాలకు ఆకాశవాణి నుంచి తెనుగు వార్తలు వినడం అని రాశారు—

వారి శ్రీమతి నళిని అక్కడి స్థితిగతులను గురించి విపులంగా రాస్తూ "యిక్కడ గురువారం మధ్యాహ్నం — శుక్రవారం" వారాంతపు శెలవులు. నెలకి 31 రోజుల వంతున 6 నెలలు, 30 రోజుల వంతున 6 నెలలు వుంటాయి— చివరి నెలకి 28 రోజులు వుంటాయి; అంతే కాదు ఏడాదిలో మొదటి ఆరు నెలలు ఇరాన్ ప్రమాణకాలం ఒకటైతే జూన్ నెల నుంచి గడియారాలు గంటన్నర ముందుకు త్రిప్పుతారు— అంటే మొదటి ఆరుమాసాలు మన దేశానికి వాళ్ళ దేశానికి టైములో తేడా 2 గంటలైతే తర్వాత అరగంటే వుంటుందిట.

"భారతీయులంటే తక్కువగా చూస్తారు, జర్మనీ వాళ్ళయితే ఆర్యసంతతి కనుక బాగా గౌరవంగా చూస్తారు." కాని యిది యిలా వుండగా స్వర్గానికి వచ్చినా, సవతి పోరు అన్నట్లు ఇరాన్‌కు వచ్చే ఉత్తర భారత దేశీయులు అక్కడికి తమ లాగే వుద్యోగాల కోసం వచ్చే దక్షిణాత్యులను, చులకనగా చూస్తారుట.

దరిద్రం తక్కువ

అల్లకల్లోల స్థితులు భూకంపాలు అవీ ఎక్కువ అయినా, దరిద్రం చాలా తక్కువ అని, నరేంద్ర దత్తు దంపతులు రాస్తున్నారు.

డాక్టరుగా తన అనుభవాలు చెబుతూ "వైద్యంకోసం యిరాన్ దేశస్థులు బాగా ఖర్చు పెడతారు. యింజక్షన్ యిస్తేగాని లేదా, గ్లూకోజ్ సెలైన్ లాంటివి ఎక్కిస్తేగాని తృప్తి పడరట— వైద్యులకి అన్ని వసతులు గల యిళ్ళూ, అలవెన్సులూ అవీ 'ముమ్మ'గా యిస్తారు కాని "కాంట్రాక్టు పూర్తికాగానే దేశానికి వచ్చేద్దాం" అనిపిస్తున్నది అన్నారు.


ఇక భోజనం కాయగూరలు తప్ప పండ్లూ గట్రా దిట్టంగా దొరుకుతాయి కనుక ఫర్వాలేదు కాని ఎండుమిరపకాయలు, అల్లం, మినపప్పు, కందిపప్పు లాంటి తెనుగు వారి క్కావల్సినవి దొరకవు! "ప్రజలంతా మాంసాహారులే..." "మాకు టెలివిషన్ వుంది దాన్లో అమెరికన్ సినిమాలైనా పర్షియను భాషలో "డబ్" చేసి చూపెడతారు. యింగ్లీష్ వాడకం తక్కువ. అంచేత తెనుగు టేపులు రికార్డులు యివే మాకు శరణాగతి"—అంటారు డా. నరేంద్రదత్తు.

పట్నాలు - పల్లెలు

"పట్నాలలో జీవితం చాలా ఆధునికంగా డాబుగా వుంటుంది, పల్లెల్లో దుర్భరంగా వుంటుంది" అని నళిని అంటున్నారు.

ఇరాన్‌లో ఘరానా ముస్లిమ్లేగాని హామీలు "బిచ్చగాళ్ళు" తక్కువ. మగవాళ్ళు భార్యల్ని బాగా చూసుకుంటారు —కోర్టు కెళితె విడాకులు తీసుకుంటే: నష్టపోయేది పురుషుడే ఎక్కువ కనుక— ఆడవాళ్ళు కొంచెం "హుకుం" చెలాయిస్తుంటారు. అర్ధరాత్రి ఐనా ఆడవాళ్ళు ఒంటరిగా ధైర్యంగా వెళ్ళవచ్చు. మానభంగాలు, అల్లర్లు తక్కువ ఎందుకంటే ఆడవారు పోలీసు కంప్లయింటు యిస్తే—చాల గట్టి చర్యలుతీసుకుంటారుట!

పెట్రోలు లీటరు రూపాయి పావలాకి, కిరసనాయిలు లీటరు పావలాకి దొరికే యీ దేశంలో— చదువుకున్నవారి సంఖ్య తక్కువ, తలసరి ఆదాయం 2200 దాకా వుంటుంది కాని అన్నిపనులకి వీళ్ళు "విదేశస్థుల మీదనే ఆధారపడతారు" అని యీ తెనుగు దంపతులు మూడేళ్ళుగా అక్కడ వుంటూ తమ అనుభవం మీద రాశారు. పైగా యిరానీయులు చాలా బద్ధకస్తులు — దుకాణంలో ఏ వస్తువేదో లేనిదేదో తెలియదు. మనమే వెతికి చూపించి — అడిగి కొనుక్కోవాలి ఒకంతట లెక్కలు తెలవు— పదే పదే లెక్కించి చూపి ఎక్కువో తక్కువో పైకం యిస్తుంటారట! ఐతే జాలిగుండె గలవారువీళ్ళు — యితరులు కష్టాల్లో వుంటే ఆదుకొంటారు!





లైటు లేని సైకిలు, పంబారు లేని హోటలు వుండదు. కాని, లైటు లేని సైకిలు వుంటుంది. వెన్నెలదట్టంగా ఉన్నప్పుడు, లేదా వీధి లైట్లు మెండుగా వున్నప్పుడు సైకిలుకి లైట్లు వుండడం అన్యాయమే అవుతుంది సైక్లిస్టు దృష్టిలో. వెన్నెల కాదు రాత్రే సూర్యుడు వెలిగినా "రాత్రి" రాత్రే కనక లైటు లోటు అవడం అపరాధం అవుతుంది పోలీసువాడి దృష్టిలో. పట్టుకుని కేసు పెడతానంటాడు. మంత్రులు సైకిళ్ళు తొక్కారు. లైటు నేరాలు ఇంకా వున్నాయి.

అప్పారావుది కుటీర క్షీర పరిశ్రమ. పళ్ళెటూరిలో గేదెలదగ్గిర కూర్చుని పాలు పితికించుకుని, ఆ పాలు పెద్ద పిల్వరు బిందెల నిండానింపి, ఆ బిందెలు ఉప్పేలలో పెట్టి, ఇటొకటి అటొకటి సైకిలు హేండిల్ బారుకి రెండు పక్కలా తగిలించి పట్నంలోకి తాపీగ తాబేలు స్పీడులో తొక్కుతూ వస్తాడు.

అదో పెద్దపట్నం కాని చిన్న పట్నం. ఐదే పోలీసు బీట్లు వున్నాయి ఆ పట్నంలో. బీటు మామూళ్ళు మెరుగ్గా వున్న నాలుగు బీట్లు నాలుగు సీనియర్లు వాళ్ళలో వాళ్ళు పంచుకుని రొటేట్ అవుతూ వుంటారు. ఆనందగజపతి మహారాజుగారు కష్టంగా నువ్వుల గింజల్ని అరిచేతులో సింది నాలుగు ముక్కలు చెయ్యించేటంత "కష్టం" పడితే గాని నాలుగు రాళ్ళు రాలని ఐదో బీటు, ఇహ ఇవకం తక్కువ ఐదో బీటు పర్మనెంటుగా ఆ సీను వెంకటస్వామికి వదిలేసేరు. ఎంత అధార్టీ వున్నా ఈగలు అంటూ ఎక్కువ ముసిరితేకద సాలిగూటికి ధాన్యం!

తొలిసారి లైటు లేనందుకు ఓ సంధి చీకట్లో వినిమిది కాళ్ళ వెంకటసామి రెండు రెక్కలు అప్పారావుని రెండు కాళ్ళతో పట్టేడు. అప్పుడు అప్పారావు ఓ వంగిరి నవ్వు నవ్వి "మాఁవాఁ, నేను గురమ్మ కొడుకుని గుర్తుట్టేదా?" అంటే,

"నేకేంరా శివా నాకన్నీ గురుతే."

"ఐతె నన్ను ఎల్లిపోనియ్యవా"

"ఇది డూటీరా శివా, డూటీలో స్పైకు వొప్పోదు డిపారుటుమెంటు. జుల్మానా కట్టేసి నీ బండి నువ్వు ఈడుచు కెళ్ళు. ఏటి?"



లైటు

నిష్ఠల వెంకటరావు

"అయితే మామా రేపిస్తాను, ఇయ్యాల్టికి ఒగ్గి" అన్నాడు అప్పారావు.

"అవల్ రైట్" ఒప్పుకున్నాడు వింకటసామి కథలో పులి, ఆవు తన దూడకి పాలిచ్చి తిరిగి వస్తానంటే బెయిల్ మీద వదిలినట్టు.

మర్నాడు, అదే సంధ్య వెలుగులో అప్పారావు పాల బరువుతో పరధ్యాన్నంగా వస్తున్నాడు. కిళీ కొట్టు దగ్గిరకి తాత్కాలికంగా బీటు మార్చిన వింకటసామి దూరం నుంచి అప్పారావు వస్తూండడం కనిపెట్టి, దగ్గిరకి రాగానే గభీమని వెళ్ళి హేండిల్ బార్ సెంటర్ మీద చెయ్యేసి "ఏదిరా లైటూ?" అని ఏలాగ్గీ దబాయించేడంటే ఇవాళ్టి మామూలు, నిన్నటి బాపతు అసలు వడ్డీ జోడించి ఇమ్మన్నట్టు.

"అయ్యో మామా! పాల్డబ్బులు ఇయ్యాల ఇస్తారని నిన్న సెప్పవేదు యాదస్తునేక! దానికేటుంది? నిన్నటిది ఇయ్యాల్టిది రేపిచ్చేనా?" అన్నాడు ధైర్యంగా, ప్రూచీగా.

"ఏట్రా శిశువా నాకాడ నియమకాలు? గురమ్మ కొడుకు వాని బెయిలు మీద నిన్ను ఒగ్గితె ఇయ్యాల అరువెడతావా? వోయ్ యూజా" అన్నాడు లైటు తగిలిచ్చే చోట ఖాళీగావున్న సైకిలు ఇనపముక్కు పిండుతూన్నట్టు పట్టుకుని.

"అదేటి మామా, నన్నమ్మనా! గురమ్మ తొల్సూరు బిడ్డణ్ణి కాదా? రేపు ఇచ్చినా... ఇయాలే పన్టు, రేపు గేరంటి."

"అరువు నాకొడకా యెల్లు, యెల్లి మూడ్రోజుల పీజా రెండ్రోజుల పినాలిటి రేపు ఇయ్యక పోనావా నూస్కో నిన్ను నీ సైకిల్ని నీ పాలని లాకప్ సేస్తను!"

బతుకు పోలీసు జీవుడా అనుకొని అప్పారావు అర్జంటుగా సాగించేడు సైకిలు యాత్ర. యమా ఐడియా తట్టినందుకు తనకుతనే సంబర పడ్డాడు— ఓ పాలవాడుక పోస్టుమేన్ తన సైకిలుకి కొత్త డైనమో నిన్ననే కొన్నాడు. అతని పాత కిరసనాయిలు సైకిలు దీపం నంగోరు రేటుకి కొన్నాడు.

మర్నాడు పగలల్లా ఆ కిరసిన్ లైటు శుభ్రంగా కీన్ చేసి కిరసనూని పోసి వత్తి కత్తిరించి ట్రిమ్‌గా, వెలగ పండులా వెలిగేటట్టు చేసేడు. సాయంత్రం లైటు స్క్రూ విప్పి మరి కాస్త కిరసనూని నిండుగా నింపి, స్క్రూ బిగించి, అగ్గిపుల్ల అంటించేడు ఇంకా పగటి వెలుగు వున్నా సరే—

ఆ కాలుతూన్న దీపంతో పల్లెటూరు దెళ్ళి పనంతా అయ్యేక తిరిగి టౌన్‌లోకి వస్తున్నాడు. వింకటసామి బీటు ఇంకా అర ఫర్లాంగు దూరం వుందనే సరికి లైటు రెండు గంటలాయి కాల్తూంది. రెండు రోజులు అరువు పెట్టేక ఈ రోజు లైటు చూపించినా పోలీసు మామ పాత బాకీ పైసలు చెయ్యవిదీ వదలడని, మామూలు ఇచ్చేస్తె లైటు లేకపోయినా ఫరవాలేదని, అంతే కాక అదనంగా కిరసనాయిలు వేస్ట్ అవుతూందని— అర్పేసేడు.

కిళీకొట్టు హైడ్ అవుట్ లోంచి, అప్పారావు దగ్గిరారాగానే, వింకటసామి గబుక్కున గెంతి పైకొచ్చి వెలగని దీవం చూసి మరింత కోపంగా అప్పారావుని ఆపి సైకిలు ముక్కు మీద కూర్చున్న దీవం మీద చెయ్యేసి "ఏదిరా లైటు?" అనడం ఏమిటి, అరిచెయ్యి కాలిపోవడం ఏమిటి, బొబ్బలు ఎక్కిన చేయిని బాధభరించ లేక రెండు తొడలమధ్య నొక్కడంఏమిటి, ఒకటే కుప్పిగంతులు, ఒకటే ఏకపాత్రాభినయం —"వోరికేడి కొడకా— వోలిగురమ్మా— ఈడు నీ కొడుకు కాదే - నా కొడుకే"
అంటూ ...

వారఫలం

విద్వాన్ కొట సత్యరంగయ్య శాస్త్రి.

22-6-1979 శుక్రవారం మొదలు
28-6-1979 గురువారం వరకు

మేషం:— రాదగిన ధనం అందుతుంది. అనుకూలమైన, ఆనందదాయకమైన వార్తలను వింటారు. వార మధ్యభాగంలో అనుకోని రీతిని ఏదో మేలు చేకూరే గ్రహబలం కలదు. మీకు ఆర్థికంగా, సాంఘికంగా బలం సమకూరుతుంది. స్త్రీలకు గృహానందం, వస్త్ర సేకరణ యిత్యాది ఫలితాలుంటాయి.

వృషభం:— చక్కగా జరిగిపోగలవనుకున్న మీ పథకాలకు అంతరాయం కలుగుతుంది. భూస్థల వ్యవహారాలలో నష్టం, అననుకూల వాతావరణం ఏర్పడుతుంది. వృత్తి ఉద్యోగాలలో సర్వానుకూలం. అభీష్ట సిద్ధి కలుగుతుంది. ఆదాయం ఉన్నది. స్త్రీలకు : ఆరోగ్య విషయంలో అంత అనుకూలప్రదం కాదు.

మిథునం:— ఆర్థిక సంపద కూడి వస్తుంది. చెడిపోయిన పేరు చక్కట బాగుచేసే ప్రయత్నాలలో దిగుతారు. ఈ రాశివారికి చాల మందికి ప్రభుత్వ అండదండలు ఆదరణ సమకూరే సమయం. స్త్రీలకు : బాగా అభివృద్ధి, ఆదాయం, వినోదం సమకూరుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

కర్కాటకం:— మీ కార్యక్రమాలు తారుమారవుతాయి. అనుకునేదొకటి జరిగేదొకటి కాస్త మంచి యేమిటంటే, దైవ కార్యాలు పుణ్య కార్యాలు నెరవేరుతాయి. బంధువర్గీయులు, ఏనాడో పరిచితులైన మిత్రులు యింటికి రావటం సంభవం. స్త్రీలకు : ఆరోగ్యం బాగుంటుంది. గృహానందంతో కాలక్షేపం జరుగుతుంది.

సింహం:— ఆరోగ్య విషయం చాలా శ్రద్ధ తీసికోవాలి. శని రాహు గ్రహాలు లగ్నంలో ఉండటం అంత క్షేమం కాదు. అసలు ఈ రాశి వారికి ఏ రంగంలో తెంపు ఉండదు. ఆర్థికంగా కూడా అంత లాభదాయకమైన వారంగాదు. స్త్రీలకు : భారంగా కుటుంబ వ్యవహారాలు ఉంటాయి. మాట పట్టింపులు, చిల్లిజగడాలుంటాయి.

కన్య: గత కొన్ని వారాలుగా, శ్రమకు దగ్గ ఫలితం లేదుగదా! ఈ వారం ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యంలో మాత్రం శ్రద్ధ అవసరం. మిత్ర సహాయ సంపద కూడా సరిగా చేకూరుతుందను ఆశ లేదు. స్త్రీలకు: చిత్రరంగానుభవం, పత్రికా రచనావ్యాసంగంలో వారికి లాభదాయకమైన వారం.

తుల:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు చక్కగా జరిగిపోతాయి. రాజకీయ, చిత్ర, పత్రికా రంగానుభవంగల వారికి, నూతనావకాశాలుంటాయి, ద్రవ్యాదాయం ఉంటుంది. సంఘ కార్యాలలో కూడా సౌఖ్యం కలుగుతుంది. తద్వారా ఆదాయం అప్రయత్నంగా అందుకొంటారు. స్త్రీలకు ముఖ్యంగా, ఉద్యోగ వైజ్ఞానిక, నాటక రంగానుభవంగల వారికి అభివృద్ధి ఉంటుంది.


వృశ్చికం: అనుభవంగల వారుగాన, అనుకున్నది అనుకున్నట్లుగా జరిగిపోయిందని సంతోషపడతారు. రాజకీయంగా లాభప్రదం. ఆర్థిక లాభం. అప్రయత్నాదాయం. చాల దినాలుగా కాని పనులు నెరవేరుతాయి. స్త్రీలకు గృహానందం సత్కాలక్షేపం. లాభదాయక వ్యవహారాలుంటాయి.


ధనుస్సు: వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థికంగా అంత లాభదాయకమైన వారం కాదు. ఇచ్చి పుచ్చుకోటంలో కూడా కొంత ఇబ్బంది కల్గుతుంది. వారం మధ్య భాగం, కొంతలో కొంత మేలు. ప్రయాణం జరిగే అవకాశం ఉంది. అది సఫలమయ్యే గ్రహచలనం లేదు. స్త్రీలకు : నూతనోత్సాహం కొత్త అవకాశాలు, సంభవం కావటంలో ఆశ్చర్యం లేదు.

మకరం:— స్థిరాస్థి వ్యవహారాల పరిష్కారానికి అభివృద్ధి చేసికొనుటకు, ఇతరుల సహాయం పొందుటకు అనువైన వారం. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం ఎదో చికాకుగా ఉంటుంది. వారం చివరి రెండు దినాలు, హాయి చిక్కిందని అనిపించేలాగుంటాయి. స్త్రీలకు : ఆరోగ్య విషయంలో శ్రద్ధ, గృహ కార్యాలలో ఆసక్తి ఉంటుంది. నూతనంగా లాభదాయకమైన విషయాలు తెల్సుకొంటారు.

కుంభం:— శారీరకంగా హాయిచిక్కదు. అయినా వ్యాపారంలో ఆదాయం ఉంటుంది. ఆశ వదులుకున్న దవ్య ప్రాప్తిని గూర్చి, సుముఖమైన మాట వినటంతో, సంతోషం కలుగుతుంది. రాజకీయంగా బాగుంటుంది. అధికారుల వలన జరుగక నిలచిన పనులు నెరవేరుతాయి. స్త్రీలకు : దైవ కార్యాలు నెరవేరుతాయి.

మీనం:— లలిత కళల్లో, ప్రవేశమున్నవారికి మంచివారం. నూతనావకాశాలుంటాయి, కొందరక్కు కొత్త అగ్రిమెంట్లు చేయుటం కూడా సంభవం. సజ్జన సాంగత్యం ఉంటుంది. సమాజంలో పేరు ప్రఖ్యాతులుంటాయి. స్త్రీలకు : విద్యా వైజ్ఞానిక రంగానుభవం వల్ల లాభదాయకమైన వారం. ●




Add more
to your life
Nova Cola
Drink
Nova Cola
Drink
Nova Cola*
*Artificially flavoured



ప్రదీప నిర్ణయం

పి. పద్మావతి

“ఇలా అనకండి. ఏదో చెప్పాలని. ఇంకా ఎప్పుడూ చెప్పను.” అమర్ గొంతు దీనంగా ధ్వనించింది.

“అదికాదు బాబూ? మీ మాస్టారు మంత్రాలయ్యగారు చెప్పడం వల్ల ఇంత దూరం వచ్చారు. కానీ బాబూ! ఈ రెండు సంవత్సరాలలో వాడికి బి. ఏ. పూర్తయితే నాకు నిశ్చింత. ఏదో మీతో పాటు నీకు నేస్తుడు వాడుగా ఉండి రెండు మెతుకులు తిని రానికి పోడు. బాబు వచ్చి నీ కడుపున పుడతాను.” అన్న దేవిడ్ కంఠం ప్రతిమాటతో విషాదాన్ని నింపుకొంది.

అయినా అమర్ మనస్సుకు కదలిక లేదు. నిర్లక్ష్యముగా సిగరెట్ పొగని వలయాలుగా వ్యాపింపజేస్తూ “అయిన దేవిడ్ కి ఆశ్రయం ఎలా యిస్తారనుకున్నారు? అతను నా యింట్లో ఉంటే నా స్టేటస్ ఏం కావాలి? అందరి ముందు. నా ఫ్రెండ్స్ ముందు నేను తల ఎత్తుకోగలనా?” అన్న అమర్ కనులలో అసహ్యం పొడ చూపింది.

దేవిడ్ ఆశ్చర్యచకితుడయ్యాడు. అదేమిటి బాబూ? అలా అంటావు? నీలో యింత సనాతన భావాలు వున్నాయా? మాస్టారు “అమర్ చాలా మంచివాడు. అతనికి కులమతాల భేదాలు లేవు. చిన్నప్పుడు తనున్న పరిస్థితికి ఈనాడు యింతటివాడై నందుకు, అమర్ మీలాంటి లేనివాళ్ళని ఆదరించి, మీ అబ్బాయిలాంటి వాళ్ళని వందమందిని సంవత్సరానికి బి. ఏ.లను చేయగలడు అన్నారు”. అన్నాడు ఆశ్చర్యంగా అమర్ ముఖంలోనికి పరిశీలనగా చూస్తూ.

అమర్ కొద్దిసేపు తడబడి అంతలోనే తేరుకొని “అప్పటి మాట వేరు. అప్పుడు నేను ఏదో అనుకున్నమాట నిజమే, ఇప్పుడిలా సాధ్యం అయినా నా యింట్లో మీ వాడిని ఉంచుకోవడం కుదరదు. అంతగా అయితే వదో పరకో యిస్తాను తీసుకోండి దేనికైనా పనికి వస్తాయి” అన్నాడు ఎంతో ఉదారంగా.

“వద్దులే బాబు నీ సహాయానికి కృతజ్ఞతలు చెప్తాను.” బరువుగా నిష్క్రమించాడు దేవిడ్.

అసలు బుద్ధి లేకుండా పోతుంది మాస్టారికి. “ఇక్కడకు పంపడం చదువు నిమిత్తం డబ్బు నిమిత్తం. పైగా నువ్వు అప్పుడు వారాలు భోజనం చేస్తూ అందరూ నీ కోడితే హైస్కూలు క్లాస్ కావటం వల్ల స్కాలర్ షిప్ లు లభించక పోవడం వల్ల అగచాట్లు పడుతున్న నిన్ను నేను బి. ఏ. పాస్ చేయించి మంచి ఆఫీసరుగా నిలబెట్టాను. అందువల్ల అలాంటి వాళ్ళకి సహాయం చేయమని ఒకటే పీకి చస్తాడు! ఛీఛీ ఈ సారయినా ఈ విషయం మాస్టారితో గట్టిగా చెప్పాలి” అనుకున్నాడు అమర్.

అంతలో గాజుల సవ్వడితో పాటు రంగులాని పైట చెరుగుల కదలికలు కిటికి దగ్గరగా కన్పించి మరి అంతలోనె వడివడిగా వెళ్ళిపోతున్న శబ్దం వినవచ్చింది. గబగబా బయటకు వచ్చిన అమర్ కి అప్పుడే మేడ మెట్లు వేగంగా దిగి పోర్టికోలో వున్న కారు దగ్గరకు వెళ్తున్న ఆ మనిషిని చూడగానే నివ్వెర పడిన అతను మెల్లిగా తేరుకొని పెదవులు కదిల్చాడు “ప్రదీప” అనుకుంటూ.

అంతలోనే స్పృహ కలిగినట్లు అయిన అమర్ గబగబా తనూ మేడమెట్లు దిగాడు. అంతలోనే కారు దగ్గరకు చేరుకున్న ప్రదీప వెనకకు కాస్త తిరిగివచ్చి పనిచేసుకుంటున్న తోటమాలిని సమీపించి ఏదో చెప్పి హేండ్ బ్యాగ్ తెరచి అతని చేతిలో కాగితం పెట్టి వెళ్ళిపోయింది.

కారు స్టార్టు అవుతుంటే పెద్ద పెద్ద అంగలతో వెళుతున్న అమర్ ని దాటుకుంటూ కారు దూసుకుపోయింది. అమర్ కనుబొమ్మలు సాలోచనంగా ముడిపడి అంతలోనే ఈర్ష్యాభిమానాలు కలబోసుకున్న అతని కళ్ళల్లో ఎర్ర జీరలు తారాడాయి.


తోటమాలి దగ్గరకొచ్చి "బాబుగారూ" అంటూ ఏదో చెప్పబోయాడు. ఏడ్వావులే నోర్మూస్కో అంటూ గద్దించాడు అమర్. ఏం అమ్మాయిగారు వచ్చినప్పుడు నాతో చెప్పవద్దన్నారా, తిండికి బేతానికైతే బయలు దేరతారు వెధవలు "అది కాదు బాబుగారూ అమ్మాయిగారు రావడం తమకి తెలుసుననుకున్నాను. ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు వస్తే మీరు కోపగిస్తారని ఆగలేదు" అన్నాడు తోటమాలి భయపడిపోతూ వినయంగా.

సరే అంటూ ఆ కాగితాన్ని విసురుగా లాక్కున్నాడు.

తన గదిలోకివచ్చి కాగితాన్ని విప్పి చదవ సాగాడు అమర్.

మిస్టర్ అమర్!

ఉత్తరాన్ని కాస్తయినా విడవకుండా చదవండి. ఒకరోజు మీరు, నేను విచిత్ర పరిస్థితిలో కలుసుకోవటం జరిగింది. పేరుకు తగినట్లు మీ రూపు నన్ను విచిత్ర అనుభూతికి లోను చేసింది. తరువాత మా నాన్నగారి ప్రాణస్నేహితులు, ఎందరికో విజ్ఞానదీపిక మీ మాస్టారు సుందరరామయ్య గారు రావటంతో మనిద్దరి స్నేహం మరింత దృఢపడింది. మీ మాటలు, చేష్టలు నన్నెంతో ఆనందపరిచాయి. మా నాన్నగారు నాకోసం వెతుకుతున్న వరుడు మీరేనని పించింది. సాధారణంగా నాకు స్నేహితులు గాని మరెవ్వరు లేరు. ఎం. ఏ. చదువు చున్న దానిక అంతా, నేను పెద్ద బిజినెస్ మాన్ కూతురు కావడంవల్ల; లక్షలకు అధికారి కావడంవల్ల కలిగిన గర్వం అనుకుంటారు. కొన్నిరోజులు నీతో దూరంగా కలిసి మెలిసి తిరగటంవల్ల చాలా విషయాలు ఈ మధ్యనే గ్రహించగలిగాను. మీ చరిత్ర ఏమిటో నాకు మొన్నటి వరకు మీరు చెప్పలేదు. మీరిప్పుడు ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారు. దానికి కారకులు మీకు క్షణికమైనా గుర్తుండరు. మీకు తెలిసినవారెవరైనా మీ చిన్నప్పటి విషయాలు గుర్తు చేస్తే, ఎదుటి వాళని గాయపరిస్తే వాళ్ళని మాట్లాడ నివ్వరు. ఇది ఎంతో సంకుచిత భావానికి నిదర్శనము. మీరు ఇప్పుడు ఈ స్థితిలో వున్నందుకు గర్విస్తూ, దానికి కారకులైన వాళ్ళని కృతజ్ఞత అందిస్తూ, మరికొంత మంది మీ లాంటి వాళ్ళని వెలుగులోకి తెస్తే మీ విజ్ఞాన వికాసానికి పరిపూర్ణత. ఇంకొకటి ఏమంటే తక్కువ కులం వాళ్ళంటే మీకు తగని చిన్నచూపని నేనూహించాను. క్రిష్టియన్స్ అంటే మీకు హేళన. నేను క్రిష్టియన్ అని తెలుసుండి నాతో స్నేహానికి పెళ్ళివరకు రావాలని ఎందుకు ఆశ పడ్డారో నాకు తెలుసు. స్వార్థపూరితమైన మీకు తెలుసు. నాకు మొదటినుంచి పెళ్ళంటే ఒక విధమైన భావాలు ఉన్నవి. జీవితానికి ఆపుకోలేని శృంగారం ఒకభాగం మాత్రమే. దానిని ఎంతో పవిత్రంగా కాపాడుకొంటూ వివాహానంతరము సాగించే సెక్సును దాంపత్యము అంటారు. నీలో పెరుగుతున్న శృంగారానికి వేదాంతమని ఆనకట్ట వేస్తే, అది సరిఅయిన ఫలవంతాన్ని, ఆరోగ్య ఫలాన్ని ఇచ్చి నిన్ను సశ్యశ్యామలము చేస్తుంది. నాన్నగారు ఇప్పుడు పెళ్ళి చేసుకుంటావమ్మా అని అడిగితే నాకింతవరకు నచ్చిన వ్యక్తి తటస్థపడలేదు. మిమ్మల్ని చూడటం జరిగిన తరువాత నేను మీ బాహ్యరూపాన్ని కావచ్చు మీరంటే ఇష్టపడింది నా మనస్సు. ఒకసారి మీరేమన్నారో తెలుసా, హోటల్‌లో రూమ్‌బుక్ చేసుకుందామని దానికి నేను భయపడితే రెపరెపలాడుతున్న నన్ను చూచి "మరేం పరవాలేదు. పెళ్ళి కాకుండానే అన్నీ తెలుసుకోవడం మంచిది" అన్నారు. నాకు అసహ్యంతో ఒళ్ళు జలదరించింది. నా చెయ్యి పట్టుకుంటూ మీరు తరవాత రకరకాల వేడిగా ఉద్రేకంగా సెక్సు గురించి వాగ్వాదిస్తుంటే నాకు చెప్పలేని జుగుప్స కలిగింది. నాకు స్వతాగా ఎప్పుడు అదంటే అసహ్యం. కాని మితిగా దాన్ని వాడుకుంటే భరించవచ్చు అనిపించేది. మీ చేష్టలతో అదినాలో పూర్తిగా తుడిచి పెట్టుకు పోయింది. పైగా క్రిష్టియన్స్ గురించి తేలిగ్గా వారి బుద్ధి గురించి ఎంతో హేళనగా మాట్లాడారు. మీకు తెలిసిన వాళ్ళలో, మీ ఊళ్ళలో అటువంటి వాళ్ళు ఎక్కువగా మీకు తారసపడి వుండవచ్చును. అందుచేత అందరినీ ఆక్షేపించడం కోరని పని మీరు మీ స్నేహితులతో నేను చూడకుండా నా గురించి వారు "బలేఅమ్మాయిని కొట్టావురా అమర్, బలే బావుంది" అంటుంటే, మీరు అమ్మాయి బాగు కంటే వాళ్ళ నాన్న ఆస్తి పరపతిరా. కోట్లకు అధికారి, మన స్టేట్ చీఫ్ మినిస్టర్ ప్రాణ స్నేహితుడు. ఇంక ఎందరికో పార్లమెంటు మెంబర్లకు ఫ్రెండ్. నాకు అయ్యేయస్ సీటు రావాలనుకుంటున్నాను. తరువాత మన లైఫ్ చూడు దని గురించే ఈ ప్రేమలు గట్రా అంటూ. అప్పుడు మీ నిజస్వరూపం పూర్తిగా అర్థమయింది నాకు. నాన్నగారు అమర్ ఎటువంటి వాడమ్మా అని సుందరరామయ్యగారి మాటలవల్ల నన్ను ప్రశ్నిం



సామెతల కథలు

జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం

సాధారణంగా ఆయుర్వేదవైద్యుడు మందు యిచ్చే ముందు "వైద్యం నారాయణః హరి" అంటాడు. అంటే వైద్యం దేవునితో సమానమని అర్థం. మందు ఇచ్చిన వెంటనే "జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం" అంటాడు. అంటే అతడి ఉద్దేశ్యం యిచ్చిన మందు జీర్ణించి, వ్యాధి నిర్మూలనం కావాలని, అది అతడి కోరిక. ఈ సామెత వెనుక నున్న కథ వాతాపి గాథ. అంతేగాని వాత వ్యాధిని గురించి మాత్రం మట్టుకుగాదు.

వాతాపి ఒక రాక్షసుడు. అతడి సోదరుడు ఇల్వలుడు. వారి నగరం మణిమతి పురం. సింహికా విప్రచిత్తుల కుమారులు. ఇల్వలుడొకసారి, సకల కామసిద్ధికరమైన ఒక మంత్రము నుపదేశింపమని ఒక బ్రాహ్మణుని అడిగాడు. ఆ బ్రాహ్మణుడు, మంత్రము రాక్షసునకు ఉపదేశించటానికి నిరాకరించాడు. అప్పటి నుండి ఇల్వలునకు బ్రాహ్మణులంటే పట్టరాని కోపం. వాళ్ళను నాశనం చేయాలని పట్టుపట్టాడు. వాతాపి సహాయంతో వాళ్ళను నాశనం చేయటానికి పూనుకున్నాడు.

వాతాపి కామరూపుడు. ఏ ఆకారమునైనను పొందగలడు. ఇల్వలుడు, బ్రాహ్మణులను భోజనమునకుపిలిచి వాతాపిని మేకగా చేసి. దాన్ని కోసి వండి, బ్రాహ్మణులకు వడ్డించును. వాళ్ళు భోంచేయగానే, వాతాపిని పేరు పెట్టి రమ్మని పిల్వగా, అతడు, ఆ బ్రాహ్మణుని పొట్టను చీల్చుకుని బయటకు వచ్చును. అలావారు, ప్రతి దినమూ బ్రాహ్మణులను చంపుచుండెడువారు. ఈ రహస్యము బ్రాహ్మణులకు తెల్సింది. వారందరూ కల్సి ఆలోచించుకుని వెళ్ళి, యీ విషయాన్ని అగస్త్యునకు చెప్పి బ్రాహ్మణులను ఏలాగైనా కాపాడమని మొరెట్టుకున్నారు. అగస్త్యుడు వారికి ధైర్యంచెప్పి పంపాడు.

ఒకనాడు అగస్త్యుడు, ఇల్వలునియింటికి భోజనానికెళ్ళాడు. ఇల్వలుడు మామూలుగానే, వాతాపిని వండి, అగస్త్యునకు వడ్డించాడు. అగస్త్యుడు ఏమీ ఎరుగనట్లుగా మామూలుగానే భోజనం చేసాడు. ఇల్వలుని కుత్రమును తెల్సిన అగస్త్యుడు, భోజనం పూర్తయిన వెంటనే ఇల్వలుని కన్నా ముందుగా "జీర్ణం-జీర్ణం-వాతాపి జీర్ణం" అన్నాడు. వాతాపి జీర్ణమయ్యాడు. ఇది తెలియని ఇల్వలుడు, అగస్త్యుని అంతమొందిస్తున్నానన్న సంతోషంతో వాతాపిని పిల్చాడు. వాతాపి రాలేదు ఇల్వలుడు జరిగినది అంతా గ్రహించాడు ఏమీ ఎరగనట్లుగా నటించి, అగస్త్యునకు సకల మర్యాదలూ చేసి పంపాడు.

పద్మావతీ గంగాధర్.

ప్రదీప నిర్ణయం

చారు నాన్నగారి మాటలలోని భావం నాకు అర్థమయింది. కొన్నాళ్ళు ఆగాలి నాన్నా అని నేను నాన్నగారికి కొన్ని సంగతులు రహస్యంగా చెప్పాను. ఆయన సరేనన్నారు. ఇంతకు నా చరిత్ర మీకు మొదట నుంచి తెలియదు. నాన్నగారు హిందూ మతస్థులు సనాతన వేదనాదాలు వర్ధిల్లిన శిలమే సంపదయిగా భావిస్తూ నిష్ఠను ఇడిగే అతి సనాతుని యింట పుట్టారు. ఉన్నత వంశ సంజాతములు తెలుగుతల్లి ముద్దుల కొడుకు నాన్నగారు. ఉద్యోగాల రీత్యా భరత ఖండమంతా తిరుగుతూ భారత రాజధాని ఢిల్లీ చేరుకున్నారు అక్కడ కొంతమంది ఫ్రెండ్స్ బలవంతం వల్ల ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మిషనరీ మొత్తం తీసుకున్నారు. అప్పుడే ఆంగ్లో యిండియన్ మిస్ మేరీ పాల్ను ఆవిడ దీక్ష ఆశయాలకై సంస్కారం గల ఆవిడ వ్యక్తిత్వానికి వరవశించి ఆవిడను పెళ్ళి చేసుకున్నారు. అలా రెండు ఉత్తమ విజ్ఞానాల సంస్కారాల ఉన్నత కలయికే ప్రదీప జన్మరహస్యం. నాకు జన్మనిచ్చిన తల్లి కొద్దిరోజులకే అసువుల బాసింది అప్పటికే నాన్నగారు ఉద్యోగము వదలి బిజినెస్ చేస్తూ స్థిర పడ్డారు. కాని నాన్నగారికి తన తెలుగు రాజధాని హైదరాబాదులో ఉండాలనే ప్రబల కాంక్షవల్ల, ఇక్కడ భవనాన్ని నిర్మించి ఇక్కడ వున్న మా పిన్నికి నా సంరక్షణ బాధ్యత ఒప్పగించి, ఆయన ఢిల్లీ వెళ్ళి వస్తుంటారు. మీకు యింతవరకు మన స్నేహం కలిశాక నాన్నగారిని చూడలేదు. మరి ఆయన యిక్కడ లేకపోవటం వల్ల. సుందర్రామయ్యగారి అనుమతిపొంది ఆయన చేతి లెటరు తెచ్చుకుని మీచేత కాళ్ళు చేతుల పట్టుకొని తన పాద రక్షణకి తన బిడ్డకి ఒక మార్గం చూపమని అడిగిన ఆ డేవిడ్ ఎవరో తెలుసా? ఆయనకి పేదతనం లేదు. ఆర్థిక బాధ లేదు. మనస్సు నిప్పుడూ నిర్మల చిత్తంతో ప్రవహించే గంగానది లాంటిది ఆయన హృదయం. ఆయనకి ఉన్నది తన ప్రాణ సమానమైన కూతురు ప్రదీప. ఇప్పటికైనా అర్థమైందనకుంటాను. ఆయన ఎవరు? నా తండ్రి డేవిడ్ నా నిర్ణయం మీకు అర్థమైందను కుంటాను. నా పెళ్ళి అంటేనే నాకు రోత పుట్టింది. ఈ విశాల విశ్వంలో నేను ఒంటరిగానే జీవించగలనన్న ధైర్యం నాకు ఉన్నది. సర్వ మానవకోటిని నా పాపలుగా చూసుకొని, నా ఆస్తిని దీనజనులకై వెచ్చిస్తాను. నా తల్లిదండ్రులు నాకు పెట్టిన నామాన్ని సార్థకం చేసుకుంటాను. అంతగా నా ఆదర్శజీవితానికి నాకు తోడుగా నిలవాలనిపిస్తే, ప్రపంచ ప్రసిద్ధి పొందిన మా మిషనరీ సంస్థలు ఉండనే ఉన్నాయి – వుంటాను. మిస్టర్ ఆనంద్ మీకు బాధ కలిగించితే క్షమించమని ప్రార్థిస్తున్నాను.

సెలవు

గుడ్ బై

ప్రదీప.

బొమ్మల మహాభారతం — కౌరవుల ఘోష యాత్ర — మండపాక సీతారామాంజనేయుల

(గత సంచిక తరువాయి)



సీరియల్

ఇది ఒక పాంథశాల

శ్యామల

"రీనా, అప్పుడే మీ యింటికి వెళ్ళకు. ముగ్గురం కలిసి మా యింటికి వెళ్దాం, డ్రింక్స్ ఇస్తాను. కాస్సేపు కబుర్లాడాక నిన్ను దింపేస్తాను 'ఛీర్స్' చెప్పుకొని క్రొత్త స్నేహాన్ని దృఢం చేసుకోవద్దూ ?" అన్నాడు రాల్ఫ్

ముగ్గురూ మరో మైలు నడిచి రాల్ఫ్ యింటికి చేరుకున్నారు

ఆ యింట్లో అతనొక్కడే ఉంటున్నాడు ముందు గది అతని స్టూడియో. ఈజెల్, బ్రష్‌లు, పెయింట్స్, కాన్వాస్‌లు వగైరాలతో గందరగోళంగా ఉంది "ప్లీజ్, ఏమీ అనుకోకండి" అంటూ ఓ కుర్చీ మీదనున్న సామాను క్రింద పడేసి విజయ్‌కి చోటు చేశాడు రాల్ఫ్ రీనా ఓ సోఫా ఖాళీ చేసి కూర్చుంది

రాల్ఫ్ లోనికి వెళ్ళి వైన్ బాటిల్, గ్లాసులు, సోడా తీసుకువచ్చాడు రీనా ప్రక్కనే సోఫాలో కూర్చొని డ్రింక్స్ గ్లాసుల్లో పోస్తుంటే

"అలవాటు లేదు వద్దు" అన్నాడు విజయ్

"నాకూ వద్దు రాల్ఫ్, రాత్రిళ్ళు తీసుకుంటే ఎందుకో హాయిగా అనిపించదు" అంది రీనా.

"కంపెనీ లేకుండా త్రాగటం నాకూ నచ్చదు" అని లోపలికి వెళ్ళి 'ఆరెంజ్ జూస్' తీసుకువచ్చాడు ముగ్గురూ తీసుకున్నారు.

"ఇందాక పునర్జన్మ గురించి రాల్ఫ్ అడిగాడు మీకు తెలిసినదంతా చెప్పండి" అంది రీనా

"హిందూ మతం గురించి మీకేమయినా తెలుసునా ?" అడిగాడు విజయ్.

"ఏదో కొద్దిగా" అన్నది రీనా.

"మా మతం ప్రకారం ఈ విశ్వానికి మొదలు, చివర అనేవి లేవు ఈ సమయాన దేవుడు సృష్టి చేశాడని, ఈ సమయానికి అంతం అవుతుందని, అసలు లేదు సృష్టినుండి స్థితికి, స్థితినుండి లయకు, తిరిగి లయనుండి సృష్టికి నిరంతరం ప్రవహిస్తూ ఉండేదే జీవనస్రవంతి"

"ఇలా నిరంతరంగా ప్రవహిస్తూ ఉండటం దేనికో ? దీని వెనక ఉన్న ఉద్దేశమేమిటో ?" అడిగాడు రాల్ఫ్

"పరబ్రహ్మ స్వరూపమే అది ఇదంతా భగవంతుని లీల అంటాము మేము మానవుని మేధకు అర్థం చేసుకొనే శక్తి లేదనికాదు.. కాని జ్ఞాన, కర్మ భక్తి మార్గాలలో ఎంతో శ్రమిస్తే కాని సాధ్యంకాదు అర్థం చేసుకోవటం ఈ ప్రపంచం ఓ నాటకరంగం అనుకోండి... మనమంతా పాత్రధారులం .. మనని ఆడించే

(గత సంచిక తరువాయి)

జగన్నాటక సూత్రధారి వేరొకడు. అన్ని పాత్రలూ నాటకానికి ముఖ్యమే ఏ పాత్ర ఎవరికి ఎందుకు ఇస్తున్నారనేది మనకు తెలియదు గత జన్మ అనుభవాల పైన ఆధారపడి ఉంటుంది అది మనం క్రితం జన్మలో చేసుకున్న పాప పుణ్యాల ఫలితమే ఈ జన్మలోని అనుభవాలు"

"ఈ విధంగా నమ్మటంవలన నిత్య జీవితంలో ఏదయినా ప్రభావం ఉంటుందా ?" అంది రీనా

"ఎందుకు ఉండదు ? ప్రపంచంలో ఎందుకు ఇన్ని కష్టాలు ఉన్నాయి అని చింతించే మానవుడికి కర్మ సిద్ధాంతం ఉపశమనం ఇస్తుంది ఇదంతా పూర్వజన్మ కర్మ ఫలితం అనుకుంటే, ఈ జన్మలో నయినా సరయిన మార్గాన్ని నడుద్దామనే జ్ఞానం కలుగుతుంది కష్టాలను భరించగలిగే శక్తి వస్తుంది 'అన్యాయంగా నేను ఇన్ని బాధలకు గురి అవుతున్నానే' అని నిస్పృహ కలగదు .తోటి మనిషి బాధపడితే సానుభూతి కలుగుతుందే కాని పరిహాస్యం అనిపించదు, అలాగే ప్రక్కవాడు సుఖపడితే 'క్రితం జన్మలో పుణ్యం చేసుకున్నాడు' అని సంతోషిస్తాం కాని, అసూయ పడం !

కర్మ సిద్ధాంతాన్ని పూర్తిగా విశ్వసిస్తే ఇదీ ఫలితం . . పునర్జన్మ ఉన్నదని నమ్మితే ఇంత మంచి ఉంది కాని పూర్తిగా నమ్మటమునేదీ,

జరిగిన కథ - 7 : అక్క నిర్మల, బావ రవిల సంరక్షణలో ఉంటున్న సంధ్యకు 'అట్టావా'లో ఉద్యోగం రాగా విజయ్‌కి తనకు జరిగిన వివాహ పూర్వాపరాలు గుర్తుకువస్తాయి నిర్మలను చూడటానికి వచ్చినపుడే మనసులు కలిసి రిజిస్టరు మేరేజి చేసుకున్న విజయ్, సంధ్యల జీవితం సాఫీగా సాగుతుండగా, విజయ్ మిలటరీలో ఉద్యోగానికి లోగడే దరఖాస్తు చేసాడని తెలుసుకొని విస్తుపోతుంది సంధ్య. విజయ్ స్నేహితుడు రవితో నిర్మలకు పరిచయమౌతుంది విజయ్‌కి ఎయిర్ ఫోర్స్‌లో ఇంటర్‌వ్యూకి వెళ్ళి తిరిగివచ్చిన తరువాత, జాబ్ వస్తే చేరటానికి సంధ్య తన సంతోషాన్ని వ్యక్తపరుస్తుంది. విజయ్, సంధ్యలు కూతురుకు రాధా అని పేరు పెట్టుకుంటారు తను ప్రేమించిన మీనా ముఖం మశూచికంవల్ల వికృతంగా మారటంతో సునీల్ సంధ్య సలహా తీసుకుంటాడు. 'ఆమ్‌స్టర్ డామ్' నగరంలో ట్రైనింగ్‌కు వెళ్ళిన విజయ్‌కి రీనాతో ఆమె ప్రియుడు రాల్ఫ్‌తో పరిచయమవుతుంది

ఆ నమ్మకాన్ని చేతలలో పూర్తిగా వినియోగించటం అంత తేలిక కాదు !

శరీరానికి మరణం ఉంది కాని, ఆత్మకు మరణం లేదు. మనం చేసుకున్న కర్మనుబట్టి రకరకాల జీవులుగా జన్మిస్తూ, కర్మ పరిపక్వ మొందిన నాడు పరమాత్మలో ఐక్యమవుతుంది..."

విజయ్ చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు రీనా, రాల్ఫ్. చాలా సేపటికి, హోటల్ రూమ్‌లో ప్రక్కమీద వాలగానే నిద్ర పట్టేసింది విజయ్‌కి.

* * *

మర్నాడు ఉదయమే తన పేపర్స్ తీసుకుని వెళ్ళవలసిన కంపెనీకి వెళ్ళాడు విజయ్. అక్కడా అతనికి స్నేహ పూర్వకమైన స్వాగతం లభించింది. తను చేయవలసిన, నేర్చుకోవలసిన పని గురించి చర్చిస్తూ గడిపాడు చాలాసేపు. తర్వాత అసలు పని మొదలయింది. పని ఉత్సాహంగానే ఉంది. అక్కడే క్యాంటీన్‌లో లంచ్ తీసుకున్నాడు. తన పైన నమ్మకం ఉంచి ఈ ట్రెయినింగ్‌కి తనను సెలక్ట్ చేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి పని చేయవలసిన బాధ్యత తన పైన ఉన్నదని అతనికి తెలుసు

సాయంత్రం బస్‌లో హోటల్‌కి తిరిగి వచ్చాడు డ్రెస్ మార్చుకొని న్యూస్ పేపర్ చూస్తూ కూర్చుంటే, మనసు పేపర్‌పైన నిలవ లేదు. ఆరు గంటలకు హోటల్ లాబీలో కలుసుకోమన్న సుందరి గుర్తు రాసాగింది ఆమెను కలుసుకోరాదని నిన్ననే నిర్ణయానికి వచ్చాడు. కాని ఆ నిర్ణయం సరయినదేనా అనే ఆలోచనలో పడ్డాడిప్పుడు

'డామిట్ ! ఏమిటీ అర్థంలేని వేదన ?' అనుకుంటూ లేచి నిల్చున్నాడు. ఈ జీవితంలో ఎందరో పరిచయమవుతూ ఉంటారు కొందరితో పరిచయం ముందుకి సాగదు. మరి కొందరితో స్నేహంలోకి దిగుతుంది ఇంకా కొందరితో ఆ స్నేహం పటిష్ఠమవుతుంది అంతేకాని, పరిచయం చేసుకోవటంలోనే తప్పేముంది ? ఒక వ్యక్తి పట్ల ఆకర్షితుడవటం తప్పా ? ఆ వ్యక్తితో పరిచయం చేసుకోవాలనుకోవటం తప్పా ? ఆ పరిచయం స్నేహంలోకి దిగటం మాత్రం తప్పా ? ఆ వ్యక్తి స్త్రీ అవటం ఏదయినా అపరాధమా ? ఎందుకిలా నీడను చూసి భయపడటం ? వెళ్ళి కలుసుకుంటాను — అనుకొని ముఖం కడుక్కొని వచ్చి తల దువ్వుకున్నాడు.

కాని అంతరాంతరాల్లో అతనికీ తెలుసు, తనలో ఆమె రేకెత్తించినది శారీరిక వాంఛ అని అందుకే తప్పు చేస్తున్న ఈ భావన !

ఆలోచనలు తెమలకముందే, గడియారంలో టైము ఆరయింది గది తలుపులు వేసి, మెట్లు దిగి లాబీలోనికి వెళ్ళాడు —

వచ్చే పోయే జనంతో అక్కడ సందడిగా ఉంది. అతని కళ్ళు నాలుగు వైపులా గాలించాయి ఆమె కోసం. ఆమె అగుపడలేదు నిరాశ అనిపించింది వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు.

ఐదు ... పది . . నిమిషాలు గడుస్తున్నాయి. విజయ్‌కి విసుగ్గా ఉంది ఆత్రుతగా ఉండ

కంగారుగా ఉంది. ఆమె రాకపోతేనే మంచిదేమో! ఈ సమస్య ఇక్కడితో తెమిలిపోతుంది, అనుకున్నాడు కొన్నిమార్లు. ఆమెను చూడాలి, మాట్లాడాలి, పరిచయం ముందుకి సాగాలి, అనుకున్నాడు కొన్నిమార్లు. ఇంకా రాలేదేమని విసుక్కున్నాడు కొన్నిమార్లు. అసలు రాదేమోనని నిరాశ చెందాడు మరి కొన్నిమార్లు.

గంటపైగా గడిచింది. రూమ్‌లో కూర్చొని ఆఫీసు పనయినా చేసుకోలేదు. అట్లా బయటకు వెళ్ళి ఊరయినా చూడలేదు. ఈ కూర్చోవటం ఏమిటి? లేచి వచ్చేస్తుంటే ఎదురు పడింది. ఆమె.

క్రీమ్ కలర్ స్కర్ట్, బ్లౌజ్ వేసుకొని పాల మీగడ తీయదనాన్ని గుర్తు తెస్తున్నది. చటుక్కున ఆగిపోయాడు.

"సారీ, నేను ముందుగా రాలేకపోయాను" అంది ఇంగ్లీష్‌లో. ఆమె ఇంగ్లీష్‌లో కాస్త తప్పులు ఉన్నా, బాగానే అర్థమవుతున్నది

ఆమె స్వరంలో అదొక మాదిరి హుందాతనం ఉంది. ఆమె నడకలోనూ అంతే.

బయటకు నడిచారు ఇద్దరూ

"ఇక్కడికో మైలు దూరాన నది వద్ద 'ఓపెన్ ఎయిర్ రెస్టారెంట్స్' ఉన్నాయి. అక్కడికి వెళ్ళ వచ్చును" అంది ఆమె

"ష్యూర్" అంటూ టాక్సీ పిలిచాడు విజయ్. డోర్ తెరిచి పట్టుకొని, ఆమె ఎక్కాక, తనూ ఎక్కి ప్రక్కనే కూర్చున్నాడు డచ్ భాషలో ఏదో చెప్పింది ఆమె డ్రైవర్‌తో. టాక్సీ కదిలింది.

విజయ్‌కి ఏదో ఉద్వేగంగా, కంగారుగా ఉంది ఆమె మాత్రం కూల్‌గా, నింపాదిగా, కూర్చొని ఉంది.

నదీ తీరాన రంగు రంగుల గొడుగు క్రింద కుర్చీలలో కూర్చున్నారు వాళ్ళిద్దరూ, బీర్ చెప్పరిస్తూ. వేసవిలో పాశ్చాత్యులు ఎక్కువగా బీర్ యిష్టపడ్తారు.

బేరర్ వచ్చి గ్లాసులు తీసుకు వెళ్ళేవరకు వాళ్ళిద్దరూ ఒక్కమాటయినా మాట్లాడుకోలేదు. తర్వాత ఆమె సిగరెట్లు తీసి ఒకటి అతనికి యిచ్చి మరొకటి తను వెలిగించుకుంది.

స్త్రీలు డ్రింక్స్ తీసుకోవటం, స్మోక్ చేయటం సన్నిహితంగా చూడటం అతనికి అదే మొదటి సారి. కాస్త వింతగా ఉన్నమాట నిజమే. కాని తనూ డ్రింక్ తీసుకున్నాడు. సిగరెట్ కాల్చాడు... తను చేసిన పనులే ఆమె చేసినపుడు తప్పు పట్టటం సరికాదు, అనిపించింది.

"నన్ను కలుసుకోవాలనుకున్నారు - ఎందుకు?" మృదువుగా ప్రశ్నించింది

"నా పేరు విజయ్. ఆఫీసు పనుల మీద ఇండియానించి వచ్చాను ... నిన్న లాబీలో మొదటి సారిగా మిమ్మల్ని చూశాను. ఎందుకో పరిచయం చేసుకోవాలనిపించింది..."

ఆమె చిన్నగా నవ్వింది. ఆ నవ్వు పెదిమల విడి కూడా బయటకు రాలేదు. కాని సమ్మోహనంగా ఉంది

బరువైన కనురెప్పలు ఎత్తి సూటిగా చూసింది అతని వైపు.

"నన్ను 'సిల్వియా' అని పిలవండి. నిన్న లాబీలో నాతోపాటు జాక్సన్‌ని చూశారు కదూ - ప్రస్తుతం అతను నన్ను 'మెయింటెయిన్' చేస్తున్నాడు!"

తను ఎవరి సాంగత్యం కోరుకున్నాడో అర్థమయింది విజయ్‌కి అయినా ఎందుకో బాధ అనిపించలేదు. ఆమె వేశ్య! అయితేనేం? పర స్త్రీని కోరుకున్న తను మాత్రం ఎక్కువ ఎలా అయినాడు?!

"జాక్సన్ నన్ను ఉంచుకున్నంత కాలం నేను మరొకరితో వెళ్ళకూడదు అతను చాలామంచి వాడు. నేనంటే ఎంతో అభిమానం అతన్ని ఇట్లా మోసం చేయటం నాకిష్టం లేదు. కాని 'పరిచయం చేసుకుందాం, రమ్మ'ని అనేసరికి కాదనలేక పోయాను ఎందుకో నాకే తెలీదు"

ఆ స్వరం వింటూ, ఆ తేనె రంగు కళ్ళలోని మధువు గ్రోలుతూ, ఎంత కాలమయినా గడిపేయ వచ్చుననిపించింది విజయ్‌కి మెల్లిగా చేయిచాపి టేబుల్ పైనున్న ఆమె చేతిపైన ఉంచాడు తెల్లని చేయిపైన నల్లని చేయి — ఆమె తనచేతిని వెనక్కి తీసుకోలేదు.

"నీవు ఆడవాళ్ళను చూసి వెంటబడే రకంగా అనిపించటంలేదు. బహుశా భార్యా పిల్లలు ఉండి ఉంటారు ఈ ఆకర్షణ ఎందుకు కలిగిందో నీకూ అర్థమవటం లేదేమో!?"

తన మనసు చదువుతున్నట్లే చెపుతున్నది ఆమె

"ఈ మనసుంది చూడు విజయ్, అది మన చెప్పుచేతల్లో ఉండదు. మనిషి చంద్రమండలంలో కూడా కాలు పెట్టాడు. కాని 'నేను జయించలేనిది ఏముంది' అనుకుంటాడు కాని మనసుని జయించటం మాత్రం అసాధ్యం - !"



ఆమె మాట్లాడుతుంటే అతనికి పూలవాన కురుస్తున్నట్లు ఉంది. ఒక్కొక్క మాట పూవు లాగా అతన్ని మెత్తగా తగులు తున్నది.

"మనసుని జయించటం కష్టమే కాని, అసాధ్యం కాదని అంటుంది మా మతం" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"నేను జయించలేకపోయాను కదా! నీవూ

జయించలేకపోయావు. అందువలననే మనమిద్దరం ఇక్కడున్నాం, అవునా ?" మృదువుగా అడిగింది.

ఈమె అందమైనది తెలివయినది. ఎందుకు వేశ్యా జీవితాన్ని ఎన్నుకున్నదో ! ?

"సిల్వియా –" ఆ పేరు కూడా అతనికి మధురంగానే తోచింది. "మనిద్దరికీమధ్య ఎంటుకో కాని ఆకర్షణ కలిగింది. దానిని సహజ సిద్ధమైనదిగా భావిద్దాం. 'ఆకర్షణా ప్రవంతి ఎటు ప్రవహిస్తే అటే పోనీ ! సహజ సిద్ధంగా పెరుగు తున్న దాన్ని ఆపాలని యత్నించటం దేనికి ?' అనిపిస్తుంది ఒక్కోసారి ..."

" 'కాని మనం మానవులంకదా, జంతువులం



కాదు, నిగ్రహం ఉండాలి', అని కూడా అనిపిస్తుంది ఒక్కోసారి అంతేనా ?'' పూర్తి చేసింది సిల్వియా

''ఇన్ని తెలిసినదానివి ఎందుకు వేశ్యాజీవితాన్ని ఎన్నుకున్నావు ? అది అగౌరవంగా తోచలేదా ?'' అడిగాడు

ఆమె కాస్సేపు మాట్లాడలేదు. కోపగించుకున్నదేమోనని భయపడ్డాడు విజయ్.

టేబుల్ పైన తన చేతిలో ఉన్న అతని చేతిని మెల్లిగా పైకెత్తి పెదవులకు ఆనించుకుంది ఆమె వెచ్చని పెదవులు మండుతున్నట్టే తగిలాయి అతని చేతికి. శరీరమంతా ఏదో ఉద్వేగంతో జలదరించింది.

తను ఎరిగిన ఒకే ఒక్క స్త్రీ స్పర్శ — సంధ్య స్పర్శ — ఈ దేశానికి వచ్చే ముందు కన్నీటితో తనవైపు చూస్తూ, తన చేతుల్లో ఒదిగి పోయి, పెదవులపైన ఇచ్చిన నిండైన ముద్దు — జ్ఞప్తికి వచ్చింది. చటుక్కున లేచి నిల్చున్నాడు

''సిల్వియా, ఈ అఫైర్ ఇక్కడితో ఆపేద్దామా ? నీవన్నట్లు మనం మానవులం. జంతువులం కాదు'' అన్నాడు

''మనిషి ఉదాత్తత అంతా మాటల్లోనే కాని, చేతల్లో అతనూ ఓ జంతువేనని చాలా కాలం క్రితమే గ్రహించాను'' నవ్వుతూ అంది. ''అయినా మోసాలు, ద్వేషాలు ఎరిగిన మనిషికంటె పశువులే నయమేమో !''

''ఒకప్పుడు నేను ప్రేమ, మోహం అనేవి రెండు వేర్వేరు ఫీలింగ్స్ అనుకున్నాను. ప్రేమ పూజ్యనీయం, మోహం వర్జ్యనీయం అని భావించాను .. 'జిమ్'కి మనసిచ్చాను. అతన్ని అమితంగా ఆరాధించాను. అతన్ని పెళ్ళి చేసుకొని అతనికి తోడూ నీడా అయి, అతని సరసనే జీవితం గడపాలని కలలు కన్నాను అతనూ నన్నలాగే ఆరాధిస్తున్నానన్నాడు

అతన్ని చేసుకోవటం నా ఫామిలీకి యిష్టం లేదు. కాని అతని కోసం వాళ్ళందరినీ కాదన్నాను 'జిమ్‌కి నన్ను భార్యను చేయి స్వామీ, జీవితంలో ఎన్ను ఏ కోరికా కోరను' అని భగవంతుడిని ప్రార్థించాను అతను మెడికల్ స్టూడెంట్ కోర్సు పూర్తవగానే పెళ్ళి చేసుకోవాలనుకున్నాను ఆ సమయంలోనే మా దేశంలో 'కంపల్సరీ మిలటరీ సర్వీస్' పెట్టారు. ప్రతి యువకుడు తప్పని సరిగా రెండు సంవత్సరాలు సైన్యంలో పని చేయాలి మాకిద్దరికీ ఈ రూలు ఎంతో బాధ కలిగించింది. కాని చేయగలిగింది ఏమీలేదు. పెళ్ళికి తప్పనిసరిగా మరో రెండేళ్ళు ఆగవలసి వచ్చింది.

జిమ్ చదువు పూర్తయింది ఆర్మీలోకి వెళ్ళేందుకు కొన్ని రోజుల ముందు ఓ సారి పిక్నిక్ వెళ్ళాము మేమిద్దరం ఆ రోజు వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంది ఇద్దరం సముద్రంలో ఈతలు కొట్టాం చాలాసేపు తర్వాత మెత్తని ఇసుకలో పడుకున్నాం ఆ సమీపంలో ఎవరూలేరు. అప్పుడు . . జిమ్‌ని వయసు తొందర చేసింది .. నా వాడు అని నమ్ముకున్నాక ఇక నాకు సందేహం దేనికి ? కాదని నిరాశ పరచలేకపోయాను . ప్రియునితో మనసు, తనువు ఐక్యమైన ఆ తరుణంలో అనుభవించిన మధురిమ అంతకు ముందు కాని, తర్వాత కాని ఎన్నడూ చవి చూడ లేదు నేను —

'ప్రేమ అనేది తెలియకుండా జీవించేయటం కంటే, ప్రేమించి ఓటమి పొందటం మేలు' అన్నాడు కదూ టెన్నిసన్ ?

తర్వాత సైన్యంలో చేరాడు జిమ్. రెగ్యులర్‌గా ఉత్తరాలు రాసేవాడు మొదట్లో. క్రమంగా ఎప్పుడో ఒకటి రాయసాగాడు ఆ పైని పూర్తిగా ఆగిపోయాయి ... కారణం తెలియక ఆత్రుతగా ఎదురు చూస్తున్నాను నేను ... తర్వాత తెలిసింది, సైన్యంలోని ఒక ఉన్నతాధికారి కూతురిని పెళ్ళి చేసుకున్నాడని, తనూ ఇప్పుడు ఒక పెద్ద ఆఫీసరని !

ఆ క్షణానే నా జీవితంలో పెళ్ళి ప్రసక్తి అంతరించింది దుఃఖంలో ఉన్నా రోజులు గడవాలి కదా. అతని దారి అతను చూసుకుంటే, నేను మాత్రం కుమిలిపోతూ ఎందుకు గడపాలి ? నా చదువుతో నాకు వచ్చే జాబ్స్‌లో చాలా చిన్నవి,

మనిషి - మనిషి

మట్టిలో పుట్టి
మట్టిలో పెరిగి
మట్టిలోకి పోయేవాడు
మనిషి

మట్టిలో పుట్టి
మట్టిలో పెరిగి
మంచి మనసుతో
మనస్సుల్లోకి పోయేవాడు
మనిషి.

— డి. టి. రావ్

చాలీచాలని జీతాలవి. ఎలాగో శరీరానికి అనుభవం అయింది ... ఇంక ఎవరికోసం ఈ పవిత్రత ? అందుకే ఈ లైన్‌లోకి దిగాను డబ్బు సంపాదించుకుంటున్నాను, హాయిగా ఉంటున్నాను శరీరం మలినమయినా, నా మనసు స్వచ్ఛమైనదే విజయ్ ! ఎవరికీ ఎన్నడూ హాని చేయలేదు . చేయదలచుకోలేదు . . మనసు మలినమైన పెద్ద మనుష్యులు — జిమ్ వంటివాళ్ళు — ఎందరో ఈ ప్రపంచంలో ? '' ఆవేశంగా అంది సిల్వియా

ఆమె కథను విస్మయంగా విన్నాడు విజయ్ ఏమీ మాట్లాడలేకపోయాడు కాస్సేపు

తిరిగి సిల్వియా అంది, ''నీవంటే ఎందుకో ఒక అనిర్వచనీయమైన భావన కలిగింది అందువలనే మళ్ళీ అడుగుతున్నాను — నీకు మనస్ఫూర్తిగా రావాలనిపిస్తేనే నా వద్దకు రా ! నా వద్దకు రావటం వలన ఎవరినయినా మోసం చేస్తున్నట్లు తోస్తే, దూరం అవుదాము . నా కథంతా నీకు చెప్పాలనిపించింది నీవంటే ఏదో ఫీలింగ్ కలిగింది...దూరం అవటం కష్టమే! కాని గిల్టీ ఫీలింగ్స్ భరించటం ఇంకా కష్టం !'' ఆమె మాటలు వింటున్న కొద్దీ మరింత ఆకర్షితుడవుతున్నాడు విజయ్ బాహ్యరూపమే కాదు, సిల్వియా మనసు కూడా చాలా అందమైనది !

''నిజమే, సిల్వియా సంధ్యను నేను ప్రేమించి, ఏరి కోరి, పెద్దలను ఎదిరించి పెళ్ళి చేసుకున్నాను మా అనురాగ చిహ్నంగా ఓ చిన్న పాప ఉంది ఇప్పుడు నిన్ను చూసి ఆకర్షితుడవటంలో నా బాధ్యతలేదు, నిజమే. కాని సంధ్యను మోసం చేయకుండా ఉండటం నా చేతిలోనే ఉంది అవునా ? మనిద్దరం ఒకరినించి ఒకరు పారి పోవలసిన అవసరమేంలేదు స్నేహంగానే ఉందాము. సెక్స్ ప్రసక్తి లేకుండా స్త్రీ, పురుషుడు స్నేహం చేయటమనేది అసహజమేమీ కాదు. నాకు నిన్ననే పరిచయమయింది ఒక డచ్ గర్ల్‌తో. ఆమె ఎవరో కతనికి 'ఎంగేజ్' అయి ఉన్నది. ఒకరిపట్ల ఒకరు అభిమానం పెంచుకోవటానికి ఆ విషయం అడ్డు రాలేదు సరికదా, ఆమె ప్రియుడు కూడా నాకు ఫ్రెండ్ అయినాడు. అట్లాగే నా మిత్రులు సునీల్‌తో, రవితో నేను ఉన్నంత క్లోజ్‌గాను నా భార్య ఉంటుంది అటువంటి స్నేహమే మన యిద్దరి మధ్య ఎందుకు పెంచుకోకూడదు ? శారీరకంగానే కాక మనో వ్యభిచారం కూడా తప్పే సిల్వియా ! ''

''ప్రయత్నిద్దాం విజయ్'' లేచి నిల్చుంది సిల్వియా. జిమ్ నా జీవితంలోనించి వెళ్ళిపోయాక నన్ను ఇంతగా కదిలించింది నీవే నిన్న ఉదయం కూడా నీవెవరో నాకు తెలియదు — ఇప్పుడు మనసు విప్పి ఎవరితోను మాట్లాడనంత సన్నిహితంగా మాట్లాడుతున్నాను విచిత్రంగాలేదూ ?''

టాక్సీలో హోటల్ చేరుకున్నారు లాబీలో విడి పోయారు.

సంధ్యకి ప్రతిరోజూ లెటర్ రాస్తానని ప్రామిస్ చేశాడు విజయ్ ఆ రాత్రి రాసిన జాబులో రీనా, రాల్ఫ్‌లతో పరిచయం గురించి రాశాడు కాని సిల్వియా గురించి రాయలేదు. సంధ్య సరిగా అర్థం చేసుకుంటుందో, లేదోనని సందేహం కలిగింది

* * *

విజయ్‌కి రోజులు ఉత్సాహంగా గడుస్తున్నాయి ట్రెయినింగ్ వర్క్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది రీనా, రాల్ఫ్‌ల సహచర్యం సరదాగా ఉంటోంది వాళ్ళతో కలిసి ఆమ్‌స్టర్ డామ్‌లో ఆర్ట్ మ్యూజియమ్స్, గార్డెన్స్ చూశాడు సిల్వియాని తరచు కాకపోయినా, అప్పుడప్పుడు కలుసుకుంటున్నాడు ఇప్పుడు అతనికి ఆమె పట్ల ఎటువంటి కోరికా కలగటంలేదు. ఆమె వ్యక్తిత్వాన్ని గౌరవించి, స్నేహితురాలిగా అభిమానించటం నేర్చుకున్నాడు ఆమెను కలుసుకున్నపుడల్లా టాక్సీలో నదీతీరానికి వెళ్ళటం, బీర్ కాని, కాఫీ కాని తీసుకొని, కబుర్లు చెప్పుకొని రావటం ఎప్పుడూ ఇదే కార్యక్రమం ఒకటి, రెండుసార్లు బోట్ షికారుకి కాని, వాకింగ్‌కి కాని వెళ్ళామన్నాడు విజయ్

''మసకచీకట్లలో కూర్చొని, దిగంతాలలోకి చూస్తూ మనసువిప్పి మాట్లాడుకోవటం నాకు యిష్టం విజయ్ !'' అంది సిల్వియా

''నా భార్య పేరు 'సంధ్య' అంటే ఏమిటో

తెలుసా? మనకచీకట్లు క్రమ్మే సమయం.''

''హౌ లవ్లీ! నీ భార్య గురించి యింకా చెప్పు. అందంగా వుంటుందా?''

''అందంగానే వుంటుంది కాని, చూడగానే ఆకట్టుకొనే అద్భుత సౌందర్యం మాత్రం కాదు నెమ్మదిగా వుంటుంది. మృదువుగా మాట్లాడుతుంది. ఆమె కంపెనీలో, నింపాదిగా పారే నదీజలాల తీయదనం, చల్లదనం గుర్తు వస్తాయి...చీకట్లు తరిమివేయటానికి ప్రయత్నించే గోరంతదీపం ఆమె...''

''నేను—?''

''నీవు జిగేల్‌మనిపించే కాంతివి. సూటిగా కళ్ళు నిలిపి చూడనివ్వని లైటువి. చలిలో వెచ్చదనాన్ని యిచ్చే నిప్పు సంధ్య అయితే, ముట్టుకుంటే కాల్చివేసే నిప్పువి నీవు. నిజానికి లోతుగా చూస్తే ఇద్దరూ ఒకలాంటివారే అందుకే ఇద్దరూ నన్ను ఆకర్షించారు. తను ఇచ్చేది హాయి నీవు ఇచ్చేది వేడి...''

''నిన్ను పొందిన లక్కీ గర్ల్ సంధ్య! జిమ్ మోసంవలన అతన్ని కోల్పోయాను. నీ మంచితనం వలన నిన్ను పోగొట్టుకుంటున్నాను.'' చటుక్కున ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

''సిల్వియా!'' బాధగా పిలిచాడు విజయ్

''ఐయామ్ సిల్లీ'' సిగ్గుపడినట్లు నవ్వి కళ్ళు తుడిచేసుకొని ఇంక వెళ్దాం అంటూ సంభాషణ త్రుంచేసింది.

* * *

విజయ్ ట్రెయినింగ్ ఇంకొక నాలుగురోజుల్లో పూర్తవుతుంది.

కంపెనీలోని డచ్ సహోద్యోగి విల్స్ విజయ్‌కి, మరొక ఇండియన్ మధుకర్ కి ఆ సాయంత్రం కార్లో లిఫ్ట్ యిచ్చాడు

ఆ కారుకి అప్పుడు ఆక్సిడెంటు అయింది రోడ్డు క్రాస్ చేస్తున్న చిన్న పిల్లవాడిని తప్పించబోవటంతో వెనకగా వస్తున్న ట్రక్‌కి గుద్దుకుంది కారు బాక్ సీట్‌లో ఉన్న మధుకర్ స్వల్పమైన గాయాలతో బయట పడ్డాడు. కాని విజయ్‌కి, విల్స్‌కి ప్రమాదకరంగా ఉంది పరిస్థితి. పరిస్థితి మెరుగవగానే హాస్పిటల్ నించి డిస్చార్జి చేశారు విజయ్‌ని రాల్ఫ్ తీసుకువెళ్ళాడు తన యింటికి, 'ప్రమాదం దాటిందన్న మాటేకాని, ఒక్కడే ఉండగలిగిన పరిస్థితి కాదు' అంటూ.

విజయ్‌కి స్పృహ వచ్చింది, ప్రమాదం దాటిందన్నారు కాని అంతలోనే తెలివిలేని స్థితిలోకి జారుకుంటున్నాడు. తను ఎక్కడున్నదీ, ఏమిటీ సరిగా గుర్తించటం లేదు. ఇరవై నాలుగు గంటలు ఎవరో ఒకరు దగ్గరుండి కనిపెట్టుకొని వలసి వస్తున్నది నర్స్‌ని పెట్టుకొనే ఆర్థిక స్తోమతులేదు. రాల్ఫ్‌కి బొమ్మలు గీయవలసిన కాంట్రాక్ట్స్ చాలా ఉన్నాయి రీనాకి హోటల్‌లో ఉద్యోగం ఉంది. వాళ్ళకి ఆట్టే టైము లేదు రాల్ఫ్ తన బెడ్ విజయ్‌కి యిచ్చి, తను స్టూడియో రూమ్‌లోనే పడుకోసాగాడు. రోజుకో మారు డాక్టరు వచ్చి చూసివెళ్ళే ఏర్పాటు చేశాడు. అంతకుమించి సాయపడేందుకు అతనికి టైమ్ లేదు

ఇది ఒక పాంథశాల

ఆ సమయంలో రీనాతో కలిసి రాల్ఫ్ ఇంటికి వచ్చింది సిల్వియా. విజయ్ తనకు ఆప్తమిత్రుడని చెప్పింది. తనకు రోజంతా ఖాళీయేనని, విజయ్‌ని చూసుకుంటానని అంది. పర్స్ నిండా డబ్బు తీసుకొని మరీ వచ్చింది.

రాల్ఫ్, రీనా చాలా సంతోషించారు. కొద్దిగా ఫర్నిచర్ కొనుక్కువచ్చాడు రాల్ఫ్. వీలయినప్పుడల్లా నర్సింగ్‌లో సిల్వియాకి సాయం చేస్తూ రీనా కూడా అక్కడే వుండసాగింది

విజయ్‌కి స్పృహ వస్తూ, పోతూవున్నది గాయాల బాధ తెలియకుండావుండాలని ఎక్కువగా నిద్రమందులు ఇస్తున్నారు. మెలకువవున్న కాస్సేపు విపరీతంగా బాధపడుతున్నాడు. మైకంలో వున్న స్థితికీ, మెలకువగా వున్న స్థితికీ అతనికి ఆట్టే తేడా తెలియటంలేదు.

''సంధ్యా! సంధ్యా!''

''సంధ్య ఇక్కడలేదు విజయ్! నేను సిల్వియాని''

జీవనగీత

నీవున్న వాతావరణాన్ని
నిత్యసుందరంగా మలచుకో
అందులోంచే
ఆనందాన్ని చేదుకో
ఎండమావుల్ని చూచి
ఎంత పరుగెత్తినా
నీ దాహం తీరదు
నేస్తం!
ఆ మాయలేడి
అందంగా వంచిస్తో—పిలుస్తో
పరుగెత్తుతూనే వుంటుంది
బ్రతుకు దారిపొడుగునా
తస్మాత్ జాగ్రత్త!

తిరునగరి

కష్టపడి కళ్ళు తెరిచి చూశాడు అతను గులాబీరంగు ఫ్రాక్‌లో, మెత్తగా గులాబీలాగా, సిల్వియా—ఎవరు? సంధ్యే ఈ డ్రెస్‌లో వచ్చింది!

''దాహం'' మంచినీళ్ళు కావాలన్నట్లు సైగ చేశాడు

స్పూన్‌తో నోట్లో నీళ్ళు పోసింది 'చాల'న్నట్లు చేయి ఎత్తబోయాడు

''అబ్బా!'' అంటూ బాధగా చేయి వాల్చేశాడు

* * *

''విజయ్...'' చీకట్లో ఎవరో పిలుస్తున్నారు. మృదువుగా, ఆప్యాయంగా ఉంది ఆ స్వరం.

''ఒకసారి నోరు తెరు ఈ బిళ్ళ వేసుకో''

చిన్నగా నోరు తెరిచాడు. చేదుగా తగిలింది మందు బలవంతంగా మింగాడు.

ఆ చేదుకి పూర్తిగా మెలకువ వచ్చింది ఎవరిదో చల్లని చేయి తన నుదుటి పైన ఉంది ఆ స్పర్శ హాయిగా అనిపిస్తున్నది. కళ్ళు తెరిచాడు పచ్చగా ఉన్న చేయి — సన్నని పొడుగాటి వేళ్ళు - ఎవరీ దేవత!?

మందు ప్రభావం వలన కాబోలు, అంతలోనే కళ్ళు మూసుకు పోయాయి

* * *

విపరీతమైన నెప్పి కాళ్ళలో లేవాలనిపిస్తోంది. కాని కాళ్ళు కదిలించలేక పోతున్నాడు. పాదాలకు రాళ్ళు కట్టినట్లు బరువు; సూదులు గుచ్చినట్లే మంట.

''అబ్బా! అబ్బా!'' ఓర్చుకోలేక మూలిగాడు

''ఏమిటి విజయ్?'' అనునయంగా ప్రశ్న వినవచ్చింది ఆంగ్లంలో.

''కాళ్ళు—'' అంతకుమించి ఏమీ అనలేక పోయాడు.

పాదాలకు ఏదో చల్లని క్రీమ్ తగిలింది. మెత్తని చేతులతో ఎవరో రుద్దుతున్నారు. కాళ్ళలో తిరిగి రక్తం ప్రవహిస్తున్నట్లు వెచ్చగా వుంది. కొంత బాధ తగ్గింది. ఎవరీ సేవ చేస్తున్నారు? అర్థమవటంలేదు. కళ్ళు తెరిచి చూసినా ఎవరూ కనబడటంలేదు. ఎవరో దేవత-పార్టీకి వెళ్ళలేదని సిండరెల్లా ఏడుస్తుంటే, ప్రత్యక్షమయి ఆమెని పార్టీకి పంపించిన ఫెయిరీ-'నెప్పి, నెప్పి' అని తను మూలుగుతుంటే, ప్రత్యక్షమయి, నెప్పి మాయంచేస్తున్నది.

''విజయ్, లేవావా? కొంచెం ప్రక్కకి జరుగుతావా? దుప్పటి మారుస్తాను''

సంధ్య ఒక్కర్తే తన గురించి ఇంత శ్రద్ధ తీసుకుంటుంది... కాని ఇది సంధ్య స్వరం కాదు..సంధ్య లోపల రాధని ఆడిస్తున్నదికాబోలు

ఆమె చెప్పినట్లే ప్రక్కకి జరిగాడు

''దట్స్ ఎ గుడ్ బోయ్... చాలా కాలానికి నిన్న రాత్రి ప్రశాంతంగా నిద్రపోయావు టెంపరేచర్ చూడాలి. నోరు తెరు''

''కళ్ళు తెరవలేక పోతున్నాను'' చిన్నగా అన్నాడు.

కళ్ళకి ఏ విధమయిన 'ఇన్‌ఫెక్షన్' రాకుండా, కళ్ళలో ఏవో చుక్కలు వేసి కట్టు కట్టాడు డాక్టరు. కాస్సేపట్లో వచ్చి చూస్తాడు నెప్పులు ఎలా ఉన్నాయి?

''ఏమంత బాధగా లేదు'' అన్నాడు అతనికి క్రమంగా గుర్తొస్తున్నది. ఈ తీయని స్వరం తేనెరంగు కళ్ళని గుర్తు తెస్తున్నది సంధ్య కళ్ళు నల్లగా, తుమ్మెద రెక్కల్లాగా ఉంటాయి ఈ లోతైన కళ్ళు — తేనెలోని తీయదనాన్ని గుర్తు తెచ్చే కళ్ళు — అప్పుడే ఎలా మరిచి పోగలిగాడు?

''సిల్వియా!'' అన్నాడు అప్రయత్నంగా

''సిల్వియానే విజయ్! ఎన్నాళ్ళకు పిలిచావు నా పేరు?'' సంతోషంగా అంది

డాక్టరు వచ్చి కళ్ళపైన కట్టు తీశాడు

కళ్ళు తెరిచి అందరినీ చూశాడు విజయ్ తెల్లకోటు, మెడలో స్టెతస్కోపుతో డాక్టరు, ప్రక్కనే రాల్ఫ్, రీనా, సిల్వియా నిలబడి తనవే చూస్తున్నారు

[34వ పేజీ చూడండి]

మళ్ళీ మీ రోజువారీ పనులు మామూలుగా చేసుకోవాలని ఆత్రుతగా ఉందా మీకు?

గ్లాక్సోస్-డి®

అలసటను ఎదుర్కొనేందుకు వెంటనే శక్తిని సమకూరుస్తుంది.



గ్లాక్సోస్-డి తో మీరు మామూలుగా మీ ఇంటి పనులు చేసుకునేందుకు సిద్ధం కావచ్చు. గ్లాక్సోస్-డి మీ శరీరానికి కావలసిన ముఖ్యమైన శక్తిని అందజేస్తుంది. డాక్టర్లచే సిఫారసు చేయబడుతున్న గ్లాక్సోస్-డి, విటమిన్ డి, కాల్షియం, భాస్వరంతో బలపరచబడిన హైగ్రేడ్ గ్లూకోజ్.

గ్లాక్సోస్-డి అలసటను దూరం చేసి మళ్ళీ మీరు ఇంటి పనులు మామూలుగా చేసుకొనేందుకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది.

గ్లాక్సోస్-డి®

కుటుంబానికంతటికీ ఇట్టే శక్తినిచ్చేందుకు.

dCA/GL 54/TL Rev

సినిమా విశేషాలు

—జి. వి. జి



కొత్త చిత్రాలు

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో కృష్ణ తొలిసారిగా నటించే విజయ క్రియేషన్స్ వర్ణ చిత్రం తొలి షెడ్యూల్ మే 21 నుంచి మే 28 వరకు బెంగళూరు పరిసర ప్రాంతాలలో కొనసాగింది జయప్రద నాయిక. జగ్గయ్య, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, అంజలీదేవి ఇతర ముఖ్య భూమికలనునిర్వహిస్తున్నారు. కోటగిరి గోపాలరావు సమర్పణలో కె. కృష్ణమోహనరావు నిర్మించే ఈ చిత్రానికి జంధ్యాల సంభాషణలకర్త, ఆత్రేయ, వేటూరి గీతాలకు చక్రవర్తి బాణీలు కూర్చారు ఛాయ, శిల్పం, కూర్పులను కె. ఎస్ ప్రకాష్, మోహన, కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు.

''భూకైలాస్'' అనంతరం కె శంకర్ దర్శకత్వంలో ఎన్. టి. ఆర్, నటించే సత్యలాయ్

'ప్రియబాంధవి'లో రంగనాథ్, రూప

ప్రొడక్షన్స్ వర్ణ చిత్రం మొదటి షెడ్యూల్ జూన్ 6 నుంచి ఇరవై రోజులపాటు కాశ్మీర్‌లో జరుగుతుంది. లత నాయిక. ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, నళినీకాంత్, పండరీబాయి ఇంతవరకు ఎన్నికయ్యారు. డి. వి. నరసరాజు మాటల రచయిత. మహదేవన్ స్వరకల్పనలో ఆత్రేయ గీతాలు రాశారు శిల్పం, ఛాయలను బాలు, రాజారాం నిర్వహిస్తున్నారు కె శంకర్ లోగడ ''భూకైలాస్'' కాక ''ప్రత్యక్షదైవం'' అనే తెలుగు చిత్రానికి, ''అలయమణి (గుడి గంటలు), అడిమైపెణ్, మా దైవం'' వగైరా తమిళ చిత్రాలకు, ''పర దేకీ పీచే, సచ్చాయ్'' లాంటి హిందీ చిత్రాలకు దర్శకత్వం నెఱపారు

కట్టా సుబ్బారావు దర్శకత్వంలో ''బడాయి బసవయ్య'' ఈస్ట్‌మన్ కలర్ చిత్రాన్ని చంద్రమోహన్, నూతన్‌ప్రసాద్, పి ఎల్ నారాయణ, సీమ వగైరా తారాగణంతో పి. సోమేశ్వరరావు, కె. పట్టాభిరామయ్య నిర్మిస్తారు. జూన్‌లో పాటల రికార్డింగ్, జూలైలో షూటింగ్ ప్రారంభమవుతాయి. కథ, మాటలు : పరుచూరి సి నారాయణరెడ్డి, వేటూరి, జాలాది గీతాలకు రాజన్—నాగేంద్ర సంగీతమిస్తున్నారు. లక్ష్మన్‌గోరె ఛాయాగ్రాహకుడు. సమర్పణ : గుండా సత్యనారాయణ.

కె. ఎస్. ఆర్. దాస్ చాలాకాలం తర్వాత ఒక జానపద చిత్రానికి దర్శకత్వ బాధ్యత వహించబోతున్నారు. జి. ఎస్. రాజు సమర్పణలో జి. సి. కృష్ణంరాజు, జి. రామకృష్ణంరాజు నిర్మించే ఈ వర్ణ చిత్రంలో కవిత, నరసింహరాజు, జయమాలిని, సారధి ప్రభృతులుంటారు. వేటూరి రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. హెచ్. ఎస్. వేణు ఛాయాగ్రాహకుడు. కృష్ణ క్రియేషన్స్‌వారి నిర్మాణం.

హనుమాన్ ప్రసాద్ దర్శకత్వంలో రోహిణీ ఆర్ట్ పిక్చర్స్ ''ప్రేమకు మేమే నారసులం'' రొమాంటిక్ కామెడీ చిత్రానికి ఎ. విజయప్రసాద్ నిర్మాత. హరిబాబు, శివాజీ, సత్తిబాబు, కబీర్‌దాస్, అనిత, బేబీ రోహిణీ ప్రసాద్ వగైరా నటవర్గం. శ్రీమతి లక్ష్మీప్రసాద్ కథకు జంధ్యాల సంభాషణలు రాశారు. సత్యం, వి. కృష్ణమూర్తి, లక్ష్మన్‌గోరే సంగీతం, శిల్పం, ఛాయలను నిర్వహిస్తున్నారు. ప్రొడక్షన్ : సుధాకర్.

జయపద్మ మూవీస్ ''యవ్వనం పిలిచింది'' వర్ణ చిత్రంలో సుధాకర్, రాధిక జంటగా నటిస్తున్నారు. రచయితల జంట· రాజశ్రీ, అప్పలాచార్య. సంగీత దర్శకుల జంట . శంకర్, గణేశ్. నిర్మాతల జంట : వి. జయలక్ష్మి, కె. టి రమణి. దర్శకుల జంట : ఖాజా, రాజావర్ధన్.

పింజల సుబ్బారావు నేతృత్వంలో రాజాచంద్ర దర్శకత్వంలో జ్యోతి కుమారస్వామి నిర్మించే వర్ణ చిత్రానికి మే 14న జెమినీలో పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది. శోభన్‌బాబు, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, రాజ్‌బాబు, రమణమూర్తి, వాణిశ్రీ, సుభాషిణి, మమత, రాజసులోచన, పండరీబాయి వగైరా నటవర్గం రాజశ్రీ రచయిత. సత్యం సంగీత దర్శకుడు జె. సత్యనారాయణ ఛాయాగ్రాహకుడు. శిల్పం, కూర్పులను భాస్కరరాజు, కె సత్యం నిర్వహిస్తున్నారు

విజయప్రియ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు ''కోడళ్ళు వస్తున్నారు'' అనే వర్ణ చిత్రాన్ని కట్టా సుబ్బారావు దర్శకత్వంలో ఆగస్ట్ నుంచి ప్రారంభిస్తున్నారు. కృష్ణ, జయప్రద నాయకానాయికలు. వై. లక్ష్మయ్యచౌదరి, జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి ఈ చిత్ర నిర్మాతలు

జూలై 15న అన్నపూర్ణ స్టూడియోలో ఎ ఎన్. ఆర్ తో దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో ఎ బి రాములు సమర్పించే యూస్సీ సినీ ఎంటర్‌ప్రైసెస్ ''ఏడంతస్తుల మేడ'' అనే వర్ణ చిత్రం ప్రారంభమౌతుంది. నిర్వహణ . కాకర్ల కృష్ణ. నిర్మాత వై. అరుణ్‌ప్రసన్న

ఎ ఎస్. ఆర్ సమర్పించే అన్నపూర్ణ స్టూడియోస్ మరో చిత్రానికి మాదిరెడ్డి సులోచన నవల "మోహనరూప" ఆధారం జూలై, ఆగస్ట్ మాసాల్లో హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతుంది సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు. అక్కినేని వెంకట నారాయణ నిర్మాత.

"రచయితలు సత్యానంద్, జంధ్యాల తొలి సారిగా రూపొందించిన కథతో జూన్ 19న షూటింగ్ ప్రారంభమౌతుంది," అన్నారు రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ కొత్త చిత్రానికి దర్శకత్వం నెఱపే కె. రాఘవేంద్రరావు. ఈ సంస్థ గతంలో "పదహారేళ్ళ వయసు" చిత్రాన్ని నిర్మించింది "తల్లీ బిడ్డల మధ్య సెంటిమెంట్ ప్రధానంగా గల చిత్రం," అని పేర్కొన్నారు నిర్మాత మిద్దె రామారావు. జయసుధ, చంద్రమోహన్, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ఇంతవరకు బుక్ అయ్యారు సత్యానంద్ సంభాషణలురాస్తున్నారు. చక్రవర్తి, కె ఎస్ ప్రకాష్, హేమచందర్, డి వెంకటరత్నం ఇతర సాంకేతిక వర్గం

"సీతామాలక్ష్మి" చిత్రం ద్వారా విజయవంతమైన జంటగా పేరొందిన తాళ్ళూరి రామేశ్వరి, చంద్రమోహన్ ఉత్తమ నటీనటులుగా "ఫిలిమ్ ఫేర్" అవార్డు అందుకున్న విషయం



'మావూళ్ళో మహాశివుడు'లో సుభాషిణి

వాచకులకు విదితమే కృష్ణ--ష నిర్మించే వన్నెల చిత్రంలో వీళ్ళిద్దరు మళ్ళీ కలిసి నటిస్తున్నారు. జగ్గయ్య, సత్యనారాయణ ప్రభృతులు ఇతర ప్రధానపాత్రలు ధరిస్తున్నారు "జూన్ 5,6,7 తేదీలలో పాటలన్నీ రికార్డు చేశాక జూన్ 20 నుంచి మన రాష్ట్రంలోని అందమైన ప్రదేశాలలో చిత్రీకరణ జరుగుతుంది," అన్నారు డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు దాసం గోపాలకృష్ణ కథ, మాటలు రాశారు ఆయనతోపాటు రమేష్‌నాయుడు స్వరలహరిలో వేటూరి, సి నారాయణరెడ్డి గీతాలు రాశారు శిల్పం, ఛాయ, కూర్పులను తోట, శ్రీకాంత్, కోటగిరి గోపాలరావు నిర్వహిస్తున్నారు.

"జూన్ 15న షూటింగ్ ప్రారంభించే మా కొత్త వర్ణచిత్రంలో మురళీమోహన్, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య మున్నగు వారుంటారు," అన్నారు బాపు దర్శకత్వంలో నిర్మించే రాజలక్ష్మి సినీ ఆర్ట్ క్రియేషన్స్ అధినేత అంగర సత్యం ముళ్ళపూడి రచన, మహదేవన్ సంగీతం, ఇషాన్ ఆర్య ఛాయ ఇతర ఆకర్షణలు

వి. మధుసూదనరావు దర్శకత్వంలో కృష్ణంరాజు ద్విపాత్రాభినయం నిర్వహిస్తూ సమర్పించే రాధాకృష్ణ మూవీస్ వన్నెల చిత్రం షూటింగ్ మే 21న ఎ.వి.యం స్టూడియోలో ప్రారంభమైంది. "అంతకు ముందు మే 11న మద్రాసులో కుంభపోతగా వర్షం కురుస్తుండగా విజయోద్యానవనంలో (శివ శివ శంకర - ఇవరం సెప్పర) అనే ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం పాట రికార్డు చేయబడింది," అన్నారు నిర్మాత జి. సత్యనారాణరాజు. ఈయన లోగడ దాదాపు



'చెయ్యెత్తి జైకొట్టు'లో ఒక దృశ్యం

సినిమా



'నరుడా ఏమి నీ కోరిక ?'లో సారధి, నాగేశ్వరరావు

30 చిత్రాలకు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు సత్తిరాజుగా ఈయన్ని ఆత్మీయులు పిలుస్తూంటారు ఈ చిత్రంలో ఇంకా సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి కాంతారావు, సారధి, త్యాగరాజు, రమణమూర్తి, ప్రసాద్‌బాబు కూడా ఉన్నారు

కృష్ణంరాజు సరసన శారద, జయసుధ నాయికలు ఆత్రేయ సంభాషణల కర్త - ఆయన పాటలకు జె వి రాఘవులు బాణీలు కూర్చారు వి ఎస్ ఆర్ స్వామి, భాస్కరరాజు, వి జగదీశ్ ఛాయ, శిల్పం, కూర్పు శాఖలకు బాధ్యులు

"నేను తొలిసారిగా తెలుగు తమిళ భాషల్లో ఒక జానపదచిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాను," అన్నారు దాసరి నారాయణరావు తన సహజ మంద హాసంతో ఈ వన్నెల చిత్రం పేరు "నర్తకి" . "1980 జనవరి నుంచి మార్చి వరకు చిత్రీకరణ కార్యక్రమం పూర్తవుతుంది ఇంతవరకు జయమాలినిని మాత్రం ఒక ముఖ్య పాత్రకు బుక్ చేశాం," అన్నారు శ్రీ లలితా ఎంటర్‌ప్రైసెస్ అధినేత జగదీశ్‌చంద్రప్రసాద్ సత్యం సంగీత దర్శకుడు ఇతర సాంకేతిక నిపుణులు దాసరి యూనిట్‌లోని వారే

'ఇది కథకాదు'లో సరిత



"1980 జులైలో ఈ ఫిలిమ్ ఫీల్డ్‌కు గుడ్‌బై చెప్పదలిచాను ఈలోగా నేడు నేనింత వాడవడానికి ఆదిలో కారకులైన స్వర్గీయ గూడవల్లి రామబ్రహ్మంగారికి ఒక అత్యున్నతమైన కళాఖండాన్ని అంకితమివ్వడానికి నిశ్చయించాను దీనికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు యు విశ్వేశ్వరరావుగారునిర్వహిస్తారు," అని తెలియజేశారు 'మన సత్యం' ఈ చిత్రాన్ని చిరంజీవులు అజయ్, సంజయ్, వంశీ నిర్మిస్తారు

ఆగస్టులో అడుసుమిల్లి లక్ష్మికుమార్ ప్రారంభించే మారుతీ ప్రొడక్షన్స్ వన్నెలచిత్రంలో కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలు సత్యానంద్ రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు. జి సి శేఖర్ దర్శకుడు

"మన ఊరి మారుతి" అనే వన్నెల చిత్రాన్ని శేఖర్ దర్శకత్వంలో ఛాయాగ్రాహకుడు పి దేవరాజ్ సమర్పిస్తారు బాలభాబు అనే నవ కథానాయకుని సరసన రూప నాయిక పి ఎల్. నారాయణ, కె. కె శర్మ, రాళ్ళపల్లి, ఉత్తమ్, కొత్త నటి లక్ష్మి ఇతర పాత్రలు నిర్వహిస్తారు 'మారుతి' అనే వానరం నటన విశేష కర్షణ — పేరాల సుబ్రహ్మణ్యం రచయిత. సత్యం సంగీత దర్శకుడు మోహన్, లీలాకృష్ణ, పి ప్రకాశరావు — కూర్పు, శిల్పం, ప్రొడక్షన్ శాఖలను నిర్వహిస్తారు జూన్ మొదటి వారం నుంచి పూర్తిగా గ్రామీణ వాతావరణంలో తయారయ్యే ఈ చిత్రానికి జి శ్రీనివాసరావు, బంగారం వీరభద్రం నిర్మాతలు శ్రీ చేతనా చిత్ర పతాకంలో తయారవుతుందీ చిత్రం

కృష్ణ, జయప్రద నాయకా నాయికలుగా బీరం మస్తాన్‌రావ్ దర్శకత్వంలో కె విద్యాసాగర్ నిర్మించే తిరుపతి ఇంటర్నేషనల్ వారి వర్ణ చిత్రానికి మే 17న జెమినీలో పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది —

"ప్రేక్షకులకు సినిమారంగం మీద గల మిధ్యా భ్రమలను మా చిత్రం తొలగిస్తుందనడంలో ఎలాంటి సందేహమూలేదు," అన్నారు "సినిమా పిచ్చోడు" రంగుల చిత్రానికి దర్శకత్వం వహించే వై ఈశ్వరరెడ్డి "హాస్య రస ప్రధాన చిత్రం అంతా కొత్తవారితో తీయడానికి నిశ్చయించాం," అని తెలియజేశారు భాంతీ ఆర్ట్ పిక్చర్స్ బానర్‌లో ఈ చిత్రాన్ని నిర్మించే బి రఘునాధరెడ్డి ఈ చిత్రానికి మే 16న బాలు, సుశీల పాడిన రెండు పాటలు రికార్డ్ చేయబడ్డాయి వాటిని సి నారాయణరెడ్డి రాశారు చక్రవర్తి సంగీత దర్శకుడు అప్పలాచార్య సంభాషణలకర్త సోమనాధ్, నాయని మహేశ్వరరావు, మోహన్‌జీ - జగన్, ముత్యాల్ల సుబ్బయ్య, పొన్నతోట రఘురాం, బి అంజిరెడ్డి ప్రభృతులు తెరవెనుక కృషి చేస్తారు

మే 27న విజయవాడలో ప్రముఖ సినిమాతార సుమధ(సుజాత)కు, కాకర్ల రాజేంద్రప్రసాద్‌కు వైభవంగా వివాహం జరిగింది. బంధువులు, ప్రముఖులు, అభిమానులు విరివిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు




రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి
సినిమాస్కోప్ వర్ణచిత్రం
శ్రీమద్విరాట్ పర్వము
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: యన్.టి.రామారావు బి.ఏ.,
విజయా రిలీజ్

సినిమా



'నిమజ్జనం'లో శారద

తనయుని తప్పుకు తండ్రికి శిక్ష ?

ఊర్నించి వచ్చిన ఏడుకొండలు (కాకరాల), షావుకారు (గణేశ్వరరావు)ని చూడగానే చెప్పులు విప్పి, చేత్తో పట్టుకొని, మర్యాదగా పక్కకు తప్పుకున్నాడు. షావుకారుకి అరికాలిమంట నెత్తి కెక్కింది "చూడు," అంటూ తన పక్కనున్న కుర్రాడి తలమీది తువ్వాలు తీసి చూపించాడు ఏడుకొండలు అర్థంకాక "చిత్తం..చింతిరుపతా, పెత్తిరుపతా ?" అన్నాడు "నువ్వు చాలక నీ సుపుత్రుడోడా ?" అని షావుకారు మండి. పడు తూండగా, కుర్రాడు బోడిగుండు తడుముకుని ఏడ్పు లంకించుకున్నాడు ఇంతలో అటువస్తున్న పూజారి "సావుకారుగారూ, ఏమిటీ గొడవ ?" అన్నాడు "చూడు, పంతులూ ! నా కర్మకాలి, యీాడి తల తీసుకెళ్ళి ఆడి కొడుకు చేతిలో పెట్టా పనసకాయ సెక్కినట్టు సెక్కేశాడు యీాడేడత్తావుంటే, పొరుగూరు పట్టుకెళ్ళి, సొంతం గీయించి తీసుకొత్తన్నా," అన్నాడు షావుకారు "పోన్లెండి నెల్లాళ్ల కొబ్బరి నూనె ఖర్చు ఆదా," అన్నాడు పూజారి కుర్రాడు మళ్ళీ ఆరున్నొక్కరాగం ఆలపించాడు

ఏడుకొండలు చేతులు కట్టుకొని, "తప్పయి పోయింది, బాబయ్యా ! చమించండి," అన్నాడు

'ఏమిరా ! నిన్ను క్షమించేస్తే ఈ కుర్రాడికి ఉన్న పళంగా జుట్టు మొలుచుకొస్తుందా ? తండ్రి బ్రతికుండగా కొడుకు గుండు చేయించు కోవడమంటే ఎంత అపశకునం ? " అని పూజారి అగ్నిలో ఆజ్యం పోసేసరికి "కత్తిరెయ్యడంరాదూ— కలిత్తమోటి గాడిద కొడుక్కి నా మీద పద్దా లల్లేడయ్యా !" అని నెత్తి బాదుకున్నాడు షావుకారు ఏడుకొండలు ఎంతో నొచ్చుకున్నాడు పూజారికి మాత్రం లోలోపల ఆనందంగానే ఉంది "అల్లుడూ, ఏమల్లాడ్రా ?" అని అడిగాడు పిల్లాడివైపు వంగి. వాడు వెక్కిళ్ళు టక్కున ఆపి, "మీ మీద అల్లాడండి పూజారి బూటకం మంత్రాలు నాటకం — మంత్రాలకి చింతకాయలు పటపటారాలటం.." అని ఏకరువు పెట్టాడు


పూజారి ముఖంలో రంగు మారింది "షావుకారుగారూ ! ఆ దాణా ఖర్చుగాడ్ని, ఆ దండగ పిండంగాడ్ని ఊరికే పోనీకూడదు వీడికి చేసినట్టే గుండు గీయించి, సున్నబొట్లెట్టి, గాడిద ఎక్కించి, ఊరంతా తిప్పించండి," అని సలహా ఇచ్చాడు

కుర్రాడు పక్కుమన్నాడు ఏడుకొండలు అవమానంతో తల వంచుకున్నాడు

తదుపరి సన్నివేశాన్ని వివరిస్తూ డైరెక్టర్ బాపు "ఏడుకొండలు ఎకాయెకీన ఇంటికెళ్ళి తన కొడుకు రామూన్ని — అంటే, హీరోను మందలిస్తాడు," అన్నారు

త్రివేణీ ఆర్ట్స్ పిక్చర్స్ కొత్త తరహా రంగుల చిత్రం "తూర్పువెళ్లే రైలు"కి ముళ్ళపూడి మాటలు రాశారు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం సంగీతదర్శకుడు ఇషాన్ ఆర్య ఛాయాగ్రాహకుడు పి పేర్రాజు నిర్మాత





సత్యచిత్ర సమర్పించు
శ్రీసిద్ధార్థ ఫిలింస్
కొత్త అల్లుడు
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం
పి. సాంబశివరావు
నిర్మాతలు
సత్యనారాయణ
సూర్యనారాయణ
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీ కంబైన్స్
విడుదల లక్ష్మీ ఫిలింస్



'రంగూన్ రౌడీ'లో కృష్ణంరాజు, ప్రభాకరరెడ్డి



'నాయిల్లు—నావాళ్లు'లో భావన, సుభాషిణి

సినిమా

వినాయకరావుకు విపత్తు '

గీతా సినీ ఎంటర్‌ప్రైజెస్ రంగుల చిత్రం సెట్‌లో రాజ్‌బాబు (సింహాచలం), వినాయకరావు (అల్లు రామలింగయ్య) సిద్ధంగా ఉన్నారు "స్టార్ట్ !" అన్నారు డైరెక్టర్ రాజాచంద్ర కన్నప్ప కెమెరాకు చలనం కలిగించారు

సింహాచలం విరగబడి నవ్వుకుంటూ వచ్చి, "అయ్యగారూ !" అని మెలికలు తిరిగిపోయాడు

"ఏమి్రటా ? నువ్వు నవ్వినా, ఏడ్చినా నా కనుమానమే ! మళ్ళీ ఏం తెచ్చావు ? "అన్నాడు వినాయకరావు

"మీ ఆశయం అలా అలా నెరవేర్చుకొచ్చాను మర్చిపోయారా ? మర్చిపోతారు మీరు మీరు చెప్పినవే మీరు మర్చిపోతారు."

"ఒరే, ఒరే ! ఏమి్రటా అది ? ఆ మాత్రం దానికే కోపగించుకుంటే ఎలా ? మరచిపోవడం నా జన్మహక్కని తెలుసు కదా ? ఆ చెప్పేదేదో నాడెంగా చెప్పేడవకూడదూ ?"

"ఆ రోజు గుడి దగ్గర మీటింగులో మీరే మన్నారు ? .. ఈ దేశంలో బిచ్చగాళ్ళు ఉండ కూడదన్నారా ? గుర్తొచ్చిందా ? .. అంతే ! నిన్నరాత్రి రెండో ఆట సినిమానుంచి వస్తున్నాను బోడమ్మ సత్రం వద్ద ఒకకుంటోడు, గుడ్డోడు— ఇద్దరు బిచ్చగాళ్ళు కనిపించారు వెంటనే మీరు గుర్తొచ్చారు."

"బిచ్చగాళ్ళను చూస్తే నేను గుర్తు రావడ మేమి్రటా ? ఏమిటసలు ? ఏంటి ?"

"ఇద్దరు బిచ్చగాళ్ళనూ కసక్ . కసక్ !"

"ఏమిటీ ! ఇద్దర్నీ వేసేశావా ?"

"ష్ ! . ఈ ప్రకారంగా రోజుకిద్దరి చొప్పున వేసేశానంటే, కొంతకాలనికి మనదేశంలో బిచ్చగాళ్ళే మిగలరు . ఏమిటండీ, అలా బాధ పడిపోతున్నారు ? మీరు చెప్పినట్టుగా చేశాను ?"

"ఏమిటీ ! నేను చెప్పినట్టా ? ఏరా, బిచ్చక వృత్తి నశించాలి — అన్నానుగాని, బిచ్చగాళ్ళను చంపమన్నా్రనా ? ఏరా, ఈ సంగతి ఎవరికైనా చెప్పావా ?"

"ఇంకా ఎవరికీ చెప్పలేదండి .. పోలీసులు కుక్కలతో వెతుకుతున్నారట ఒకవేళ నన్ను పట్టుకున్నారంటే — ఏం చెప్పమంటారు ? మీ పేరు చెప్తా."

"ఒరేయ్ ! ఇదిగో — ఈ డబ్బు తీసుకొని ఏ కలకత్తాయో, బొంబాయో — వద్దులే ఢిల్లీకే పో !"

"అఁ ! ఎలక్షన్‌లో నెగ్గి, ఏనాడో ఢిల్లీ వెళ్ల వలసిన మీరు ఓడిపోయి, నన్ను ఢిల్లీ వెళ్ల మంటారా ? నేను వెళ్లలేను, బాబుగారూ ! మీ పాదసేవ చేసుకుంటాను."

"ఒరేయ్ ! నువ్వు గుడ్డోడ్ని, కుంటోడ్ని చంపావుగాని — నేను నిన్ను నిలువునా మర్డర్ చేస్తా్రనా — ఫో !"

అల్లు రామలింగయ్య సమర్పించే "మా ఊళ్ళో మహాశివుడు" చిత్రంలో రావు గోపాలరావు, సత్యనారాయణ, మురళీమోహన్, ప్రసాద్‌బాబు, లక్ష్మీకాంత్, వంకాయల, సుభాషిణి, రమాప్రభ, గిరిజ, పుష్పలత ఇతర ముఖ్య భూమికలు నిర్వ హించారు. అప్పలాచార్య సంభాషణలు, సత్యం సంగీతం, భాస్కరరాజు శిల్పం — తెరవెనుక హంగులు దాసరి సత్యనారాయణమూర్తి, వేగి వీ్రరాజు నిర్మాతలు. నిర్ణేత అల్లు అరవింద్ నిర్వహణ : జి పృథ్వీరాజ్

వినాయకుని ఆగ్రహం

నందీశ్వరుని ద్వారా మూషికుని సమాధానం విన్న వినాయకుడు "అఁ ! ఆ మూషికునికెంత గర్వము ! షణ్ముఖా ! తక్షణమే ఆ రక్కసునిపై రణము ప్రకటించి, వాని [illegible] చేయవలె," అన్నాడు

"అగ్రజా ! ఆజ్ఞ ఇవ్వండి ఇప్పుడే శివ గణములతో పోయి, వాని శిరస్సు ఖండించి, మీ పాదాలకు సమర్పిస్తాను," అన్నాడు కుమారస్వామి

"తమ్ముడూ ! ఆ వర గర్వితుడ్ని మేమే వధించవలె. వాడు మా చేతనే హతమ్ము కావలె"

"గణాధీశ్వరా ! తమ ఆధ్వర్యములో మూషికునిపై రణము చేయుటకు సుర గరుడ యక్ష కిన్నెర కింపురుషాదులు తమ తమ సైన్యము లతో సిద్ధముగా నున్నారు, ప్రభూ !" అన్నాడు నందీశ్వరుడు

"నందీశ్వరా ! నేరము చేసినవాడు మూషికుడు అతడే దండన అనుభవించవలయును రక్తపాతము, జనక్షయము మేము అంగీకరించము ఈ రణమున మేముభయులమే బలాబలాలు తేల్చు కోవలె ! ఈ విషయమును మూషికునకు తెలియ జేయుము చేవగలిగిన — వానినొక్కనినే మాతో సమరమునకు రమ్మనమనుము"

"తక్షణమే దేవరవారి ఆజ్ఞను తెలియ పరుస్తాము," అంటూ నందీశ్వరుడు నిష్క్ర మించాడు

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మించే జగన్మాతా ఆర్ట్స ''వినాయక విజయం'' వర్ణ చిత్రంలో కృష్ణంరాజు, రామకృష్ణ, వాణిశ్రీ, ప్రభ, సత్యనారాయణ, నాగరాజు, పద్మనాభం, రావు గోపాలరావు, ఏచూరి, హలం, రాచపూడి వైజయంతి, జయమాలిని, బేబీ సుధ, బేబీ రోహిణి (కుమారస్వామి), పవన్‌బాబు (నందీశ్వరుడు), మదన్‌గోపాల్ అనే బొంబాయి నటుడు (వినాయకుడు) పాత్రల్లో కనిపిస్తారు సీటూరి రచయిత, రాజేశ్వరరావు సంగీత దర్శకుడు ఆర్ మధుసూదన్ ఛాయాగ్రాహకుడు ఎన్ ఎన్ స్వామి, పి రాంబాబు సహనిర్మాతలు నిర్వహణ బోనం ఆంజనేయులు

చెమటకాయల యొక్క దురద, మంట బాధను మరిచి పోండి.



చిరునవ్వు నవ్వాడు విజయ్

'అనుకున్న దానికంటె త్వరగానే కోలుకున్నావు మిస్టర్!'' అన్నాడు డాక్టర్ తర్వాత సిల్వియా వైపు తిరిగి మందులు ఆహారం వగైరా వివరాలు చెప్పాడు రెండు రోజులాగి మళ్ళీ వచ్చి చూస్తానని చెప్పి వెళ్ళిపోయాడు

అప్పుడు ఆక్సిడెంట్ జ్ఞాపకం వచ్చింది విజయ్‌కి

రాల్ఫ్ డాక్టరుతో బయటకు వెళ్ళాడు ప్రక్కనే ఉన్న కుర్చీలలో కూర్చున్నారు రీనా, సిల్వియా

''నీవు ఇంత త్వరగా కోలుకోవటానికి కారణం మందులు కావు విజయ్ సిల్వియా సేవ! తనే ఒక పేషంట్ వలె తయారయింది చూడు'' అంది రీనా

లిన బాధలో — మైకంలో — మెలకువలో తోడుగా నిలిచి, కాస్సేపు సంధ్యగా, కాస్సేపు దేవతగా తనను భ్రమింపజేసిన సిల్వియా

తల త్రిప్పి ఆమెకేసి చూశాడు

తదేకంగా తననే చూస్తున్నది పెదవుల పైన చిరునవ్వు తేలియాడుతున్నది ముఖం అలసటగా ఉన్నా, అదోరకం తృప్తితో కాంతివంతంగా ఉంది

'థాంక్యూ సిల్వియా'' అనబోయాడు కాని 'గుండె గొంతుకలోన కొట్లాడుతూ' వుంటే గొంతు పెగిలిరాలేదు

నోటితో చెప్పకపోయినా అతని కళ్ళలో కృతజ్ఞత, అనురాగం ప్రస్ఫుటమయినాయి వాబోలు — ''దట్సాల్‌రైట్ విజయ్'' అంది సిల్వియా ''ఇట్ వాజ్ ఎ ప్లెజర్''

''విల్స్, మధుకర్ ఎలా వున్నారు?'' నెమ్మదిగా అడిగాడు

''మధుకర్‌కి దెబ్బలు అంతగా తగలలేదు విల్స్ నీలాగే ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు మీ దేశపు 'ఎంబసీ' వాళ్ళు నిన్ను చూడటానికి తరచు వస్తున్నారు. నిన్ననే చెప్పారు'' అంది రీనా

''ఆక్సిడెంట్ జరిగి ఎన్నాళ్ళయింది?''

''రెండు వారాలు''

ఇది ఒక పాంథశాల

[24వ పేజీ తరువాయి]

''మై గాడ్!'' అతని విస్మయానికి అంతులేదు ''అన్ని రోజులయిందా? ఈ రెండు వారాలు నానించి ఉత్తరాలు లేక సంధ్య ఏం కంగారుపడుతున్నదో—''

''నీ సంధ్య నిజంగా అదృష్టవంతురాలు'' అంది రీనా ''తిరిగి బ్రతికి బయటపడ్డావు ఉత్తరం ఇప్పుడు రాయవచ్చునులే!''

''ఈ రెండు వారాలు సంధ్యనే స్మరిస్తూ గడిపావు!'' అంది సిల్వియా

'ఇన్నాళ్ళు ఉత్తరాలు లేవని సంధ్య, మా పేరంట్స్ ఎంత కంగారు పడ్తున్నారో'' దిగులుగా అన్నాడు విజయ్

''డేంజర్ దాటావని డాక్టర్లు చెప్పగానే, నేను ఉత్తరం రాశాను సంధ్యకి నన్ను నీ ఫ్రెండ్‌గా పరిచయం చేసుకొని ప్రమాదం గురించి తెలియజేసి, ఇప్పుడు కోలుకుంటున్నావని, మేమంతా నిన్ను జాగ్రత్తగా చూసుకుంటున్నామని రాశాను నీ డెయిలీ లెటర్ మిస్ అయితే సంధ్య ఆదుర్దా పడుతుందని, నీవు ఇట్లా దిగులు పడ్తావని ముందే ఊహించాను సంధ్య మీ పేరంట్స్‌కి తెలియజేసి ఉంటుంది'' సిల్వియా అంది

''థాంక్యూ సిల్వియా! థాంక్యూ సో మచ్! సంధ్య అడ్రస్ —?''

''నిన్ను చూడటానికి మీ ఎంబసీ వాళ్ళు వచ్చినపుడు అడిగి తీసుకున్నాను''

మెప్పుకోలుగా చూసింది రీనా ''అన్నీ ఎంత బాగా ఆలోచించావు సిల్వియా! యూ ఆర్ సో గుడ్!'' అకస్మాత్తుగా లేచి సిల్వియా బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది

అనుకోని చర్యకు సిగ్గుపడింది సిల్వియా

''అన్ని కిసెస్ సిల్వియాకే ఇవ్వటం అన్యాయం నా సంగతో?'' అంటూ నవ్వాడు రాల్ఫ్ అతని చేతిలోని ట్రేలో నాలుగు కాఫీ కప్స్ వున్నాయి ట్రేని టేబుల్ పైన వుంచి,

''కూర్చోగలవా?'' అని అడిగాడు విజయ్‌ని తర్వాత అతని ప్రక్కనే కూర్చొని మెడ క్రింద చేయివేసి చిన్నగా లేపాడు

ఆనుకోవటానికి వీలుగా దిళ్ళు సరిచేసింది సిల్వియా

అంతా కాఫీ తీసుకున్నారు.

''ఈరోజు ఆదివారం మా ఇద్దరికి శెలవే నీవు వెళ్ళి కాస్సేపు పడుకోకూడదూ? అలిసిపోయినట్లు కనిపిస్తున్నావు మేం చూసుకుంటాం విజయ్‌ని'' రీనా అంది సిల్వియాతో

సరేనని ఖాళీ కప్స్ తీసుకొని వెళ్ళిపోయింది సిల్వియా

''సిల్వియా నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నది విజయ్ ఎంత గాఢంగా అంటే -'' ఆగింది రీనా

''రీనా నన్ను ప్రేమిస్తున్నంత గాఢంగా...'' కొంటెగా పూర్తిచేశాడు రాల్ఫ్

కోపంగా అతన్ని చూసి, విజయ్ వైపు తిరిగి అంది రీనా ''ఆమె ప్రేమకు ఇవ్వటం తప్ప తిరిగి డిమాండ్ చేయటం తెలియదు నీ మనసు, హృదయం నీ భార్యవేనని తనకుతెలుసు ప్రేమింపబడటం అదృష్టమే కాని, ప్రేమించటంలో ఉన్న మార్దవం ప్రేమింపబడటంలోలేదేమో ...' చెమ్మగాఉన్నాయి రీనా కళ్ళు ''నీ ప్రేమని పొందినది కనక సంధ్య అంటే కూడా తనకు అభిమానం తనే స్వయంగా సంధ్యకు లెటర్ రాసింది, చూశావా? నీవు సంధ్యను కలవరిస్తుంటే వింటూ నిశ్చింతగా సేవ చేసింది!''

''సిల్వియాని చూసి నేను ఆకర్షింపబడిన మాట నిజం! మొదట్లో అది శారీరికమయిన ఆకర్షణ కాని పరిచయమయినాక ఆమె మనస్తత్వాన్ని గౌరవించి, ఆమెను అభిమానించటం జరిగింది మొదట్లో కలిగిన ఆకర్షణ క్రమేణా మాయమవగా దాని స్థానే స్నేహం, అభిమానం నిలిచాయి కాని సంధ్య స్థానం వేరు రీనా! ఆమె నా భార్య ప్రియురాలు నా బిడ్డకు తల్లి సిల్వియ పట్లనున్న ఫీలింగ్ వేరు'' చిన్నగా చెప్పాడు విజయ్

''నాకు తెలుసు విజయ్! మైకంలో ఉన్నపుడు సంధ్యనే కలవరించావు కాని, ఇంకెవరినీ కాదుగా! సంధ్య తర్వాతే మరెవరయినా నీకు సిల్వియాది బాడ్‌లక్ .. ప్రేమించిన అతను వేరొక పెళ్ళి చేసుకోవటం ఒకసారి! పెళ్ళయిన వ్యక్తిని ప్రేమించటం మరొకసారి!''

విజయ్ ముఖం బాధగా అవటం చూసి అన్నాడు రాల్ఫ్ ''రీనా, విజయ్‌ని రెస్ట్ తీసుకోనివ్వు!''

''సారీ విజయ్!'' అని రీనా లేచి రికార్డ్ ప్లేయర్ చిన్నగా పెట్టింది మృదువైన వాద్య సంగీతం వినవస్తుంటే కళ్ళు మూసుకున్నాడు విజయ్ నీరసంగావున్న శరీరానికి, కలతబడిన మనసుకి కూడా విశ్రాంతి అవసరమనిపించింది నిద్రలోకి జారుకున్నాడు


[ఇంకా వుంది]

చెత్త నుంచి వంట చెరకు

ఇప్పుడు అమెరికాలో పనికిరాని చెత్త—చెదారం, కొయ్యముక్కల నుంచి చక్కని చౌక రకం ఇంధనం తయారుచేశారట దీనికి 'వుడెక్స్' అని పేరు పెట్టారు

దీన్ని రూపొందించినవారు రుడాల్ఫ్ గనర్‌మన్. ప్రపంచంలో ఎక్కడైనా అపారంగా తయారు చేసుకొనటానికి వీలైన పరిశుద్ధ ఇంధనం ఇది అంటారు 1 కొయ్యనుంచి గానీ, చెత్త లేక గడ్డినుంచిగానీ తేమను పూర్తిగా లాగివేస్తారు 2 దీన్ని పిండిచేసి సెల్యులోజ్‌గా మార్చుతారు 3 ఈ సెల్యులోజ్‌ని కార్బన్‌గా మార్చుతారు దీనికి తగిన వేడిమి, పీడనం ఉపయోగించి చిన్న చిన్న కార్బన్ ముక్కలు తయారుచేస్తారు వీటినే ''వుడ్‌పెలెట్స్'' అంటారు ఇవి ఒక్కొక్కటి 20 మిలీమీటర్లు పొడవు, ఆరు మిలీమీటర్లు వ్యాసం కలిగి ఉంటాయి అంటే అగ్గిపుల్లలాగా ఉంటాయన్న మాట ఒక కిలోగ్రామ్ వుడెక్స్, ఒక్క కిలో బొగ్గుకి సమానమైన శక్తిని ఉత్పత్తి చేయగలదు. ఎలాంటి చెట్లనుంచైనా దీన్ని తయారు చేయవచ్చు పనికిరాని చెత్త-చెదారం నుంచి కూడా వుడెక్స్ తయారు చేయవచ్చు ప్రపంచంలో ఏటా 15,000 కోట్ల టన్నుల చెత్త చెదారం నిల్వ అవుతుంటుందని అంచనా వేయటం జరిగింది ఈ కొత్త ఇంధనం కాలుష్యరహితమైనది

[ఐ సి ఏ]



తనదాకా వస్తేగానీ.. పాలకూర సీతాలత

టెలిగ్రాం మెసెంజర్ అందించిన టెలిగ్రాం చదివి ఒక్క క్షణం స్థంభించి పోయాము. మా పిన్ని చనిపోయిందన్న దుర్వార్త అది. మా పిన్ని వయసు నలభైకి దగ్గర. ఇద్దరు కొడుకులు ఒక కూతురు. ఆఖరి కొడుకు వయసు ఏనిమిది. ఆమె ఈ మధ్య చాలా రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతోందన్న విషయం తెల్సుగానీ ఇంత త్వరగా ఆమె పరలోక యాత్ర సాగిస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. అందుకే ఆ వార్త విని అవాక్కయ్యాము. వెంటనే బయలుదేరి వెళ్ళడం అతి ముఖ్యం కావడంతో మా వారికి ఫోన్ చేశాను సాయంత్రం బండికి వెళ్లాలనుకుంటున్నానని చెప్పాను. ఆ సాయంత్రం మా వారు నన్ను రైలెక్కిస్తూ – "ఇది ఆ చిన్న పిల్లలకి పెద్ద షాక్. అవసరం అయితే ఇంకో నాలుగు రోజులుండి, కాస్త పరిస్థితులు కుదురుకున్నాక రా! నాకూ రావాలనే ఉందిగానీ, ఆఫీసులో ఆడిట్ జరుగుతోంది, తెల్సుగదా! ఏ మాత్రం వీలున్నా ఓ వారం తర్వాత వస్తాను" అన్నారు. నేను సరే అని తల వూపడం, రైలొక్కసారి అరిచి, బయలుదేరడం ఒకే సారి జరిగిపోయాయి.

ఇంటికి చేరాకా పరిస్థితి నేనూహించినట్టుగానే ఉందని గ్రహించాను. బాబయ్య బాగా డీలా అయిపోయాడు. పిల్లల సంగతి సరేసరి. ఆఖరి కుర్రాడు మహేష్ తల్లికి బాగా మాలిమి కావడంతో ఆమె గురించి మరీ బెంగ పెట్టుకున్నాడు. "అమ్మదేవుడి దగ్గరకు వెళ్ళిపోయింది బాబూ! అక్కడకు వెళ్ళిన వాళ్ళు ఇంకరారు." అంటూ నచ్చ చెప్పాను. "అయితే, అక్కా, నన్ను అక్కడికే తీసుకెళ్ళు. అమ్మ కావాలి" అంటూ ఏడ్వసాగాడు. "అలా అనకూడదు బాబూ" అంటూ నచ్చ చెప్పాను. మా పిన్ని కూతురు శారద వీడికంటె రెండు మూడేళ్ళు పెద్ద. అది ఉన్నట్టుండి సడన్‌గా కన్పించడం మానేసింది. నా గుండెలు అదిరాయి. అది ఎటు పోయిందో అని తెల్సిన వాళ్ళందర్నీ నాల్గు దిక్కులకూ పంపడం జరిగింది. ఓ వ్యక్తి ఆమెను పట్టుకుని 'ఆమె ఊరు బయటకు స్మశానం వైపుగా వెళ్తుంటే చూసి, బలవంతంగా తీసుకువచ్చానని' చెప్పాడు.

'అమ్మ స్మశానంలో ఉంటుందని పక్కింటావిడ చెప్పారు. అందుకే అటు వెళ్ళాను' అంది.

అది విన్న నాలో బాధ పొంగుకువచ్చింది. అటువంటి పరిస్థితుల్లో మనస్సుపడే బాధ ఇతరులకు రావాలని కోరుకోకూడనిదే అయినా, అది అనుభవిస్తేగానీ అర్థం కానిది. మామూలుగా అన్నీ తెల్సినా ఏమీ తెలియని స్థితిలోకి వెళ్ళిపోతుంది మనస్సు.


పదేళ్ళ వయసు పిల్లలకు మనుషులు చనిపోతే తిరిగి రారన్న విషయం తెలియవచ్చు కానీ ఆ స్థితి స్వయంగా అనుభవించాల్సి వచ్చినపుడు అవన్నీ మర్చిపోవడం జరుగవచ్చు.

నేను నాకు చేతనైనంతవరకూ పిల్లలతో కబుర్లు చెపుతూ, వాళ్ళ దృష్టి మళ్లిస్తూ వాళ్ళని మామూలు మనుషుల్లో పడెయ్యాలని ప్రయత్నిస్తున్నాను

ఆ వూళ్ళోనే మా పిన్నికి వరుసకు అక్కగారైన ఓ యాభై అయిదేళ్ళ ఆవిడ ఉన్నారు. ఆవిడ పేరు కాంతమ్మగారు. ఆవిడ చూడ్డానికి సూర్యకాంతం (సినిమాల్లో అత్తగారు) లాగ వుంటారు. పెద్ద గొంతుక. మనసు మంచిదే. కానీ ఆవిడ ఆ చిన్న పిల్లల్ని ఓదార్చుతున్నప్పుడు మనకు కాస్త నవ్వురాక మానదు. వాళ్ళకి అర్థం కాని వేదాంతం బోధించేవారు.

"ఒరేయ్ మహేషా! అమ్మ కోసం నువ్విలా బెంగ పెట్టుకోకూడదు. బాధని దిగమింగుకోవాలి. చనిపోయిన వాళ్ళతో మనమూ పోలేం గదా! ఈ మనిషి జీవితం ఉంది చూశావూ, మొదలు పెట్టేశాకవెళ్ళి, దోరుకొట్టి చివర చూడకుండా వచ్చేసిన


"ఈగిల్ గార్డ్స్మాన్ గురించి వేరే చెప్పాలా?"



"ఇది అన్ని వేళల్లోనూ మీ సేవకు సిద్ధం..."
ప్రొద్దున్న, మధ్యాహ్నం, రాత్రి.



"ఇది సదుపాయమైనది..."
దుమ్మును ఏమాత్రం లోనికి పోనివ్వదు...24 గంటలపాటుగా, వేడిని ఏమాత్రం బయటికి రానివ్వదు..



"మరేమిటనుకున్నారు, ఇది ఈగిల్ వాక్యూమ్ ఫ్లాస్క్."

ఈగిల్ శ్రేణిలో 123 వేర్వేరు నమూనాలు.

MB-012-244

సినిమా లాంటిదిరా. మొదలు, తుది తెలియవు ఎక్కడ్నుంచి వచ్చామో తెలియదు. ఎక్కడికి వెళ్ళిపోతామో అసలు తెలియదు' అని ఒకసారి-

"ఒసేయ్! శారదా! అలా ఏడ్వకూడదమ్మా అందరమూ అక్కడకు చేరవల్సిన వాళమే కాకపోతే కాస్త ముందు, వెనక అంతే ప్రతి వ్యక్తికీ తప్పదమ్మా ఇది. ఈ జీవితం మూడునాళ్ళ ముచ్చట అందుకే ఏ విధమైన అనురాగాలూ పెంచుకోకూడదు. పెంచుకున్నప్పుడు అవి బాగున్నా, త్రెంచుకోవల్సిన సమయంలో బాధ కల్గిస్తాయి. అయినా స్థూలంగా ఆలోచించుతలీ ఎవరికి ఎవరు చుట్టాలు? ప్రాణాలే సొంతంకాని ఈ జీవితం రైలు ప్రయాణం లాంటిది ఎవరి గమ్యంరాగానే వారుదిగిపోయినట్టే ఇదీనూ" అని మరోసారి -

"ఒరేయ్ మహేషూ! ప్రపంచంలో ఏ వస్తువూ నీది కాదని ఆలోచించాలి అప్పుడు దానికి దూరం అ నప్పుడు కష్టం కలగదు గీతలో కృష్ణ పరమాత్ముడు ఏమన్నాడు? అన్నింటికీ కారకుడు తనే నన్నాడు మనం కేవలం నిమిత్త మాత్రులమన్నాడు. కష్టాలకి కృంగిపోవద్దన్నాడు సుఖాలకి పొంగిపోవద్దన్నాడు-" అంటూ ఒకరోజు

"ఒసేయ్! శారదా! ఇదంతా విధివిలాసం తల్లీ మన చేతులో ఏమీ లేదు ఆ భగవంతుడు ఆడించే నాటకంలో పాత్రధారులం. స్టేజిమీద పాత్ర ముగియగనే మరుగయిపోయే నటుల్లాగ, ఈ లోకంలో మనబాధ్యత తీరిపోగానే, రమ్మని పిలిచే భగవంతుని పిలుపు అందుకుని వెళ్ళిపోవాలి అంతే" అని మరొక రోజూ వచ్చి చెప్తూండేవారు.

తనదాకా వస్తేగానీ

ఆ విషయాలన్నీ నాకు ఏం అర్థం అవుతాయి? భాష రానివాడికి ఆ భాషలోని గ్రామరు బోధిస్తే అర్థం అవుతుందా? "అక్కా! ఆవిడేమిటి అంటోంది?" అంటూ అడిగేవారు నన్ను వచ్చి చెప్పండే దాన్ని.

నేను వచ్చి పదిహేను రోజులయింది. పిల్లలు కాస్త దారిలో పడ్డారు కనుక, నేను వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను ఆ రోజే మావారి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. ఆయన ఓ ఇరవై రోజులపాటు ఏదో విషయాలు సేకరించడానికి ఆలిండియా స్టడీ టూర్‌కి వెళ్తున్నారట వాళ్ళ బాస్‌తో కలిసి కనుక ఇప్పుడు బయలుదేరి వెళ్ళినా అక్కడ ఒంటరిగానే ఉండాలి కనుక ఆయన మళ్ళీ తిరిగివచ్చేవాకా ఇక్కడే ఉండాలని నిర్ణయించుకుని ఆ విషయం ఆయనకు తెలియ చేశాను

ఇంకో పదిరోజులు గడిచాయి ఓ రోజు ఆ కాంతమ్మగారి తల్లి చనిపోయిందన్న మరో దుర్వార్త వినవచ్చింది కాంతమ్మగారి తల్లికి ఎనభై ఏళ్ళుంటాయి పండు ముసలి కళ్ళు కన్పించవు ఆవిడకు కాంతమ్మగారొక్కరే సంతానం కావడంతో ఆవిడ కూతురి దగ్గరే ఉంటుందిఎప్పుడూ. ఆ కాంతమ్మగారి తల్లి "భగవంతుడు నన్ను ఎప్పుడు తీసుకుపోతాడురా బాబూ!" అని రోజుకోసారి అనుకునేదావిడ. ఇన్నాళ్ళకు ఆవిడ మొర భగవంతుడు ఆలకించాడన్న మాట

ఊర్లోనేఉండి ఆవిడ్ని చూడడానికి వెళ్ళకపోతే బాగుండదని వెళ్ళాను. కాంతమ్మగార్ని

చూసి ఆశ్చర్యపోయాను.

ఏడ్చి ఏడ్చి ఉంది కాబోలు కళ్ళు ఉబ్బి పోయి ఉన్నాయి. ఏడ్చి ఏడ్చి రొంప పట్టింది కాబోలు, ముక్కు అస్తమానం చీదుకుంటున్నారు అంతకన్నా గొప్ప విషయం ఆవిడ గొంతెత్తి ఏడుస్తూ, మధ్య మధ్యలో తల్లితో దుఃఖంలో మాటాడుతున్నారు–

"అమ్మా నన్నువదిలి వెళ్ళి పోయావుటే? ఇంక నేను ఎలా బ్రతుకనే?" అనీ, "అమ్మా! నన్నూ నీతోనే తీసు పోవల్సిందికదే!.." అనీ, "ఓసేవ్ అమ్మా! నీవుకాక ఈ లోకంలో ఎవరున్నారే? ఇప్పుడు నేనేంకావాలే?" అనీ,

"నాకింత అన్యాయం చేస్తావుటే? ఈ గర్భశోకం ఎలా భరించనే?" అనీ గుండెలు కొట్టుకుంటూ ఏడుస్తున్నారు ఆవిడ భర్త ఓదార్పులు విడను శాంతింపచెయ్యలేక పోతున్నాయి.

ఆవిడను ఓదార్చాలన్న విషయం మరచి పోయి ఆలోచనలో పడ్డాను – పోయిన మా పిన్నికోసం బాధపడుతున్న చిన్నపిల్లలకు ఎన్నెన్ని కబుర్లు చెప్పింది! అలాంటిది ఈ రోజు ఆవిడ ఎందుకింత బాధపడుతోంది? పదేళ్ళ చిన్నపిల్లల్ని తల్లి కోసం ఏడ్వవద్దని ఆవిడ చేస్తున్న పని ఏమిటి? చనిపోయిన ఈవిడ తల్లి పండు ముసలి ముందు చని చూడవలిసిన భవిష్యత్తు లేదు కానీ మా పిన్నికిఅలా కాదే!

కానీ ఇంకా బోలెడు భవిష్యత్తు, అనుభవించాల్సిన సుఖాలూ దూరం చేసుకుని, మా పిన్ని పోయింది ఈవిడ మనవల్ని ఎత్తుకుని, ఎన్నో జీవిత అనుభవాలని రుచి చూసి పండి, తల్లికోసం ఏడుస్తుంది పదేళ్ళ పిల్లలు తల్లి కోసం ఏడ్వడంలో ఆశ్చర్యం, అసహ్యం ఏముంది?

"తల్లంటే అపురూపమైన వస్తువు లాంటిదే. దాన్ని పోగొట్టుకుంటే ఎలాంటి వాళ్ళయినా ఏడ్వడంలో తప్పులేదు. ఈ కాంతమ్మగారిది కూడా తప్పులేదు కానీ ఎదురు వాళ్ళను ఆ పని చెయ్యవద్దనడం తప్పు అంత మాత్రాన ఏడుస్తున్నవాళ్ళని ఓదార్చవద్దని కాదు నా ఉద్దేశ్యం. ఆ ఓదార్పులో కూడా అర్థం ఉండాలి"


చివరకు నోరు పెగల్చుకుని అన్నాను–

"ఏమిటి కాంతమ్మగారు, ఇంత వయసుండి మీరు కూడా? ఒకళ్ళకు చెప్పవలసిన వాళ్ళు... ..."

ఆవిడ నా వైపు చూశారు.

"ఈ జీవితం మొదలుపెట్టేశాక వెళ్ళి, బోరుకొట్టి చివర చూడకుండా వచ్చేసిన సినిమా లాంటిది రైలు ప్రయాణం లాంటిది గీతలో కృష్ణ పరమాత్ముడు ఏమన్నాడో మీకు తెలియదా? స్టేజిమీద పాత్ర ముగియగానే మరుగైపోయేనటుల్లాంటివాళ్ళంకదా!" అని ఓదార్చి వచ్చేశాను. ఆవిడ నాకేసి గుర్రుగా చూడటం గమనించక పోలేదు.

ఇది జరిగి చాలా ఏళ్ళయినా, ఎవరైనా మరణించిన వార్త వింటే కాంతమ్మగారు గుర్తు వస్తారు నాకు.



అమెరికా ప్రేమ!

అమెరికాలో ఒకబ్బాయి ఓ అమ్మాయిని పిలిచి మనిద్దరం మొగుడూ పెళ్ళాలుగా వుందామా అని అడగవచ్చుట. ఆమెకిష్టమయితే సరే అంటుందట. యిష్టం, మోజు తీరిపోయాక ఓ రోజు బ్రేక్‌ఫాస్ట్ వద్ద ''మనిద్దరం యిహ విడిపోదామా'' అని సంప్రదించుకు ఎవరి పెట్టే బేడా వాళ్ళు సర్దుకుని వెళ్ళిపోవచ్చుట. ఇటీవల సుపీరియర్ కోర్టు జడ్జి ఆర్థర్ మార్షల్ గారు విచారించి నిర్ణయం చేశారట. దాని ప్రకారం పెళ్ళికాని అమ్మాయినో అబ్బాయి తన భార్యగా కొన్నాళ్ళుంచుకుని ఆనక ''నీ పెట్టే బేడా సర్దుకో'' అంటే ఆ మగవాడామెకు భరణం యిచ్చి తీరాలట. ఈ చట్టం కేవలం కాలిఫోర్నియాకు మాత్రమే చెల్లుతుందట.

చెత్తకుండీలో ఆన్సర్ పేపర్లు!

వారణాసిలోని చెత్త కుండీలో ఓ పెద్ద కాగితాల కట్ట కనిపించింది, రోడ్డు శుభ్రంచేసేవాడు ఏమిటది అని తీసి పోలీసు స్టేషనుకు చేర్చాడట. ఆ కట్టలో కాన్పూరు విశ్వవిద్యాలయం నిర్వహించిన బి. ఏ. సోషియల్ సైన్సు సమాధాన పుస్తకాలు 48 వున్నాయట. ఈ పరీక్ష మే 23న నిర్వహించారట అంత ఎర్లీగా వీధిపాలయ్యాయిగా! ఆన్సరు బుక్కులు రోడ్డు కెలా చేరాయి! దేవుడ్రకసి కదా ఎవరో బైటకి గిరాటేసుంటారు ఇలాంటి పెస్సిమిస్టుల దగ్గర కసి, యూపీ!

బెంగాలీ దర్శకునికి ఫాల్కే అవార్డు

దాదాసాహెబ్ ఫాల్కే బహుమతి యీ ఏడు బెంగాలీ చిత్ర దర్శకుడు బుద్ధ దేవదాస్‌గుప్తాకు వచ్చిందట. ఆయన నిర్మించిన ''దూరత్వ'' [దూరము] అనే సినిమా అట యీ బహుమతికి కారణము.

పాట్పూరి డైరి

పొదాల్లో వెయ్యి నాచేలు!

ఢిల్లీనుంచి ప్రయాణికుల విమానంలో బొంబాయిలో ఆగిన ఓ యువకుణ్ణి కస్టమ్స్ శాఖ వారనుమానించి అతని పెట్టే, బేడా సోదాచేస్తే ఎలక్ట్రానిక్ వాచీలు ఓ వెయ్యి వున్నాయట. అంతే గాక ఇంటర్ గేటెడ్ సర్క్యూట్స్‌తో వారెంగాంధలు కూడా వున్నాయట. ఈ సరుకు కొనడానికి బయట వున్న వ్యక్తినీ, యీ వ్యక్తినీ అరెస్టు చేసి, చెరో లక్ష రూపాయలు చొప్పున జామీను మీద వదిలేశారట.

పరీక్ష హాలులో రివాల్వర్‌కి లొంగిన కత్తి!

పంఢర్‌పూరుకు చెందిన జర్పుగూడా అనే వూరిలోని ఓ స్కూల్లో పరీక్షలు జరుగుతున్నాయట. ఒక విద్యార్థి చూచి కాపీ కొట్టడం కని పెట్టిన ఉపాధ్యాయుడు గమ్మున వెళ్ళి పట్టుకుంటే ఆ విద్యార్థి హహ్హ అని నవ్వి మొలలోంచి కత్తి బయటకు లాగి ఝళిపించాడట. అంతకు తక్కువ తినని ఆ ఉపాధ్యాయుడు తెలుగు సినిమా విలనుకు రెట్టింపు నవ్వి హహ్హహ్హ అని జేబులోంచి రివాల్వర్ తీసి కత్తి కింద పడేసి లొంగిపో అన్నాడట సింపుల్‌గా! ఆ సీను చూసి హాల్లో అందరూ తమ తమ సినిమా నాలెడ్జితో పెన్నులూ వగైరా క్రింద పారేసి చేతులెత్తి నిలబడ్డారట. అడక్క పోయినా! పంఢర్‌పుర్!

రామ మందిరంలో నమాజు

వారణాసిలో ఆర్.ఎస్.ఎస్. సభ ఒక రామ మందిరంలో ఏర్పరచారట. ఆ సభకు ముస్లిములు కూడా వచ్చారట. సభ చర్చలు అనుకున్న టయిము దాటినందువల్ల, కాస్సేపు చర్చలకు ఒక కామా పెట్టి, ముస్లిములను అక్కడే నమాజు చేసుకో మని కార్యనిర్వాహకవర్గం తగు ఏర్పాట్లు చేశారట. ముస్లిములందరూ ఎంచక్కా ఆ రామమందిరంలో నమాజు చేసుకున్నారట. ఈశ్వర్ అల్లా తేరేనామ్!

చివరిరోజుల్లో ఇందిరపై భుట్టో అభిప్రాయం!


జైలులో చివరి రోజులలో తన కథ రాసుకున్న జుల్ఫికర్ అలీ భుట్టో అందులో ఇందిరా గాంధి గురించి రాసిన విషయాలలో ''ఇందిరాగాంధి తన పదేళ్ళ పాలన కాలంలో పాకిస్తానును, ముస్లిములను నానా బాధ పెట్టారు. పండిట్ నెహ్రూ డెమొక్రటిక్ అభిప్రాయాలున్నవారు. అన్ని విషయాలలోనూ శ్రీమతి గాంధి తన తండ్రికి భిన్నమైన అభిప్రాయాలూ, గుణాలు వున్నవారు. తాను పాలనుండి తొలగింపబడ్డాక ఆవిడనామీద సానుభూతి చూపారు. కానీ నేనావిడచక్కని పెర్సనాలిటీకి, వాక్చాతుర్యానికి ముగ్ధుడనవుతుండే వాడిని. నేను మొరార్జీకి మాత్రం వ్రాయలేదు. సమ్మ మట్టు పెట్టే విషయంలో ఆయన జనరల్ జియాతో ఏకీభవించారు. వారిద్దరూ సంప్రదించుకున్నారు'' అని వున్నదట.

ఇల్లు వదిలిన అమ్మాయిపై పదిమంది అఘాయిత్యం!

కొటాకు చెందిన రాత్‌భటా అనే గ్రామంలో ఓ పదహారేళ్ళమ్మాయి ఆరో క్లాసు పరీక్ష తప్పి తన తలిదండ్రులు చితక బాదుతారేమోనని భయపడి, యిల్లు వదిలి పారిపోదలచి, పొలాలవైపు బయలుదేరేసరికి దారిలో అయిదుగురు వ్యక్తులామెను పట్టుకుని, ఓ గుడిశలోకి లాక్కుపోయి, అక్కడ రాత్రంతా ఆమెను తనివితీరా అనుభవించి పొద్దున్నే చెక్కా పోయారట. ఆమె గతం తల్చుకుని ఏడుస్తూ యింటి వైపు బయలుదేరే లోగా మరో అయిదుగురామెను ఓ గడ్డివాము వెనక్కు లాక్కుపోయి, బలాత్కరించి, రాక్షసంగా అనుభవించి, స్పృహ తప్పిన ఆమెను ఓ రిక్షాలో వేసుకుని అమ్మెయ్యడానికి బయలుదేరితే పోలీసులనుమానించి వారినరెస్టు చేసి, ఆమెను నారీశాలకు తీసుకుపోయారట.

''సంతోషావకాశము''!

''సంతోషావకాశము'' అనే పుస్తకం శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వ్రాశారట. అందులో ఆవిడ శ్రీమతి గాంధిని గురించి, ఎమర్జన్సీ గురించీ, సంజయ్ గాంధిని గురించీ వ్రాశారట. శ్రీమతి గాంధి తన కొడుకును గొప్ప వాడుగా చేయడానికి ప్రయత్నించడం అనే తప్పు



చేశారని, దాంతో ఆయన తాను ఆ దేశపు వారసుణ్ణి అని తలచి విర్రవీగారని శ్రీమతి పండిట్ వ్రాశారట. చైనాతో 1962 వ సంవత్సరంలో యుద్ధకాలంలో అప్పటి డిఫెన్సు మంత్రి కృష్ణమీనన్ దేశానికి ఎమర్జెన్సీ మంచిదని సూచించినా, పండిట్ నెహ్రూ ఒప్పుకోలేదనీ, పౌర హక్కులను ఆపే అధికారం ప్రజా ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారనీ, ఆయన కూతురయిన గాంధీ ఆ విషయాన్ని తలక్రిందులు చేసి, ఎమర్జెన్సీ పెట్టారనీ, ప్రజా ప్రభుత్వం ఎంచక్కా కొనసాగుతోందని ప్రపంచాన్ని మభ్య పెట్టి చూశారని కూడా ఆవిడ ఆ పుస్తకంలో వ్రాశారట. తన వీధి గుమ్మంకూడా ఆ రోజులలో కాపలా లేకుండా లేదనీ, నను ప్రభుత్వ గూఢచారులు రోజుల్లో వెంటాడారనీ, ఆవిడ వ్రాశారట. ●

శ్రీ జలగం హెచ్చరిక :

మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మే 17వ తేదీన ఎల్లిపో క్రమశిక్షణ గోష్ఠినుద్దేశించి చేసిన హెచ్చరిక ప్రజాస్వామ్య ప్రేమికులందరూ మననం చేయదగింది. పోలీసులు ప్రభుత్వాన్ని కూల్చివేసే పరిస్థితి ఏర్పడనివ్వరాదని, అలా చేస్తే ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని ఆయన అన్నారు. పోలీసులలో క్రమశిక్షణారాహిత్యాన్ని కఠినంగాఅణచి వేయడం అవసరం. కాని వారి సంక్షేమం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందనే విశ్వాసం వారికి కలిగించడంకూడాముఖ్యం. అని ఆయన నొక్కిచెప్పారు. పోలీసులకు కచ్చితమైన పని గంటలు, వేళలు లేక గమిస, ప్రత్యేకబత్తెం చెల్లించే విషయం ప్రభుత్వం పరిశీలించాలని ఆయన సూచించారు.

నకిలీ సర్టిఫికెట్లు :

చదువు తిన్నగా చదవక్కరలేదు. పరీక్షలో కాపీకొట్టి గట్టెక్కవచ్చు. ఇలాంటి శ్రమ కూడా విద్యార్థులకు కలిగించకుండా ఉస్మానియా విశ్వ విద్యాలయం మాజీవ్యాను పియ్యదు బాషా మొయి నుద్దీన్, అతని సహచరుడు మహమ్మదు వహీరుద్దీన్ ఒక పద్ధతి కనుగొన్నారు. విద్యార్థుల నుంచి పదిరూపాయలు మొదలు 500 రూపాయిల వరకు పుచ్చుకొని రకరకాల డిగ్రీలు, డిప్లొమాలు యోగ్యతాపత్రాలు జారీచేయడం. ఈ వ్యాపారం ఆరేళ్ళుగా సాగుతున్నది. పాపం! వీరిద్దరూ మే 24న పోలీసులు అరెస్టు చేశారు. మొయినుద్దీన్ ఇంటిపై పోలీసులు దాడిచేసి, రకరకాల డిగ్రీలు, డిప్లొమాల యోగ్యతాపత్రాలు, మార్కుల పత్రాల ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు ఫారాలను, విశ్వవిద్యాలయం ముద్రవున్న లోహపు దిమ్మలను, వివిధ కార్యాలయాల అధికారులకు సంబంధించిన నమూనా స్టాంపులను స్వాధీనం చేసుకొన్నారు. మాజీ వైస్ చాన్సలర్ శ్రీ జగన్మోహనరెడ్డి మున్నగు అధికారుల సంతకాలున్న ముద్రలను స్వాధీనం చేసుకున్నారు. మహమ్మదు వహీరుద్దీన్ ఇంటిపై దాడి చేసి, సర్టిఫికెట్లకోసం విద్యార్థులు తమ ఫోటోలతో సహా వ్రాసిన ఉత్తరాలను, వివిధ యోగ్యతా పత్రాల నమూనా ఫారాలను స్వాధీన పరచుకొన్నారు. ఈ విషయా

రచయితలకు మనవి

జూన్ ఒకటవ తారీఖు నుంచి తపాలా రేట్లు మారేయి. ఈ మార్పును గమనించి తదను గుణంగా తపాలా బిళ్ళలను అతికించి మాకు పంపే ఉత్తరాలు, బంగీలు పోస్టు చేసి రచయితలు పాఠకులు మాతో సహకరించాలని మనవి.

— సం.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

లకు నగర పోలీసు కమీషనర్ శ్రీ పవిత్రన్ మే 24వ తేదీన తెలిపారు.

మలోక తుఫాను భీభత్సం :

మే 12, 13 తేదీలలో కోస్తా ప్రాంతాలలో సంభవించిన పెను తుఫాను దాదాపు 600 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. దాదాపు 1000మంది మరణించారు. చాలా చోట్ల రైలుపట్టాలు, పట్టాలు కొట్టుకొని పోయాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సహాయ కార్యక్రమాలు ప్రారంభించాయి. తుఫాను దెబ్బకు తట్టుకుని నిలబడగల ఇళ్లను కోస్తా ప్రాంతంలో నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో 25 కోట్ల రూపాయల వ్యయంతో లక్ష ఇళ్ళు నిర్మిస్తారు. తర్వాత ఈ పథకం తక్కిన జిల్లాలకు విస్తరింపబడుతుంది.

తిరుపతి దేవస్థానానికి స్వతంత్ర ప్రతిపత్తి :

తిరుమల తిరుపతి దేవస్థానం స్వతంత్రసంస్థగా రూపొందింది. దీనిపాలన వ్యవహారాలకు విడిగా చట్టం చేస్తారు. అంతవరకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆర్డినెన్సును గవర్నరు కె. సి. అబ్రహాం మే 18వ తేదీన జారీ చేశారు. 18 మంది సభ్యులతో బోర్డు ఐదుగురితో నిర్వాహక సంఘం నియమిస్తారు. ఈ రెండింటికీ ఒకరే అధ్యక్షులు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు బోర్డుకు, నిర్వాహక సంఘానికి కార్యదర్శిగా వుంటారు. నూతనాధ్యక్షుని నియామకం జరిగే వరకు డాక్టర్ ఎన్. రమేశన్ తాత్కాలిక అధ్యక్షులుగా వుంటారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికున్న అధికారాలన్నీ బోర్డుకు, నిర్వాహక సంఘానికి వుంటాయి. ఈ ఆర్డినెన్సు వల్ల తిరుపతి దేవస్థానం వారు శ్రీ వేంకటేశ్వర శిల్పాచార సంస్థను నెలకొల్పడానికి, దేశ విదేశ వేదవిద్వాంసుల పరిశోధన జరపడానికి వీలుగా అఖిలభారత వేదాధ్యయన పరిశోధన సంస్థను నెలకొల్పుతారు.

రాష్ట్రపతి విడిది :

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి మే 20వ తేదీ ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాదు వచ్చి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో దిగారు. రాష్ట్రపతి ఎనిమిది వారాలపాటు ఉంటారు. ఇటీవల సంభవించిన పెనుతుఫానువల్ల కష్టనష్టాలకు గురి అయిన వారికి సహాయం చేయడంలో పార్టీలు, ప్రాంతీయపక్ష పాతాలకు అతీతంగా ప్రవర్తించాలని రాష్ట్రపతి ప్రజలను కోరారు. రాష్ట్రపతి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వుంటూ, రెండు నెలలపాటు దక్షిణ భారతంలో పర్యటన జరుపుతారు. వచ్చినరోజు విమానాశ్రయంలో ఆయనకు పలువురు మంత్రులు, ప్రజానాయకులు, ఘన స్వాగతం ఇచ్చారు.

శ్రీ అబ్బాస్ పిలుపు :

ప్రముఖ పత్రికా రచయిత, శ్రీ ఖ్వాజా అహమ్మదబ్బాస్ మే 13వ తేదీన ప్రారంభమయిన యువజన సదస్సులో ప్రసంగిస్తూ వామపక్షాల ఐక్యసంఘటనను నెలకొల్పడానికి యువకులు కృషి చేయాలని కోరారు. దేశంలో పెరిగిపోతున్న పేదరికాన్ని, దోపిడీని నిర్మూలించడానికి యువ కార్యకర్తలు ఆయా పార్టీల నాయకులపై నిర్దిష్ట కాలంలో పూర్తిచేయగల కార్యక్రమాల అమలుకు ఒత్తిడి చేయాలని ఆయన అన్నారు. అవినీతిపరులైన కార్మికనాయకులను, సంఘవ్యతిరేకులను బహిరంగంగా జనం ముందు పెట్టే బాధ్యత యువజనులదని ఆయన అన్నారు. పెద్దలసలహాలన్నైనా యువతరం ప్రశ్నించకుండా, పరిశీలించకుండా ఆచరించరాదని ఆయన సూచించారు. సదస్సుకు 1057 మంది ప్రతినిధులు వచ్చారు. శ్రీ సి. చంద్రప్పన్ అధ్యక్షత వహించారు. ప్రారంభంలో డాక్టర్ రాజా బహదూర్ గౌడ్ స్వాగతం చెప్పారు.

ఉపశ్రుతి :

చాలనాళ్లను కలుసుకున్న ప్రముఖ రచయిత శ్రీ వాకాటి పాండురంగారావుతో మాట్లాడుతూన్నప్పుడు చేతిలో చిన్న కాయితం పుచ్చుకొని ఎవరో పెద్దమనిషి వచ్చి మాట్లాడి వెళ్లి పోయాడు. అయిన పోగానే పాండురంగారావు "చందాసాహెబేమోనని గాభరా పడ్డాను." అన్నారు. "వాడెవడు" అన్నాను కుతూహలంతో. "మీకు తెలీదు? చందా కోసం యాచించేవాడు చందాసాహెబ్. పెద్ద హోటళ్లలో 'టిప్పులు' తీసుకొనేవాడు టిప్పుసుల్తాన్," అన్నారు పాండురంగారావు, తర్వాత, నవ్వడం నావంతయింది.



మే 18 న వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి సమక్షంలో చి. సౌ ప్రసన్నకుమారి (శ్రీ విప్పకుల గోపాలకృష్ణమూర్తి, డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్, ఆం. ప్ర కుమార్తె), చి. సుధీర్ భాస్కర్ (శ్రీ ఆకెళ్ళ సోమప్పశాస్త్రి కుమారుడు) ల వివాహం జరిగింది.

ప్రశ్నావళి!

రమాలక్ష్మి

శ్రీనాథ్ జనగామ

రమాలక్ష్మిగారూ మీరు మీవారిని ఎంతిచ్చి కొన్నారు ?

మేరుపర్వతాన్నీ మనస్సునీ కూడా ఎవరూ కొనలేరు శ్రీనాథ్. మనస్సుని మనస్సుతోనే కొనగలం— మేరు పర్వతాన్ని యింకో మేరువు కొనాలి గాని యిసప్పెట్టెలు కొనలేవు. డబ్బుకీ ప్రేమకీ—పెళ్ళికీ కాదు ముడివేయడం. ప్రేమకీ, పెళ్ళికీ ముడి వేయడం నేర్చుకోండి.

అబద్ధాన్ని నిజంకంటే ఎక్కువగా మాట్లాడకల వారిని ఏమనాలి ?

మాట నేర్పరులు .

టి. ఏ ఏస్. గుడివాడ.

జాతి మత ప్రసక్తి లేని రాజ్యం అంటూనే ప్రతి అప్లికేషన్‌లోనూ జాతి కులం అడుగుతారు దేనికి?

లెక్కలకోసం! అంటారు అవి రాయకుండా వదిలేస్తే దరఖాస్తు ఫారమ్ పూర్తిగా నింప లేదని పారేస్తారు!

కె ఆర్., కె ఎస్ కె జె; కె హెచ్ విత్తూ తు.

కోరికలే గుర్రాలైతే, వూహలకే రెక్కలు వస్తే ఏమవుతుంది ?

సాగనలు గాడిదల్లాగా ప్రవర్తిస్తారు దీదీస్!

రీటా కేశాలంకరణ పోటీలో మిమ్మల్ని న్యాయ నిర్ణేతలు నియమించడంలో వారి ఉద్దేశ్యం?

బహుశా నాది పరీ పొట్టి జుట్టు అనీ లాగా దొంగ పేతోనో, నారు పేరులోనో పోటీలో పాల్గొననని అనుకుని ఉంటారు!!

తను చెప్పుచేతలలో లేని జీవితంపై మానవునికి ఎందుకింత ప్రయాస ?

ఈ భూమ్మీద జీవితం అతని చేతుల్లోనేగా ఉన్నది !

సాటి మానవుణ్ణి ఐంబం వాలంటే ఏం చేయాలి? వెనక గోతులు తవ్వకూడదు. తిన్నింటి వాసాలు లెక్కెట్ట కూడదు. ఈ రెండూ చేయకుండా ఎలాగైనా పోటీపడి కొట్లాడుకుని త్రికవర్తిలో విజయ కిరీటం ధరించండి. ఎవరు వద్దంటారు ?

యు ఎల్ వి ఖాళ్ళేటి కుర్రు

ఇష్టం ముండి పెళ్లి చేసుకొని చిత్రహింసలు పెట్టే మగవాడిని ఏమనాలి ? ఆ పిల్లదాని కన్న వారికి ఏం చెప్పాలి ? ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి?

విడాకులు ! ధైర్యంగా నిలబడి మీస్వేచ్ఛ మీరు సంపాదించుకోవాలి. నిజంగా అభిమానించే కన్న వారిండుకుబాసటగా నిలవాలి. ఏ ఆడపిల్లో అత్తింట చిత్రహింసలు పడదగ్గ రోజులు రావు— యివి.

డి. జె ఆర్ బాగన

సుఖ దుఃఖాలతో సాగే సంసారనౌక చివరి దశలో మునిగిపోతుంది. చివరి దశలో మనకి కదిపే శక్తి సాగర్హ్రం పెరగాలిగాని హఠాత్తుగా నౌక మునిగి పోవడం ఏమిటి ?

అదే జీవితం. జీవన సాయం సంధ్యా సమయానికి నౌకని ఒడ్డుకు చేర్చలేగాని, ఇంకా సాగి ఏదో పోగు చేసుకుందామనే అత్యాశ మానవుణ్ణి యిలా ముంచుతుంది.

జె. ఆర్. హాల్యూరు.

స్త్రీ చెడితే పుట్టింటికి, పండు చెడితే కుప్ప తొట్టికి, మరి పురుషుడు చెడితే—

బజారు పాలు !

టి. ఏ. ఆర్. ఏమ్. గుడివాడ.

భార్యాభర్తలు సమానత అన్నప్పుడు భార్య భర్తని ఏమండీ అని గౌరవించడం భర్త ఏమే సేయ్ అని పిలవడం— ఎందుకీ వ్యత్యాసం.

అది మన తెలుగువాళ్ళలోనే ఇంకా మిగిలి పోయింది. అది మరి పల్లెటూరి వాతావరణం వదిలక అనుతాపురతనంచి తొర్నగా అమెరికా వెళ్ళినా యీ ధోరణి మారడం లేదు. వారిలో అతడుకే చాలా మందికి చదువు సంస్కారాన్నీ యివ్వడం లేదు అవడం.

సాధారణంగా బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉంటాయి. మందులుండవు ఎందుకు ?

బాక్సు ఉండి తీరాలని రూలు. లేకపోతే లైసెన్సు యివ్వరు. అంచేత పబ్బం గడుపుకోండుకు బాక్సు. ప్రమాదంలో ఏ బాధన్నా పడేది ప్రయాణికుడే కదా ! అది వాడి ఖర్మ !

డి జె ఆర్ విశాఖపట్నం.

కోటిగాడు చాలా బాగా రాశారు. రొమాన్సు లేకుండా రాయడం ఈ రోజుల్లో సాహసమే.

అచ్చుకి పుచ్చుకున్న వారి అభిరుచిని అభినందించాలి అందుకు. కనీసం వూహల్లోనైనా మా లక్ష్మికి కోటికి ప్రేమ పెట్టే ఉండాలి అనీ, ఇందిర కృష్ణలు పూర్వ గాథ కూడా జోడిస్తే నవల పెరిగేది కదా అనీ — చాలా మంది సూచించారు. నవల దిండు సైజుకి పెంచడం, పలచ రంగుల డీప్ సంఘటనలు సృష్టించడం— ఇవేం ఆనవలలో పడదు సినిమా అయితే అవి జోడించాలి గాని— పాఠకుని వూహల్లో కోటిగాడి పట్ల సానుభూతి కాదు, సహకరించాలన్న కోరిక లేవనెత్తడమే— ఆ నవల ప్రయోజనం. బడుగు ప్రజని ఉద్ధరించడానికి పరాయి దేవుడు రాడు. కిరాయి నాయకులు బయలు దేరుతారు అంతే. ఏ జాతినైనా మేల్కొల్పాలంటే— ఆ జాతి మానిక మారాలి. ఏ ఒక్కడో పైకొచ్చి 'మీరంతా ఇలాగే ఉండండి మిమ్మల్ని నేను ఉద్ధరిస్తాను.' అని తన పబ్బం గడుపుకొనే ప్రమాదం ఉంది. ఏ మంత్రి పదవో అంది పుచ్చుకుని 'తెలివి మీరితే నీళ్ళు వోట్లు యివ్వరు ఎర చూపి ఇలాగే ఉంచాలి'అని ఇస్తానిస్తా, చేస్తాచేస్తా అంటూ వాడుకునే ప్రమాదం ఉంది. అలాంటి వారికి సమాధానంగా తన జాతిని మేల్కొల్పి రించి, ధైర్యం చెప్పి— నిలబెట్టకల నాయకులాంటి కోటిగాళ్ళు రావాలి.


ఎన్. పి. ఆర్. హెచ్ టి. పర్లాకిమిడి

హేమపుత్ర చాలాకాలంగా చాటుమాటు వ్యవహారం సాగుతోంది. ఆమె అంగీకారంతోనే తాళికట్టాలని ఎందుకు దాపరికం తియ్యడం?! చాటుమాటు వ్యవహారానికి తాళిబొట్టు అనవసరం

కె జి ఆర్ కిసాన్‌నగర్


రోదసిలో మానవుడు నడక సాగించినా వేమన్న లేదని నా మిత్రుడు

తప్పటడుగులు వేసినాడు మానవుడు — రోదసిలో. స్పేస్‌వాక్ ప్యాసెంజర్‌లో చూడలేదా?! అలాంటివి పట్టదా?





ప్రతి టార్చి ప్రత్యేకమైన అవసరాన్ని బట్టి
బడ్జెట్ ననుసరించి డిజైను చేయబడినవి.
స్త్రీల హేండ్ బ్యాగ్‌లలో చక్కగా
సరిపోయే వివిధ రంగుల చిన్న టార్చిలు.
ముచ్చటైన టార్చిలు పెన్‌క్లిప్పుతో
జాకెట్ పాకెట్‌లో సులువుగా తీసుకు
వెళ్ళేందుకు.ఇత్తడి టార్చిలు జీవితకాలానికి నమ్మకంగా
పనిచేస్తాయి. తేలికైన అల్యూమినియం టార్చిలు
చూడటానికి అనువైనవి మరియు సులువైనవి.ఇంకా ఎన్నో
ఎవరెడి రేంజి నుండి ప్రతి ఒక్కరికి కావల్సినది ఉంది
మీకు కూడాను.



ఎవరెడి

మీ భద్రతకోసం ఈ రాత్రి మీకు ఎవరెడి టార్చి అవసరమవుతుంది
అది ఉండటం మీకు చీకట్లో మరో రెండు కళ్లు ఉన్నట్లుగా ఉంటుంది

వంటలు

కొబ్బరి వడలు

కావలసిన వస్తువులు :- ముదురు కొబ్బరికాయ 1, మినపప్పు పావుకేజి బియ్యం 200 గ్రా. పచ్చిమిర్చి 10, చిన్న అల్లం ముక్క, ఉల్లిగడ్డలు 6, జీలకర్ర టీస్పూను, తగినంత ఉప్పు, డాల్డాగాని; రిఫైన్డు ఆయిలుగాని అరకేజి


తయారుచేయు విధానం :- ముందుగా మినపప్పు, బియ్యం కలిపి 3 గం సేపు నానబెట్టాలి తరువాత కడిగి గారెలపప్పు మాదిరిగ జీలకర్ర ఉప్పువేసి ముద్దగా రుబ్బాలి ఉలి పచ్చిమిర్చి, అల్లం చెక్కులా తరిగి ఆ ముద్దలో కలపాలి కొబ్బరికోరు వేసి మరొకసారి కలిసేటట్లు ఆ ముద్ద రుబ్బాలి బాణలిలో నూనె బాగా మరగనిచ్చి చిన్న అరటాకుకు నూనె రాసి వడలుగా వత్తి నూనెలో బాగా వేగనివ్వాలి. ఈ వడలు వేడిమీద సాయంకాలం టిఫిన్ క్రింద నువ్వులపప్పు చెట్నీతో తింటే చాలా రుచిగా వుంటాయి. —రమణా ప్రకాష్.

అటుకుల దోశెలు

కావలసిన వస్తువులు :- అటుకులు — అరకిలో, మజ్జిగ – 2 కప్పులు, బియ్యం — అరకిలో, ఉప్పు — తగినంత, యింగువ — కొంచెం, పచ్చిమిర్చి – ఒక చెటాకు, కొత్తిమీరి – ఒక కట్ట, జీలకర్ర – 2 చెంచాలు.

చేయు విధానం :- మొదట అటుకులు శుభ్రం చేసి, అటుకులూ, బియ్యము కలిపి నానపొయ్యాలి. యివి బాగా నానినాక, మంచిగా కడిగి గట్టిగా మెత్తగా రుబ్బుకోవాలి. తరువాత, ఈ రుబ్బిన పిండిలో పుల్లటి మజ్జిగపోసి బాగా కలిపి, ఉప్పు, యింగువ, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీరి, జీలకర్ర వేసి బాగా కలపాలి ఆ తరువాత ఈ పిండిని పల్చగా దోశెల్లా వేసుకుని అందులోకి కారప్పొడికాని, అల్లప్పచ్చడి కాని నల్చుకుని తింటే నిజంగా అద్భుతంగా మహా రుచిగా ఉండి, తిన్నకొద్దీ యింకా తినాలనిపించేలా ఉంటాయి

జి రామలక్ష్మి



బ్రతుకు తెరువు

కొండముది రుక్మిణీదేవి

"పాపిష్టిదానా! ఎన్నాళ్ళ నుంచో కాపాడు కుంటూ వస్తున్న వస్తువును 'నీ మొహాన పెట్టుకున్నావు గదే!'' పొయిలో పుల్లలు ఎగసనదోస్తూ వందోసారి అన్నది ఆదిలక్ష్మి.

"నీ తెలివితక్కువ తనానికి దాన్ని అంటావు దేనికి? అశుభం, శుభం తెలీని పిల్ల దాన్నేమీ అనకు'' అంటూ భార్యమీద విరుచుకుపడ్డాడు శంకరం.

"నిజమేలెండి నా తెలివితక్కువ తనమే! లేకపోతే అందరిలాగా అప్పు చేయించుకునే దాన్నే...'' భార్య ఇహ అలా మాట్లాడుతూనే వుంటుందని, పని లేకపోయినా చెప్పు లేసుకుని బయటకు నడిచాడు శంకరం.

అతనలా వెళ్ళగానే ఆదిలక్ష్మి దొడ్లో వున్న తులసి చెట్టుకు నీళ్ళు పోసి, పొయికింద పుల్లలు ఆర్పి, వరండాలోకి వచ్చి కూర్చున్నది. నాలుగేళ్ళ నర్మద మంచం దిగి, "అమ్మా'' అంటూ తల్లి దగ్గరకు వచ్చింది అమాయకంగా. ఆ పిల్లను చూడగానే ప్రాణం తరుక్కుపోయినట్లనిపించి, చేతుల్లోకి తీసుకుని గుండెలకు హత్తుకుని, ముద్దుల వర్షం కురిపిస్తూ "పాపిష్టిదాన్ని, నిన్ని దెబ్బలు కొట్టాను'' అనుకున్నది స్వగతంగా. కూతురంటే అంతులేని ప్రేమ ఆదిలక్ష్మికి అవును మరి తను కాపరానికి వచ్చిన ఇన్నాళ్ళకు పుట్టింది తను కాపరానికి వచ్చి మూడు పదులు దాటినా పిల్లలు పుట్టకపోయేసరికి, తమకు ఇహ ఆ యోగం లేదేమో అనుకుంటున్న తరుణంలో నర్మద పుట్టింది అలాంటప్పుడు ఆ పిల్లమీద పంచప్రాణాలూ పెట్టుకోనటం వింతేమీ కాదు. కానయితే ఆ గారాల బిడ్డకు పొద్దున్నే వెండి గిన్నెలో పాలుపోసి ఇచ్చింది. ప్రతిరోజూ అలాగే ఇస్తుంది ఈ రోజు తను పరాకుగా వున్నది. నర్మద గిన్నె తీసుకుని, వీధిలోకి వెళ్ళింది. మరుక్షణంలోనే "అమ్మా! గిన్నె అబ్బాయి...'' అంటూ, వచ్చీరాని మాటలతో చెప్పింది. వెంటనే తను బయటకు వెళ్ళి చూసుకోకుండా ఎదురుగా వున్న పిల్లను చావబాది, ఆవేశం తగ్గాక బయటకు వెళ్ళి చూస్తే అక్కడ ఎవరూ లేరు తన నిస్సహాయతను, తెలివి తక్కువ తనాన్ని మరొకసారి ఆ పసిదానిమీద ప్రదర్శించి, చెయిచేసుకున్నది. తల్లిప్రేమను తప్ప ఆగ్రహాన్ని రుచిచూసి ఎరుగని నర్మద శారీరకంగా, మానసికంగా ఆ బాధ భరించలేక సొమ్మసిల్లి అలాగే పడుకుని నిద్దరపోయింది కూతురు ముఖంలోకి చూసిన ఆదిలక్ష్మికి కళ్ళవెంబడి నీళ్ళు వచ్చాయి. ఆ కన్నీటి పొరల మధ్య నుంచి, మాయమైన వెండిగిన్నె లీలగా కనిపిస్తున్నది ఆ వెండి గిన్నె ఈనాటిది కాదు అమ్మమ్మ అమ్మకు ఇచ్చింది. అమ్మ తనకి ఇచ్చింది కాపరానికి వచ్చేటప్పుడు అమ్మ ఇచ్చిందన్న అభిమానమే కాదు ఎన్నోసార్లు జీవితావసరాలకి ఆదుకున్నది ఆ వెండిగిన్నె కొత్తగా కాపరం పెట్టిన రెండు నెల్లకే అత్తగారికి సుస్తీగా వుందని టెలిగ్రాం వస్తే, వెళ్ళటానికి చేతిలో డబ్బు లేదు అప్పుడు ఆ గిన్నె ఆదుకున్నది ఆడబిడ్డకు పెళ్ళిచూపులప్పుడూ, మరిది కాలేజి ఫీజు కట్టినరోజూ, శంకరం యూనియన్ మీటింగుకు వెళ్ళినప్పుడు కూడా ఆ గిన్నెమీదనే డబ్బు తీసుకువచ్చారు అయితే తీసుక వచ్చిన ప్రతిసారి ఆ పని సానుకూలపడతూనే వున్నది.

అంతెందుకు ఆదిలక్ష్మి పసవించే రోజున చేతిలో వున్న వంద రూపాయలు మందులకు చాలకపోతే ఆ వెండి గిన్నెనే

బుల్లి సినీ-కామెరా!

ప్రపంచంలో అంతటిలో అంత తేలికయిన సినీ కెమెరాను, జపానులో తయారుచేసారు. టోకియోలోని ఫ్యూజీ ఫోటో ఫిల్ము క్రం పెనీవారు దీనిని రూపొందించారు. ఫ్యూజికా సింగిల్ ఎయిట్ మోడల్ అని దీనిని పిలుస్తారు. దీనిలోనే స్నాప్ ఫోకస్ ను అమర్చారు. ఇంత వరకు వున్న సినీ కెమెరాలతో పాటు బాగును పోకసును చేయడానికి వేరే యంత్రం విడిగా పని చేయవలసివచ్చేది. ఫ్యూజికా సింగిల్ ఎయిట్ కెమెరా 120 × 150 × 51 మిల్లి మీటర్లు వుంటుంది. మూడువందల యాభై గ్రాములు మాత్రమే బరువు. ఇంత తేలికయిన సినీకెమెరా ప్రపంచంలో ఇదిమాత్రమే.

బ్రతుకు తెరువు

మరొక వంద తీసుకువచ్చాడు శంకరం. ఆ తరువాత అర్జెల్లకుగాని, దాన్ని విడిపించుకోలేక పోయారు. అదీ నర్మద అన్నప్రాశనరోజు పట్టుపెట్టి ఆ గిన్నె తెప్పించింది లాను. ఒకరకంగా ఆ ఇంటికిస్థిరాస్తి ఆ వెండి గిన్నే! అలాంటి వెండిగిన్నె క్షణంలో మాయమైతే దివరికి మాత్రం బాధగా వుండదు.

"లేచి అన్నం పెడతావా ?" అన్న భర్త మాటతో ఈ లోకంలోకి వచ్చిన ఆదిలక్ష్మి, "రా ! అమ్మలూ" అంటూ కూతురి చెయ్యి పట్టుకుని తీసుకువచ్చి పీటమీద కూర్చోపెట్టింది.

"లక్ష్మి ! దాన్ని విలాకొట్టగలిగావు?! ఆ పసిదాని బుగ్గలెలా కంది పోయాయో చూడు" కూతురి వంక ప్రేమగా చూస్తూ అన్నాడు శంకరం.

అంతే ఆదిలక్ష్మి ఛర్రునలేచింది. "మీకే దానిమీద మహా ప్రేమవున్నట్టు, అయినా ఆ వెండి గిన్నెను అప్పుడే విట్టా మర్చిపోయారండీ ?! విన్నిసార్లు మీ అవసరాల్ని, పరువుని కాపాడింది. మూడు తరాల్నించి చేతులు మారిన గిన్నె, ఈనాటితో రుణం తీరిపోయింది. ఆ వెండి గిన్నెవుండి నన్నేదో వుద్ధరిస్తుందని కాదు. అందులో తినందే, తాగందే, నాకు అర్థక్కపోదు. ముందు ముందు మరెన్ని అవసరాలు వస్తాయో..?"

"నిజమే అనుకో ! పోయిన దాన్నిగురించి బాధపడి ప్రయోజనం ఏం వున్నది. మరొకటి కొనటానికి ప్రయత్నం చెయ్యాలిగాని." అనునయంగా అన్నాడు శంకరం.

ఆ మాట ఆదిలక్ష్మిని మరీ రెచ్చగొట్టింది.

" ఆ ! ఆ ! చాలా చేయించాములెండి. అన్ని చేయించుకోగా లేంది, ఈ ఒక్క గిన్నె పోతేమాత్రమేం ! అప్పుచేసి, పెళ్ళిచేసి అత్తారింటికి పంపిస్తే అన్నారు చీరైనా పెట్టలేరని చెల్లెలు తిరిగి చూడలేదు. తమ్ముడికి వారాలు కుదుర్చి, వెండిగిన్నె, నీళ్ళబిందె తాకట్టుపెట్టి జీతం కట్టి చదివిస్తే, ఆఫీసరైన తరువాత, నువ్వు చేసిందేంతలే .. అన్నట్టు మాట్లాడి వెళ్ళాడు. యూనియన్ మీటింగులకు చేతి చమురు వదుల్చుకుని, రాత్రనక, పగలనక తిరిగితే అవకాశం చూసుకుని, అందరూ పదవుల్లోకి వెళ్ళి మిమ్మల్ని అణగదొక్కారు. ఈ అనుభవాలే మనకు వంకీలు, వడ్డాణాలూ, ఇంకా వెండిగిన్నెలు కూడా నిక్కడ చేయిస్తాం!" నిష్ఠూరంగా అన్నది.

ఆదిలక్ష్మి అన్నదాంట్లో ఏ ఒక్కటీ అబద్ధం కాదు. అన్నీ నిప్పులాంటి నిజాలు. మరిప్పుడు తనేం చేయాలి? ఏం చేస్తే ఆ గిన్నె దొరుకుతుంది? ఆమె అన్నట్టు ఆ గిన్నెకీ, తమ జీవితాలకీ అవినాభావసంబంధం చాలా వున్నది. అలాంటిది...

"బాబా! ఈ గిన్నె..." అన్నమాటలు వినబడి శంకరం వీధి గుమ్మం వైపు చూశాడు. తమదే ఆ వెండిగిన్నె! పోయిందనుకున్న వెండిగిన్నె! కళ్ళు జిగేల్మన్నయ్!

"లక్ష్మి !" అంటూ పెద్దగా కేక వేశాడు. ఆ అరుపుకు ఆదిలక్ష్మి బయటకు వచ్చింది.

గుమ్మంలో పదేళ్ళ కుర్రాడు. చేతిలో వెండిగిన్నెలో, చినిగిపోయిన నిక్కరు తప్ప మరేమీలేదు వంటిమీద. అతని ప్రక్కనే అరవై ఏళ్ళ వృద్ధుడు. ఆదిలక్ష్మిని చూడగానే, "ఈ చిదవ నిమమంటివని చేసినాడో సూడమ్మా!

చింత ఆకలికి అల్లాడితే మాత్రం, దొంగతనం పేత్తాడా? దొంగముండా... ముందు ఆ గిన్ని అరికిచ్చి, అమ్మగోరి పాదాలమీదబడు మరెప్పుడగా ఇసువంటి పని సెయమాక!" అన్నాడు మంగళింపుగా. తూ చా. తప్పకుండా తాత చెప్పినట్టు చేశాడు కుర్రాడు. ఆదిలక్ష్మి ఆనందానికి అవధులు లేవు. చెయజారి పోయిందనుకున్న తాతలనాటి వెండిగిన్నె తిరిగి తన దగ్గరకు వచ్చింది. నిజంగా అదృష్టమంతా తనదే! "వాడిచేతిలో ఏదన్నా పెట్టండి" చేతిలో వున్న వెండిగిన్నె చీర కొంగుతో ఆప్యాయంగా తుడిచి లోపలకు తీసుకువెళ్తూ అన్నది ఆదిలక్ష్మి

"మూడు రోజులనుంచి గంజి తాగనేదు" అన్నాడు ముసలాడు. "కాస్త అన్నం పెట్టు" అంటూ జేబులోనున్న పదిరూపాయల నోటు తీసి ఇచ్చాడు శంకరం. తను తినవలసిన అన్నం, కూర, ఆకులో పెట్టి తీసుకు వచ్చి ఇచ్చింది ఆదిలక్ష్మి. అది అందుకున్న ముసలాడు మనవడి వంకచూసి ముసిముసిగా నవ్వాడు. అదేవాడి బ్రతుకుతెరువని తెలీని ఆదిలక్ష్మి దంపతులకు, ఆత్మీయులకన్నా మిన్నగా కనిపించారు ఆ తాత మనవలు!

ఎగిరే అంబులెన్సులు

రష్యాలో సుదూర ప్రాంత గ్రామాలలో జీవించే జాలర్లు, వేట వృత్తిలో వున్న వారికి అత్యవసర వైద్యసహాయం అందించడానికి వైద్యులను కొనిపోవడానికి సోవియట్ దూరప్రాచ్యంలో వైమానిక ఆరోగ్య సర్వీసును ప్రవేశపెట్టడం జరిగింది. ఈవిమానాలలోనూ, హెలికాప్టర్లలోనూ, ప్రయోగశాలలు; శస్త్రచికిత్సాగదులు వుండి రోగికి అత్యవసర వైద్యసహాయాన్నేగాక, దీర్ఘకాలిక చికిత్సకుగూడా చేయడానికి అనువుగా సమస్త సౌకర్యాలు వున్నాయి. ఈ విగిరే అంబులెన్సులను ఆర్కిటిక్, సైబీరియా, మధ్యాసియాలో విస్తారంగా ఉపయోగించడమేగాక, వీటిని దూర యాత్రాకేంద్రాలకు, వాతావరణ పరిశోధనా కేంద్రాలకు సైతం పంపడం జరుగుతూ వుంది. సోవియట్‌లో అన్ని వైద్య సర్వీసులలాగే ఈ విగిరే అంబులెన్సులలో సైతం వైద్యం ఉచితంగానే జరుగుతోంది.

అవీ - ఇవీ - అన్నీ



అవార్డు గ్రహీత "బళ్ళారి పున్న్య" నాటిక రచయిత శ్రీ పూసలకి రేపల్లె సహోదయ ఆర్ట్సు తరపున శ్రీ ఎం. ఆనంద్ కనకాభిషేక సన్మానం చేస్తున్న దృశ్యం

పన్నీరులో కన్నీరు

గేయకావ్యం. రచన శ్రీ వామిగళ్ళపల్లి కృష్ణమూర్తి, 76 పేజీలు, వెల : మూడు రూపాయిలు, ప్రతులకు: రచయిత పేర ఎస్ ఎన్. వి. హైస్కూలు, శివాజీనగర్, నిజామాబాద్—503001.

నరసింహావలోకనం

కవితా సంపుటి రచన : శ్రీ ఎస్. కె. ఎంగ్రటి సెన్, 56 పేజీలు, వెల : 2 రూపాయిలు ప్రతులకు : రచయిత పేర 11—ఆంధ్రాబ్యాంకు కాలనీ, హైదరాబాద్—500036.

ఆర్ష వాఙ్మయ చరిత్ర

రచన : శ్రీ వేదాన్తం శ్రీనివాసాచార్యులు, 88 పేజీలు, వెల : నాలుగు రూపాయిలు. ప్రతులకు : గంధకర్త, మంచికల్లుపూడి, గుంటూరు జిల్లా. పిన్‌కోడ్ : 522330.

కళ్యాణ విజయం

పాల్కురికి సోమనాథుని బసవపురాణ ద్విపదకావ్యానికి సరళవచన కథాసంపాదనం, రచన డా. ముదిగొండ శివప్రసాద్. 158 పేజీలు వెల : 5 రూపాయిలు, ప్రతులకు: హైదరాబాద్ నగర వీరశైవ సమాజము. కేరాఫ్ వి. వి. భాస్కర్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్—500027.

ఇద్దరు పెళ్ళాలమొగుడు

నవల రచన : శ్రీ పైడిపాటి సుబ్బరామ శాస్త్రి, 246 పేజీలు. వెల 10 రూపాయిలు. ప్రచురణ: దేవి పబ్లికేషన్స్, విజయవాడ—2.

సీరియల్

1—6—79 నాటి ఆంధ్రపత్రిక రూప ముఖచిత్రంగా వెలువడిన ఈ వారం ఎంతో బాగుంది. ఎగా ముఖాల్లో ఆనందం వెల్లివిరిసేలా వుంది. సీరియల్ రాగరేఖలు అత్యంత ఆసక్తిదాయకంగా ఉండి పాఠకుల్ని ఆనంద సాగరంలో పయనింప చేస్తుంది. ఇది ఒక పెంధశాల సీరియల్ వారాలుగా సాగిపోయింది ప్రచురించిన కథలు చాలా బాగున్నాయి. బొమ్మల మహాభారతం, కార్టూన్స్ ఈ పత్రికకే ఒక వన్నె తెచ్చాయి అని చెప్పక తప్పదు.

పి. హేమసుందరరావు, హేమబిందు. (డోర్నకల్)

*   *   *

పటి రూప ముఖచిత్రంతో వెలువడి, హృదయాల్ని ఆహ్లాదపరిచిన 1.6.79 ఆంధ్ర సచిత్ర వారపత్రికను ప్రశంసించక ఉండలేక పోతున్నాం. ఎం. పుణ్యశీలా ప్రసాద్ గారి రాగరేఖలు అనురాగ రేఖల్ని దూరం దూరం సుదూర తీరాలకి ప్రసరింపచేస్తూంది. సత్యవతి గారి ఇది ఒక పాంథశాల అల్లారు ముద్దుగా పెంచుకున్న భార్యాభర్తలకే కన్ను కుట్టేటట్టుల సాగుతోంది. డా. చంద్రిక గారి నా జీవితమే ఒకకథ అనుకథ విషాదంతో ప్రారంభమై సంతోషానందాంతం అయింది. పోతే శ్రీ మధురాంతకం గారి కథ స్టేషన్ దిగ్గిపోయింది చదివిన పిదప నాయర్ కు మల్లే మా మనస్సులు కూడా చిన్నబోయాయి.

జే. వెంకయ్య కృష్ణ, రమేష్ హైమ, ఉపేందర్ రెడ్డి, మల్లికార్జున్, కృష్ణరాజేశంవ, విశ్వనాథ్ చెట్టి (కాశేరమ్మపేట.)

ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

బొమ్మల మహా భారతం

సంగీత ముఖచిత్రంలో వెలువడిన ఈవారం [25.5.79] ఆంధ్రపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్ గారి రాగరేఖలు సీరియల్ మొదటి భాగమే మా మనస్సులను ఆకట్టుకుంది.

ప్రతివారం పత్రికలో ధారావాహికంగా ప్రచురితమవుతున్న శ్రీ మండపాక సీతారామాంజనేయులు గారి బొమ్మల మహా భారతం కన్నులకింపుగా యుండి, ఇంటరెస్టింగ్‌గా సాగుతూంది.

కె. జి. హేమలత, కె. జి. సరళకుమారి

జక్కి కృష్ణమూర్తి [కుప్పం]

కీ. శే. చలం

కీర్తిశేషులు శ్రీ గుడిపాటి వెంకటాచలంగారిని గురించి మీరు వ్రాసినది సమంజసంగా ఉంది. చచ్చిపోయిన తర్వాత ఏ వ్యక్తిని గూర్చి అయినా విశేషంగా వ్రాయడం ఒక ఆచారం. అల్లా మీరు చేయలేదు.

ఆకాశవాణి వారు కొన్ని ప్రశ్నలడిగి వారి సమాధానాన్ని రాబట్టారు. ఆయన చచ్చిపోయిన తర్వాత కూడా ఆ సమాధానాలు కొన్ని వినిపించారు దానిని మీరు తెప్పించి ప్రకటిస్తే బాగుంటుంది.

అందులో వారు తన దస్తుర్బ్యాన్ని లోకం మీద పెట్టి వ్రాశాననీ, అందుకు సిగ్గుపడుతున్నారనీ చెప్పినట్లు జ్ఞాపకం. రమణాశ్రమానికి వెళ్ళకముందు చలం గారు వ్రాసిన రచనలను గురించే, ఇప్పటికీ కొందరు స్తోత్రం చేస్తున్నారు కాని వారికి పరివర్తనం కలిగిన తర్వాత చేసిన రచనలను గురించి కాదు. ఇది విచారించ వలసిన విషయం. వారు స్త్రీ జాతిని ఉద్ధరించారనే అపోహ ఇప్పటికీ కొందరిలో ఉంది. అందుచేత వారిచ్చిన ఇంటర్వ్యూను ప్రకటించడం అవసరం.

పైడిపాటి సుబ్బరామశాస్త్రి, (విజయవాడ)

అమూల్య విషయాలు

చక్కని సీరియల్స్, చుక్కలాంటి కార్టూన్స్, చందమామలాంటి అట్ట మీది బొమ్మలు, అమూల్యమైన, తెలియని విషయాలు తెలిపే పాలాక్షుని డైరీ, చిలక పలుకుల్లాంటి చిత్రాల కబుర్లు, ఇంక ఎన్నో చిన్నారి కథలతో వెలువడే ఆంధ్రపత్రికను మరియు ఎడిటర్‌గార్కి అభినందనలు.

ఆర్. దేవేందర్, ఆర్. వల్లభాయ్, (బెల్లంపల్లి)

గెటప్

మా (మా) ఆంధ్రపత్రిక వారంవారం ప్రత్యేకతను సంతరించుకుని మా ముందు కొస్తోంది. గెటప్ విషయంలో మీరు తీసుకునే శ్రద్ధ మెచ్చదగినది. సీరియల్స్, కథలూ, బాగుంటున్నాయి.


వరిగొండ రామకృష్ణ, (విశాఖ)

*   *   *

25—5—79న వారపత్రిక చాలా బాగుంది. ముఖ్యముగా అంతర్యం కథ ఎంతో బాగుందని చెప్పాల్సిందే.

కుమారి రవ్వా బేబి సరోజిని, (గుడివాడ)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna.


ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!
లిప్టన్ టాప్ స్టార్ టీ
చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్ అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజాగా, చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వుంటుంది
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LT/CAS-1/77R TEL
సంతృప్తి నిచ్చే
స్ట్రాంగ్ టీ

"ఆంగ్లము స్వర్గద్వారము"

మరణము (Death), ఉన్నతులు-అధములు (The high and low). చిన్నవారు-పెద్దవారు (The young and the old) అను ఏ విధమైన వ్యత్యాసమును చూడకుండ ఎవరినైననూ ఏ సమయములోను తన చల్లని చేతులలో ఇముడ్చుకొనును. దాని పిదప, వారి పుణ్య పాప కృత్యములకు తగినట్లు "స్వర్గము, నరకము" మొదలగు స్థలములకు గొనిపోబడుదురని తలంచుచున్నారు.

స్వర్గము : పలురకపు ఫల వృక్షములు (Orchards) ప్రక్షిందువారు లేక విరివిగా పడియుండు స్థలము. కంటికింపైన నందన వనములు (Colourful flower gardens) స్వచ్ఛమైన సెలయేళ్ళు (Streams), ఇటువంటి వానితో ఒక ఇంద్ర సభ. అచట రంభ, తిలోత్తమ, ఊర్వశి అనెడు నాట్య సుందరాంగులు ఉండెదరు. సోమపానము (అతి మత్తునెక్కించు మధుపానము - Highly intoxicating liquor) త్రాగుచూ, వారి నాట్యమును చూచి ఆనందించవచ్చునట. నిజముగా ఇట్లే స్వర్గముండు ననినచో నేను మరణించిన పిదప ఈ స్వర్గము నాకు వలదు.

నరకము : చిత్రవధ చేయబడు స్థలము. పాపాత్ములనొకనిని విష సర్పములు కాటు వేయుచునే ఉండును. మరొకనిని ఘోరాగ్నిలో కాల్చుచునే యుందురు. ఇంకొకని కంఠమును కత్తితో కోయుచునే యుందురు. ఆలవాటు పడినచో, ఇది చిత్రవధగానే తోచదు. ఇదియే నరకమనినచో ఈ భూలోకమున కంటెను నరకమే ఎంతో మేలై నదగుచున్నది. ఈ భూలోకములో పాము ఒకసారి కాటేసిననే మనిషి లేడు. ఒకసారి అగ్నిలో వేసిన మనిషి నాశనమగుచున్నాడు. కోసిన పిదప మరల కోయుటకు కంఠము ఉండునా?

స్వర్గమును, నరకమును గురించి ఇటులంతయు వాగుచున్నారే "ఇటులనే ఉన్నవి. నేను చూచితిని" అని ఎవరైననూ గుండెపై చేయివేసి చెప్పనిమ్ము చూచెదము.

పుణ్యకార్యములకు సన్మానింపబడు వారిని, పాప కార్యములకు తగిన శిక్షననుభవించువారిని ఈ లోకములోనే కనులారా కాంచుచున్నాము. ఆటులుండగా అపరిచిత స్థలములకు కొనిపోయే ఈ కార్యములను చేసి తీరవలెనను స్థితి భగవంతునికి లేదనుట తేటతెల్లము.

ఆలోచనను పురికొల్పునట్లుగా, ఏదైన చెప్పిన ప్రజలు వాటిని ఒప్పుకొన భీతిల్లెదరు. కావున దేశమునందు ప్రబలిన భావములను "భక్తి" అను ముసుగులో, సినిమా, కాలక్షేపమువంటి వానిద్వారా వ్యాపింపజేసిన ప్రజలు స్వాగతము పలికెదరు. వానినుండి డబ్బు గుంజి ధనవంతులు కావచ్చును. కావుననే, "సూది చెవిలో ఒంటెయు దూరవచ్చును. కాని, ధనవంతులకు స్వర్గములో స్థలములేదు" అను భావము స్థిరపడినది. (Biblical saying preaching socialism).

ఈ సందర్భములో ప్రాజ్ఞులు కొందరి జీవిత చరిత్రల నుండి (Biographies) ఒకటి, రెండు సంఘటనలను జ్ఞప్తికి తెచ్చుకొనుచున్నాను:

"గ్రీకురాజు 'యుల్లీసిస్, నా ఆయువు ఇంకను ఒక నిమిషమే అనిన ఆ ఒక నిమిషములో ఏమి క్రొత్తగా తెలిసికొన వీలగునో దానిని తెలిసికొన ప్రయత్నించెదను, అనెను. భారత దేశపు సుప్రసిద్ధ ప్రవేత్త, డాక్టరు విశ్వేశ్వరయ్య తన 101-వ వయస్సులో, మరణించు సమయములో ఆంగ్లములో, అపుడు క్రొత్తగా అంగీకరించబడిన పదములలో తన ఏకాగ్రతను నిలిపెనట".

కావున, తెలివికి, ఆలోచనకు ఎచట స్థలమున్నదో, ఆ స్థలమునే, నేను, "స్వర్గము" అని అభిప్రాయపడెదను. ఆంగ్లభాష తనలో సకలశాస్త్ర గ్రంథములను కలిగియుండుటచే సంపూర్ణమైన ఆంగ్ల భాషా జ్ఞానము, తెలివిని పెంపొందించుటలో, చక్కని ఆలోచనకు దారి తీయును.

కావున, ఆంగ్లము "స్వర్గద్వారము".

G. SHANMUGASUNDARAM

